సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గురువారం | 20 మార్చి 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 148

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం బహుళ. షష్ఠి రా.10.36, అనూరాధ రా.7.56, వర్జ్యం రా.1.57 నుంచి 3.41 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.14 నుంచి 11.01 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.42 వరకు

## పాడి రైతుకు సర్కారు అండ

- రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల కేటాయింపు
- నమ్రూప్‌లో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా-యూరియా కాంప్లెక్స్ ఏర్పాటు
- డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 పెట్టుబడుకు ఆమోదం
- ఇప్పటికే యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయి
- కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్



6లో

పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

## ఓటర్ ఐడీ ఆధార్ అనుసంధానం




6లో

- ఆర్టికల్ 326కు లోబడే : ఈసీ
- త్వరలోనే ఈసీ, యూఐడీఏఐ నిపుణుల సంప్రదింపులు

## బిల్ గేట్స్‌తో చంద్రబాబు భేటి

- ఆరోగ్యం, విద్య రంగాలపై చర్చ
- ఏపికి సాయం చేయాలని అభ్యర్థన
- మూడు ఒప్పందాలపై సంతకాలు
- పార్లమెంట్‌ను సందర్శించిన అపర కుబేరుడు
- కేంద్ర మంత్రులను కలిసిన బిల్ గేట్స్

హెల్త్, ఎడ్యుకేషన్, వ్యవసాయం రంగాలలో సహకారం ఇవ్వాలని మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్గేట్స్ ను ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు నేడు ఢిల్లీ పార్లమెంట్ కు వచ్చిన బిల్గేట్స్ తో బేటి అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. హెల్త్, ఎడ్యుకేషన్, వ్యవసాయంపై బిల్ గేట్స్ ఫౌండేషన్తో పలు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు.



2లో

## విద్యలో మతం తీసుకురావద్దు



- విద్యను కాషాయీకరణ చేస్తుందంటూ వైసిపి విమర్శలు
- గత అయిదేళ్లలో 12 లక్షల మంది డ్రాపౌట్
- ఇది వైసీపీ నిర్వాకమేనంటూ మంత్రి ఫైర్

నేడు ఎపి శాసనమండలిలో ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాడీ వేడి చర్చ జరిగింది.. ఒక నోక దశలో ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సందించుకున్నారు.. మరీ ముఖ్యంగా వైసిపి పక్ష నేత బొత్స సత్యనారాయణ, మంత్రి నారా లోకేష్ ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది..పాఠశాలల హేతుబద్ధీకరణపై శాసనమండలి ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది.



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై

## పవన్ ధన్యవాదాలు

- పార్టీ కార్యకర్తలు, నాయకులకు కృతజ్ఞతలు
- నిర్వాహక రంగాల్లోని అందరినీ అభినందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్


పిఠాపురం నియోజకవర్గంలోన చిత్రాడలో మార్చి 14న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరగడం తెలిసిందే. జయకేతనం పేరిట నిర్వహించిన ఈ సభ విజయవంతంగా ముగిసిన సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అందరికీ కృా ఎతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ఎన్డీయే పక్షాల నాయకులు, శ్రేయోభిలాషులు, సినీ పరిశ్రమ మిత్రులు తమకు శుభాకాంక్షలు తెలిపారని ఈ సందర్భంగా వారందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



2లో

## సునీతా రీటర్న్ సక్సెస్

భారత స్వస్థలంలో సంబరాలు, పటాకుల శబ్దంతో మార్మోగిన ఊరు



6లో

## వైఎస్ అంటే ఎందుకంత కక్ష

- వైఎస్సార్ తెలుగు వారి సొత్తు అని గుర్తుచేశారు
- జగన్ పెట్టిన పేరును తీసేస్తారా
- బాబుపై నిప్పులు చెరిగిన షర్మిల


ఏపీలో కూటమి ప్రభుత్వం తాజాగా వైఎస్సార్ పేరుపై ఫోకస్ పెట్టింది. వైఎస్సార్ పేరుతో గతంలో ఉన్న స్థానిక సంస్థలు, జిల్లాల పేర్లలో మార్పులు చేసింది. దీనిపై పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల ఫైర్ అయ్యారు. అదే సమయంలో గత వైసీపీ ప్రభుత్వంలో తన అన్న వైఎస్ జగన్ చేసిన ఓ మార్పును కూడా కూటమి సర్కార్ సవరించడంపై షర్మిల విమర్శలు ఎక్కుపెట్టారు.



3లో


## తానా సభలకు మంత్రి సవితకు ఆహ్వానం

అమెరికాలోని మిచిగన్ లో తానా ఆధ్వర్యంలో జరిగే తెలుగు మహా సభలకు రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి ఎస్.సవితను ఆహ్వానించారు. తానా సంస్థ ప్రతినిధులు బుధవారం అమరావతిలోని అసెంబ్లీలో మంత్రి సవితను కలిసి, ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ ఏడాది జులై మూడో తేదీ నుంచి అయిదు తేదీ వరకు మూడ్రోజుల పాటు తానా తెలుగు మహాసభలు జరగనున్నాయి.



2లో

## అంతా ఇంతే!



## వైసీపీకి షాక్



### వైసీపీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా

వైసీపీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ వైసీపీకి రాజీనామా చేసిన మర్రి.. కాసేపటి క్రితమే శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి ఛైర్మన్‌ను కోరారు. మర్రి రాజశేఖర్ పదవీకాలం 2029 వరకూ ఉంది. కాగా, ఇప్పటి వరకూ నలుగురు ఎమ్మెల్సీలు వైసీపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

వివరాలు-2లో

ఢిల్లీలో 4వ అపెక్స్ కమిటీలో

## మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి




2లో

- మారిటైమ్ రంగంలో నైపుణ్యాభివృద్ధి కార్మికుల అవసరం అత్యంత కీలకం
- రామయపట్నం పోర్టులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నాం

## నేరాల శాతం తగ్గింది


- వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టించి సమాజాన్ని బాగుచేస్తామంటే ఎలా?
- జగన్ ప్రభుత్వంలో ఒక్క రోజులోనే నిందితులను పట్టుకోగలిగారా?
- దిశ యాప్ అమలుతో వైసీపీ పాలనలో పడ్డ శిక్షలెన్ని?
- సీసీటీవీల ద్వారా అనకాపల్లి హిజ్రా కేసును 18 గంటల్లో ఛేదించాం
- శాసనమండలిలో హెూంమంత్రి వంగలపూడి అనిత

గతంలో కన్నా 7.2 శాతం నేరాలు తగ్గితే..క్రైమ్ తగ్గినట్లు కాదా? అని శాసనమండలి సాక్షిగా వైసీపీ ఎంఎల్‌సీలను హోంమంత్రి వంగలపూడి అనిత సూటిగా ప్రశ్నించారు. 2023 జూన్ నుంచి 2024 జనవరి వరకూ మహిళలపై జరిగిన నేరాలు 18,114 కాగా 2024 జూన్ నుంచి 2025 జనవరి వరకూ మహిళలపై జరిగిన నేరాలు 16,809 అని గణాంకాలతో సహా వెల్లడించారు.



3లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- హ్యాట్రిక్ లాభాల్లో సూచీలు
- 22,900 ఎగువన నిఫ్టీ
- సెన్సెక్స్ 147, నిఫ్టీ 73 పాయింట్లు చొప్పున లాభం

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడోరోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా.. కనిష్ఠాల వద్ద దేశీయంగా కొనుగోళ్ల మద్దతు సూచీలను నడిపించింది.



# వైసిపికి మరో షాక్ : వైసీపీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసిపి కి మరో షాక్ తగిలింది. వైసీపీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ వైసీపీకి రాజీనామా చేసిన మర్రి.. కాసేపటి క్రితమే శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి ఛైర్మన్‌ను కోరారు. మర్రి రాజశేఖర్ పదవీకాలం 2029 వరకూ ఉంది. కాగా, ఇప్పటి వరకూ నలుగురు ఎమ్మెల్సీలు వైసీపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణ వైసీపీకి గుడ్‌బై చెప్పేశారు. మర్రి రాజశేఖర్ రాజీనామాతో వైసీపీ అసంతృప్త ఎమ్మెల్సీల సంఖ్య ఐదుకు చేరింది. అయితే.. రాజీనామాకు సిద్ధమైన రాజశేఖర్‌ను బుజ్జగించేందుకు ప్రయత్నించారు వైసీపీ నేతలు. రాజీనామాను ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కోరారు. అయితే తాను నిర్ణయం తీసేసుకున్నట్లు తేల్చిచెప్పేశారు రాజశేఖర్. వైసీపీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. శాసన మండలి లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతానికి ఎమ్మెల్సీగా రాజీనామా చేసినట్లు తెలిపారు. వెంటనే ఆమోదించాలని కూడా ఛైర్మన్‌ను కోరానన్నారు. ఇప్పుడు చిలకలూరిపేట వెళ్లి వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్లు చెప్పారు. కార్యకర్తలతో మాట్లాడాక భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. ఆ తర్వాత రాజీనామాకు గల కారణాలపై అన్ని విషయాలు వెల్లడిస్తానని మర్రి రాజశేఖర్ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన ముగ్గురు ఎమ్మెల్సీలు.. ఛైర్మన్‌ను కలిసి రాజీనామాలను ఆమోదించాలని డిమాండ్ చేశారు. బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళం వెంకట రమణ వైసీపీకి గుడ్‌బై చెప్పేయగా.. ఇంతవరకు వారి రాజీనామాను ఛైర్మన్ ఆమోదించలేదు. దీంతో ఈరోజు టీ బ్రేక్‌లో ఛైర్మన్‌ను కలిసిన ముగ్గురు ఎమ్మెల్సీలు తమ రాజీనామాను ఆమోదించాలన్నారు. దీనిపై స్పందించిన ఛైర్మన్ త్వరలోనే పరిశీలిస్తామని చెప్పారు.

# బిల్ గేట్స్‌తో చంద్రబాబు భేటి

**● ఆరోగ్యం, విద్య రంగాలపై చర్చ ● ఏపీకి సాయం చేయాలని అభ్యర్థన ● మూడు ఒప్పందాలపై సంతకాలు ● పార్లమెంట్‌ను సందర్శించిన అపర కుబేరుడు ● కేంద్ర మంత్రులను కలిసిన బిల్ గేట్స్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : హెల్త్, ఎడ్యుకేషన్, వ్యవసాయం రంగాలలో సహకారం ఇవ్వాలని మెక్రోసాఫ్ట్ సహా వ్యవస్థాపకుడు బిల్గేట్స్ ను ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు నేడు ఢిల్లీ పార్లమెంట్ కు వచ్చిన బిల్గేట్స్ తో బేటి అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. హెల్త్, ఎడ్యుకేషన్, వ్యవసాయంపై బిల్ గేట్స్ ఫౌండేషన్తో పలు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. బిల్ గేట్స్ను అమరావతి, తిరుపతికి రావాలని సీఎం చంద్రబాబు కోరారు. అందుకు బిల్గేట్స్ అంగీకరించారు. ఈ సమావేశం గురించి చంద్రబాబు ట్వీట్ చేశారు. బిల్ గేట్స్ తో సమావేశం అద్భుతంగా సాగిందని వెల్లడించారు. ఏపీ అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ ఏ విధంగా భాగస్వామ్యం కావొచ్చనే అంశంపై ఫలప్రదమైన చర్చ జరిగిందని తెలిపారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ఉద్యోగ ఉపాధి కల్పన తదితర కీలక రంగాల్లో సేవలను మెరుగుపర్చడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రెడిక్టివ్ ఎనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతల వినియోగానికి ఉన్న అవకాశాలను చర్చించామని చంద్రబాబు వివరించారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047 విజన్ ను సాకారం చేసేందుకు ఏపీ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఈ లక్ష్యాన్ని సాధించడంలో, ఏపీ ప్రజల సాధికారతను పెంచడంలో గేట్స్ ఫౌండేషన్ తో భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని విశ్వసిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పురోగతి కోసం తమ



సమయం, ఆలోచనలు, మద్దతు ఇస్తున్నందుకు బిల్ గేట్స్‌కు ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

# విద్యను కాషాయీకరణ చేస్తుందంటూ వైసీపీ విమర్శలు



**● విద్యలో మతం తీసుకురావద్దన్నలోకేష్ ● గత అయిదేళ్లలో 12 లక్షల మంది డ్రాపౌట్ ● ఇది వైసీపీ నిర్వాకమేనంటూ మంత్రి ఫైర్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నేడు ఎపి శాసనమండలిలో ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాడీ వేడి చర్చ జరిగింది.. ఒక నోక దశలో ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సందించుకున్నారు.. మరీ ముఖ్యంగా వైసిపి పక్ష నేత బొత్స సత్యనారాయణ, మంత్రి నారా లోకేష్ ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది..పాఠశాలల హేతుబద్ధీకరణపై శాసనమండలి ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది. కొత్త విద్యావిధానాన్ని కాషాయీకరణ చేశారంటూ.. వైసీపీ ఎమ్మెల్సీ రవీంద్రబాబు ఆరోపించారు. హిందూమతం, హిందూ దేవుళ్ల అంటూ పలు అంశాలు పెట్టారని బాబు అన్నారు. ఎమ్మెల్సీ రవీంద్రబాబు ఆరోపణలపై మంత్రి లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు ఏపీని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. సభలో వైసీపీ సభ్యుల పద్ధతి సరిగా లేదని చెప్పారు. సభలో కుల, మతాలను తీసుకురావద్దని అన్నారు. కులాల మతాలకు తమ ప్రభుత్వం సమానమైన ప్రాధాన్యం కల్పిస్తుందని తెలిపారు. దేవుడుకు వైసీపీ నేతలు ఎలాంటి ప్రాధాన్యం ఇచ్చారో అందరికీ తెలుసునని చురకలంటించారు.

**విద్యలోకి మతం వద్దు**

కాషాయీకరణ ప్రకారం సిలబస్ మార్పు చేశారనడం సరైంది కాదని చెప్పారు. విద్యలోకి రాజకీయాలు, మతాన్ని తీసుకొచ్చి వివాదాస్పదం చేయవద్దని అన్నారు. తమ మాటలు తప్పుగా ఉంటే రికార్డుల నుంచి తొలగించాలని మాజీ మంత్రి, శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తెలిపారు. ఈ వ్యాఖ్యలను తొలగించాలన్న బొత్స సత్యనారాయణ సూచనను మంత్రి లోకేష్ స్వాగతించారు. హిందీ తప్పని సరిగా నేర్చుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఎక్కడా చెప్పలేదని అన్నారు. మాతృభాషను ప్రోత్సహించాలని కేంద్రం తెలిపిందన్నారు. స్థానిక భాషతో పాటు హిందీ, ఇతర భాషలు నేర్చుకుంటే.. బాగుంటుందని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయమని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

**బొత్స లోకేష్ ల మధ్య మాటల యుద్ధం**

పాఠశాలల హేతుబద్ధీకరణపై సభలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నారా లోకేష్, మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుధం కొనసాగింది. గత ప్రభుత్వ హయాంలో విద్యా ప్రమాణాలు పూర్తిగా వెనుకబడి పోయాయని, నాడు-నేడు పేరుతో విద్యా వ్యవస్థను పతనావస్థకు చేర్చారని టీడీపీ సభ్యులు మండిపడ్డారు. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు మంత్రి లోకేష్ . కాగా,మంత్రి లోకేష్ వ్యాఖ్యలపై వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లరనడం సరికాదని, మంత్రి గారికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదని బొత్స పేర్కొన్నారు.

**మీ లెక్కలు తప్పు మంత్రి గారూ..**

లోకేష్ వ్యాఖ్యలపై మండలి విపక్ష నేత బొత్స మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళారనటం సరికాదు. మంత్రికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి ఏనాడూ 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు బదిలీ అయిన సందర్భం లేదు. సౌకర్యాలు లేవనడం కరెక్ట్ కాదు. సౌకర్యాలపై సభ్యులందరినీ తీసుకెళ్లి స్టడీ టూర్ పెట్టండి. 2014-19 మధ్య స్కూల్స్ ఎలా ఉన్నాయి, 2019-24 మధ్య ఎలా ఉన్నాయో పెద్దలతో గ్రామసభలు పెట్టి చర్చిద్దాం. ఒక్కో ప్రభుత్వానికి ఒక్కొక్క విధానం ఉంటుంది. తెలుగు మీడియంతో పాటు ఇంగ్లీష్ మీడియం కూడా ప్రోత్సహించాలన్నదే మా విధానం. ప్రాథమిక విద్య నుంచి టోఫెల్ విద్యను నేర్పించడం.. ఇంగ్లీష్ మీడియంలో ఐబి విద్యను అందించడం.. సెంట్రల్ సిలబస్ సిబిఎస్ఈని ప్రవేశపెట్టాం. మొన్న 80% మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష రాశారు. కిందిస్థాయి నుంచి కమ్యూనికేషన్ కోసం ఇంటర్నేషనల్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ ను అందుబాటులోకి తెచ్చాం. రేపు ఈ సబ్జెక్ట్ మీద చర్చించాలని మేం కోరాం. ఈరోజు ఉద్యోగుల సమస్యలపై చర్చించాలని మేం వాయిదా తీర్మానం ఇచ్చాం. నేను తప్పు మాట్లాడితే రికార్డుల నుంచి నా మాటలను తొలగించండి. మేం క్షమాపణ చెప్పాలనడమేంటి?, ఎందుకు మేము క్షమాపణ చెప్పాలి? అని ప్రశ్నించారు.



**ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నాం నారా లోకేష్**

దీనికి లోకేష్ వివరణ ఇస్తూ, డ్రాపౌట్ లెక్కలను సభ ముందుంచారు.. అనంతరం మాట్లాడుతూ, ఉపాధ్యాయుల బదిలీల్లో రాజకీయ నాయకుల జోక్యం ఉండకూడదు. విద్య ప్రమాణాలు పెంచేందుకు కొత్త సంస్కరణలు తీసుకు వస్తున్నాం. ఐదవ తరగతి పిల్లలు రెండవ తరగతి తెలుగు చదవటానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులపై పూర్తిగా దృష్టి పెట్టాం. ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి సమస్యలు లేకుండా చూస్తున్నాం. తరగతి గదుల్లో టెక్నాలజీని జోడించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా క్లాసుల నిర్వహణకు చర్యలు చేపట్టాం. వచ్చే ఏడాది నుంచి తల్లిదండ్రులకు విద్యార్థుల రిపోర్ట్ కార్డులు పంపిస్తాం. నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకుంటాం. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణం అని మంత్రి నారా లోకేష్ ఆరోపించారు.

# బొబ్బిలి వీణల తయారీకి పనస కలపను కొనుగోలు

**● అసెంబ్లీలో ప్రశ్నోత్తర సమయంలో రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి సవిత ● రాష్ట్రంలో విస్తారంగా పనస మొక్కల పెంపకం ● ఇప్పటికే యాక్షన్ ప్లాన్ రూపకల్పన ● రాష్ట్రంలో కొత్తగా లేపాక్షి షోరూమ్‌ల ఏర్పాటు ● ఆకట్టుకునేలా ప్రస్తుత షో రూమ్‌ల అభివృద్ధి బొబ్బిలి చేనేత చీరలకు ప్రాచుర్యం కల్పిస్తాం ● హస్త కళాకారులను ప్రోత్సహించండి : మంత్రి సవిత**


ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బొబ్బిలి వీణ తయారీదారులకు అవసరమైన ముడి సరకు పనస చెక్కను ఇతర రాష్ట్రాల నుంచి ప్రభుత్వమే కొనుగోలు చేసి అందజేయనుందని సమాధానమిచ్చిన రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా లేపాక్షి షో రూమ్ లు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బుధవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తర సమయంలో సభ్యులు అడిగి ప్రశ్నలకు మంత్రి స్పందించారు. ప్రపంచ గుర్తింపు పొందిన బొబ్బిలి వీణ తయారీదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వారికి అవసరమైన ముడి సరకు పనస చెక్కను అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో విస్తారంగా పనస చెట్ల పెంపకానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి యాక్షన్ ప్లాన్ కూడా రూపొందించినట్లు వెల్లడించారు. ఇదే విషయమై ఇప్పటికే అటవీ, గిరిజన సంక్షేమ శాఖాధికారులతో చర్చించామన్నారు. వీణ తయారీకి 30 ఏళ్లు పెరిగిన పనస చెట్టు కలప మాత్రమే ఉపయోగించాల్సి ఉంటుందన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పనస కలప కొనుగోలు చేసి వీణ తయారీదారులకు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**రాష్ట్రంలో కొత్తగా లేపాక్షి షో రూమ్ ల ఏర్పాటు**

తయారైన బొబ్బిలి వీణలు మార్కెటింగ్ సదుపాయానికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో కొత్తగా లేపాక్షి షో రూమ్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న లేపాక్షి షో రూమ్ లను వినియోగదారులను ఆకట్టుకునేలా ఆకర్షణీయంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. తిరుపతిలో నిలిచిపోయిన హ్యాండ్ క్రాఫ్ట్ విలేజ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.

**బొబ్బిలి చేనేత చీరలకు ప్రాచుర్యం**

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో తయారవుతున్న చేనేత వస్త్రాల మాదిరిగా బొబ్బిలి చీరలకు కూడా ప్రాచుర్యం తీసుకొస్తామని మంత్రి సవిత వెల్లడించారు. ఓడీ ఓపీ కింద బొబ్బిలి చేనేత చీరల అమ్మకాలు పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. చేనేత వస్త్రాల రూపకల్పనలో నూతన డిజైన్లపై శిక్షణ అందజేస్తోందన్నారు. చేనేతలకు



అవసరమైన పనిముట్లు సైతం అందజేస్తున్నామన్నారు. విజయనగరం సంగీత కళాశాల సమస్యల పరిష్కరిస్తామని మరో పశ్నకు మంత్రి సవిత జవాబిచ్చారు.

**హస్త కళాకారులకు అండగా నిలవండి**

హస్త కళాకారులకు సీఎం చంద్రబాబునాయుడు, ప్రధాని నరేంద్రమోడి ఎంతో ప్రోత్సహిస్తున్నారని మంత్రి వెల్లడించారు. హస్త కళల ఉత్పత్తులు కొనుగోలు చేసి, హస్త కళాకారులకు రాష్ట్ర ప్రజలంతా అండగా నిలవాలని సభా వేదికగా మంత్రి సవిత విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనసభ సభ్యులకు, శాసన మండలి సభ్యులకు బనానా ఫైబర్ తో రూపొందించిన హ్యాండ్ బ్యాగ్ లను అందించామని మంత్రి సవిత తెలిపారు.

# ఢిల్లీలో 4వ అపెక్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి




**● మారిటైమ్ రంగంలో నైపుణ్యాభివృద్ధి కార్మికుల అవసరం అత్యంత కీలకం ● రామయపట్నం పోర్టులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నాం**


ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం యొక్క వికసిత్ భారత్ - 2047 కు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో.. స్వర్ణ ఆంధ్ర 2047 ద్వారా 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు పెంచడంతో పాటు, భారత్ మారిటైమ్ హబ్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.. నేడు ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ అధ్యక్షతన జరిగిన 4 వ జాతీయ సాగరమాల అపెక్స్ కమిటీ () సమావేశంలో కేంద్ర రోడ్లు, రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర సహాయ శాఖ మంత్రి శంతను ఠాకూర్, తీర ప్రాంతాల రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు, మంత్రులు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. సుదీర్ఘ తీర ప్రాంతం గల భారత్ లో మారిటైమ్ రంగ అభివృద్ధి, పోర్టుల అనుసంధానం, ఆధునికీకరణ, బ్లూ ఎకానమీకి ప్రోత్సాహం వంటి కీలక అంశాలపై ఈ సమావేశంలో సాగర్ మాల అపెక్స్ కమిటీ చర్చించడం జరిగింది. 4 వ జాతీయ సాగరమాల అపెక్స్ కమిటీ () సమావేశానికి హాజరైన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ కార్యదర్శి టీ. కె. రామచంద్రన్ స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ సాగర్ మాల అపెక్స్ కమిటీ సమావేశంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ వేదికను ఏర్పాటు చేసిన కేంద్ర మంత్రి వర్యులు సర్బానంద సోనోవాల్ కు ధన్యవాదాలు మంత్రి తెలిపారు.. భారత మారిటైం రంగ పురోగతి కోసం తీర ప్రాంత రాష్ట్రాలను ఏకం చేయడంలో ఆయన చూపిన చొరవకు అభినందనలు తెలిపారు...గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో బలమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి, మరియు మారిటైమ్ రంగంలో చూపిన వృద్ధి కారణంగా భారత్ గ్లోబల్ మారిటైమ్ పవర్ హౌస్ గా రూపాంతరం చెందిందన్నారు. కేంద్ర ప్రభుత్వం యొక్క వికసిత్ భారత్ - 2047 కు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో.. స్వర్ణ ఆంధ్ర 2047 ఆవిష్కరణ ద్వారా 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ గా మారడంతో పాటు, భారత్ మారిటైమ్ హబ్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామన్నారు. అదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపీ మారిటైమ్ రంగం అభివృద్ధికి అనేక కీలకమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.. రాష్ట్రంలోని రామయపట్నం, మచిలీపట్నం, కాకినాడ గేట్ వే మరియు మూలపేట వద్ద 4 గ్రీన్‌ఫీల్డ్ పోర్టులను రూ. 17 వేల కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు.. దీంతో పాటు రూ. 3,520 కోట్లతో 10 ఫిషింగ్ హార్బర్లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మారిటైమ్ రంగంలో నైపుణ్యాభివృద్ధి కార్మికుల అవసరం అత్యంత కీలకమని తెలిపారు.. రామయపట్నం పోర్టులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి పోర్టుల, షిప్పింగ్ వాటర్‌వే మంత్రిత్వ శాఖ () నుండి సాంకేతిక అనుమతిని పొందడం జరిగిందన్నారు.. ఆపరేషనల్ పోర్టులకు అనుసంధానంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ఇప్పటికే నిర్ణయించడం జరిగిందని, దీనికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని కోరుతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర మారిటైమ్ జల మార్గాల మాస్టర్ ప్లాన్ () తయారు చేస్తోందని, ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీ మారిటైమ్ బోర్డు () అనేక ప్రాజెక్టులను గుర్తించి సాగర్ మాల ప్రోగ్రామ్ యొక్క 5 ప్రధాన పిల్లర్ల ను అమలు చేయడానికి నిర్ణయించిందన్నారు.. సాగర్ మాల ప్రణాళిక కింద ఆర్థిక సాయం కోసం ఈ ప్రాజెక్టులకు సంబంధించిన వినతులను పరిశీలించి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరుతున్నామన్నారు. బాపట్ల జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ పోర్టు మరియు నౌకా తయారీ కేంద్రం స్థాపనకు కేంద్ర మంత్రికి వినతిపత్రం అందించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి 4 వ జాతీయ సాగరమాల అపెక్స్ కమిటీ () సమావేశంలో ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం చినగంజాం మండలంలోని మోటుపల్లి పెద గంజాం గ్రామాల మధ్య తీర ప్రాంతంలో గ్రీన్ ఫీల్డ్ పోర్టు మరియు నౌకా తయారీ కేంద్రం స్థాపించాలని కోరుతూ కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ కు ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వినతిపత్రం అందించడం జరిగింది.. గ్రీన్ ఫీల్డ్ పోర్టు నౌకా తయారీ కేంద్రం స్థాపనతో ఈ ప్రాంత అభివృద్ధితో పాటు, స్థానికంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని కేంద్ర మంత్రి దృష్టికి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీసుకురావడం జరిగింది.

## ప్రపంచమే గర్వించదగ్గ సునీతా విలియమ్స్



ఏపీ స్టేట్ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రపంచమే గర్వించే విధంగా అంకితభావంతో ఆసయ సాధనకు 286 రోజులు అంతరిక్ష ప్రయాణాన్ని విజయవంతంగా ముగించి ఈ తెల్లవారుజామున భూమికి సురక్షితంగా చేరుకున్న సునీతా విలియమ్స్ కు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అభినందనలు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. వ్యోమగామి యావత్తు మానవాళికి స్ఫూర్తిదాయకమని, అంతరిక్ష రంగంలో సునీత ప్రదర్శించిన ధైర్య సాహసాలు ఆమె పరిశోధనలు ఈ ప్రపంచానికి ఎంతో ఆదర్శంగా నిలుస్తాయన్నారు. శాస్త్రీయ పరిశోధన పట్ల సునీత గారికి ఉన్న ఆసక్తి పట్టుదల కష్ట పరిస్థితుల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టేందుకు ఆమె చూపిన ధైర్యసహసాలు ప్రశంసనీయమన్నారు. మహిళసంకల్పశక్తి,అంకితభావన్నీ చూసి ప్రపంచమే గర్విస్తుందినీ మంత్రి కొనియాడారు. తొమ్మిది నెలల తర్వాత సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అంతరిక్షం నుంచి భూమ్మీదకు చేరుకున్న భారత్ సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా భారత్ మూలాలుగా ఉన్న సునీత విలియమ్స్ సాధించిన ఈ విజయం మన దేశానికే గర్వకారణమన్నారు అంతరిక్ష రహస్యాల పరిశోధకులకు ఈయాత్రస్ఫూర్తినిస్తుందనీ, అంతరిక్ష రంగంలో సునీత ప్రదర్శించిన ధైర్య సాహసాలు ఆమె పరిశోధనలు ఈ ప్రపంచానికి ఎంతో ఆదర్శమన్నారు. మూడోసారి అంతరిక్ష యాత్రను విజయవంతంగా పూర్తి చేసిన స్త్రీ సంకల్పశక్తి,అంకితభావన్నీ చూసి ప్రపంచమే గర్విస్తుంది అని కొనియాడారు.భవిష్యత్తులో మానవ సహిత అంతరిక్ష యానానికి ఈ యాత్ర విజయం ఎంతో దోహదపడుతుందన్నారు. ఇలాంటి ప్రయాణాలు మానవాళి నిరంతర ప్రగతికి దోహదపడతాయన్నారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై పవన్ ధన్యవాదాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలో మార్చి 14న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరగడం తెలిసిందే. జయకేతనం పేరిట నిర్వహించిన ఈ సభ విజయవంతంగా ముగిసిన సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ఎన్డీయే పక్షాల నాయకులు, శ్రేయోభిలాషులు, సినీ పరిశ్రమ మిత్రులు తమకు శుభాకాంక్షలు తెలిపారని ఈ సందర్భంగా వారందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జనసేన పార్టీ భవిష్యత్తులో మరింత శక్తిమంతంగా ఎదగడంతో పాటు, సామాన్యుల గొంతుకగా పనిచేస్తూ, రాష్ట్ర ప్రయోజనాలు, జాతీయ సమైక్యత లక్ష్యంగా మరింత బాధ్యతగా వ్యవహరిస్తుందని ఆయన వివరించారు. జయకేతనం బహిరంగ సభ విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్క జనసేన నాయకుడికి, జన సైనికులకు, వీర మహిళలకు పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వేదికపై కనిపించకపోయినా ఎంతో మంది కార్యకర్తలు ఈ వేడుక కోసం తెర వెనుక ఎంతో శ్రమించారని, వారి సహకారం వెలకట్టలేనిదని ఆయన అన్నారు. అంతేకాకుండా, ఈ వేడుకను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించడానికి సహకరించిన పోలీసు శాఖకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఇతర పోలీసు సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా అధికార యంత్రాంగం, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సహకారానికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి, జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, మంత్రి కందుల దుర్గేశ్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస్, ఇతర శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, వివిధ జిల్లాల నాయకులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించిన ప్రోగ్రామ్స్ కమిటీ ఛైర్మన్ మరియు సభ్యులకు, వైద్య సేవలు అందించిన డాక్టర్ సెల్ బృందానికి, వాలంటీర్లకు, మీడియా సిబ్బందికి, జనసేన శతఘ్ని బృందానికి ఆయన అభినందనలు తెలియజేశారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన సాంస్కృతిక విభాగం, ఫుడ్ కమిటీ, స్టేజ్ డెకరేషన్ బృందం, పారిశుద్ధ్య సిబ్బందికి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సభకు స్థలం ఇచ్చిన దాతలకు, పారిశుద్ధ్య సేవలు అందించిన సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బందికి, తన వ్యక్తిగత భద్రతా సిబ్బందికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

## తానా సభలకు మంత్రి సవితకు ఆహ్వానం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: అమెరికాలోని మిచిగన్ లో తానా ఆధ్వర్యంలో జరిగే తెలుగు మహా సభలకు రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి ఎస్.సవితను ఆహ్వానించారు. తానా సంస్థ ప్రతినిధులు బుధవారం అమరావతిలోని అసెంబ్లీలో మంత్రి సవితను కలిసి, ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ ఏడాది జులై మూడో తేదీ నుంచి అయిదు తేదీ వరకు మూడ్రోజుల పాటు తానా తెలుగు మహాసభలు జరగనున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ, చిరంజీవి సహా ఎందరో ప్రముఖులు హాజరుకానున్నట్లు మంత్రి సవితకు తానా ప్రతినిధులు తెలిపారు. మూడ్రోజుల పాటు జరిగే తానా తెలుగు మహా సభలకు హాజరుకావాలని వారు మంత్రిని కోరారు. ఇందుకు మంత్రి సవిత సానుకూలంగా స్పందించారు. తానా మహాసభలకు హాజరుకానున్నట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో నాదెళ్ల గంగాధర్, సీహెచ్.ఉదయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఉచిత బస్ పథకంపై వైసీపీ వినూత్న నిరసన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం హామీని అమలు చేయకపోవడం పై తిరుపతిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుధవారం విలక్షణమైన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉదయం తిరుపతి ఇన్ ఛార్జ్ భూమన అభినయ రెడ్డి, నగర మేయర్ శిరీషల నేతృత్వంలో పలువురు మహిళలు తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ కు చేరుకున్నారు. అక్కడ తిరుపతి నుంచి పీలేరు వెళ్తున్న పల్లె వెలుగు బస్సు ఎక్కారు. బస్సు స్టాండ్ నుంచి లీలామహల్ సర్కిల్ మీదుగా కపిలతీర్థం వెళ్తుండగా బస్సు కండక్టర్ దామోదర్ ఇతర ప్రయాణీకులతో పాటు వారిని కూడా టికెట్లు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం హామీ మేరకు తాము టిక్కెట్లు తీసుకోబోమని వైఎస్సార్ కాంగ్రెస్ మహిళా శ్రేణులు పట్టు పట్టారు. తమకు పై నుంచి ఉత్తర్వులు వస్తే కానీ తాము ఏమీ చేయలేమని, టికెట్ తీసుకోకుంటే దిగిపోవాలని కండక్టర్ స్పష్టం చేశారు. బస్సులో టికెట్ అడిగితే తన పేరు చెప్పాలని చంద్రబాబు చెప్పిన మాటల వీడియోలను వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు ప్రదర్శిస్తూ తాము టిక్కెట్లకు డబ్బులు ఇవ్వబోమని నిరసన తెలిపారు. బస్సును ఆపివేసి కండక్టర్ తమ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని సమీపంలోని అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అక్కడకు చేరుకున్న పోలీసులతో కూడా అదే వాదన చేయడానికి యత్నించిన వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు, మహిళలను అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈసందర్భంగా అభినయ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ఉచిత బస్సు హామీ బూటకమని నిరూపించి, చిత్తశుద్ధి ఉంటే ఆ హామీని తక్షణమే అమలు చేయాలనే డిమాండ్ తో తాము ఈ నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు.



# స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి తానా అధికారిక ఆహ్వానం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా తానా ఆధ్వర్యంలో జులై 3 నుండి 5 వరకు అమెరికా మిషిగాన్ రాష్ట్రం, నోవీ నగరంలోని శుభర్బన్ కలెక్షన్ షోప్లేస్ వేదికగా 24వ తానా మహాసభలు నిర్వహించనున్నారు.

ఈ మహాసభలకు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారిని ముఖ్య అతిథిగా ఆహ్వానించేందుకు తానా ప్రతినిధులు ఆయన్ను అసెంబ్లీలో స్పీకర్ చాంబర్ లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా తానా కాన్ఫరెన్స్ చెర్మన్ నాదెళ్ల గంగాధర్, మాజీ అధ్యక్షులు జయరామ్ కోమటి, కాన్ఫరెన్స్ డెరెక్టర్ సునీల్ పాంట్ర, చందు గొర్రెపాటి, శ్రీనివాస్ నాదెళ్ల. తదితరులు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారికి సభ వివరాలను తెలియజేసి, ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. తానా సంస్థ ఉత్తర అమెరికాలో అతి పెద్ద తెలుగు సంఘంగా గుర్తింపు పొందింది. ఈ సంస్థ నార్త్ అమెరికా తెలుగు సమాజానికి సామాజిక, సాంస్కృతిక, విద్యా రంగాల్లో విశేష సేవలందిస్తోంది అని . ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించే తానా మహాసభలు భారతీయ వర్గాలలో అతిపెద్ద సదస్సులలో ఒకటిగా నిలుస్తాయి అని ఈ సందర్భంగా మహాసభల చైర్మన్ గంగాధర్ నాదేళ్ళ అన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక, వ్యాపార, ఆధ్యాత్మిక, రాజకీయ, వైద్య, ఇంజనీరింగ్, శాస్త్ర రంగాల్లో పేరుపొందిన ప్రముఖులు, కళాకారులు, రచయితలు, సినీ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, ఆధ్యాత్మిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొంటారు. ప్రతిసారి దాదాపు 10,000 మందికిపైగా తెలుగు ప్రజలు ఈ మహాసభలకు హాజరవుతారు అని వారు తెలిపారు. గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారి హాజరు వల్ల మహాసభలకు మరింత మన్నన లభిస్తుందని, ఈ సందర్భంగా ఆయన్ను ఆహ్వానించడాన్ని తాము గౌరవంగా భావిస్తున్నామని తానా ప్రతినిధులు తెలిపారు.

# జీవో 117కు ప్రత్యామ్నాయం తీసుకువస్తాం

● ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు కృషి ● మండలిలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 117కు ప్రత్యామ్నాయం తీసుకువస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పాఠశాలలు, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జీవో 117 వల్ల మొదటి తరగతి నుంచి పదో తరగతి వరకు 10,49,596 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారు. 10 మంది పిల్లల కంటే తక్కువున్న పాఠశాలలు 2021-22లో 1215 ఉంటే.. అది 5312కు పెరిగాయి. అంటే నాలుగురెట్లు ఎక్కువగా పెరిగాయి. 20 మంది విద్యార్థుల కంటే తక్కువ ఉన్న పాఠశాలలు 5,520 ఉంటే, అది 14,052 పాఠశాలలకు పెరిగాయి. సింగిల్ టీచర్స్ ఉన్న పాఠశాలలు 12,512 ఉన్నాయి. పాదయాత్రలో హామీ మేరకు జీవో 117కు ప్రత్యామ్నాయం తీసుకురావడం జరుగుతోంది. ఒక్క పాఠశాలను కూడా మూసివేయబోం.

ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు కృషి

అందరినీ భాగస్వామ్యం చేసి ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు కృషిచేస్తున్నాం. 60 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే..వన్ క్లాస్, వన్ టీచర్ అందిస్తున్నాం. 7 నుంచి 8వేల మోడల్ ప్రైమరీ పాఠశాలలు ఏర్పాటుచేస్తాం. ప్రతి పంచాయతీకి మోడల్ స్కూల్ ఇవ్వాలని కోరుతున్నారు. రెండో విడతలో ప్రతి పంచాయతీ మోడల్ స్కూల్ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అది సాధిస్తాం. అప్పర్ ప్రైమరీ స్కూల్స్ ను కొనసాగిస్తాం. ప్రీ స్కూల్స్ విషయంలో ఫ్రేమ్ వర్క్ పై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

విద్యలో కాషాయికరణపై ఆధారాలు ఉంటే బయటపెట్టాలి

అంతకుముందు విద్యలో కాషాయికరణ అంటూ వైసీపీ ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేష్ అభ్యంతరం వ్యక్తం చేశారు. కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా విద్యార్థులు బాగా చదువుకోవాలని కోరుకునే వ్యక్తులం మనం. కరిక్యులమ్ విషయంలో మతాన్ని తీసుకురావడం సరికాదు. వైసీపీ హయాంలో ఇచ్చిన డిక్షనరీలో దేవుడు అంటే అర్థం ఏమిటి? ఇస్లాం గురించి మాట్లాడారు, క్రిష్టియానిటీ గురించి మాట్లాడారు. హిందూమతం గురించి ఎక్కడా మాట్లాడలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవుడు అందరివాడు.. ముస్లీం, క్రిష్టియన్, హిందూ అయినా అందరివాడని మేం పెట్టాం. ఏమతాన్ని కించపరచలేదు. అనవసరమైన వివాదాన్ని లేవనెత్తుతున్నారు. విద్యలో కాషాయికరణపై ఆధారాలు ఉంటే బయటపెట్టాలి. మేం తీసుకువచ్చిన పుస్తకాల్లో కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా తీసుకువచ్చాం. విద్యారంగంపై చర్చలో పాల్గొనకుండా వైసీపీ సభ్యులు ఎందుకు పారిపోయారు. సభను తప్పుదారి పట్టించడం సరికాదు. కాషాయికరణపై సభ్యుని వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి. లేనిపోని



ఆరోపణలు చేస్తున్నారు. దీనిపై నేను నిరసన వ్యక్తం చేస్తున్నాను. దక్షిణ భారతదేశంలో గత ప్రభుత్వం ఎన్ఈపీ అమలుచేస్తే.. వైసీపీ హయాంలో సింగిల్ మేజర్ సిస్టమ్ ను తీసుకువచ్చారన్నారు. ఈ అంశంపై మండలి పక్ష నేత బొత్స సత్యనారాయణ స్పందిస్తూ.. రికార్డులు చూసి సభ్యుని వ్యాఖ్యలు తొలగించాలన్నారు.

## మీ పట్టుదలకు నా సెల్యూట్-సీఎం చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బారీ విల్మోర్ సురక్షితంగా భూమికి తిరిగి రావడంపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. అంతర్జాతీయ స్పేస్ స్టేషన్ నుంచి 286 రోజుల తర్వాత ఎట్టకేలకు వారిద్దరూ పుడమిపైకి తిరిగి రావడం సంతోషంగా ఉందని తెలిపారు. సునీతా, విల్మోర్ ప్రయాణం ఆదర్శప్రాయమైన మానవ సంకల్పం, జట్టు కృషిని చూపిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు.

వారిద్దరూ తిరిగొచ్చేలా కృషి చేసిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. వ్యోమగాముల బలం, పట్టుదలకు తాను సెల్యూట్ చేస్తున్నట్లు చెప్పారు. సునీత విలియమ్స్, బారీ విల్మోర్ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్లు ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

ఏపీ శాసనసభ అభినందనలు..

మరోవైపు భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ బృందానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ అభినందనలు తెలిపింది. సునీతా విలియమ్స్ భూమిపైకి సురక్షితంగా తిరిగి రావటం శుభపరిణామమని శాసనసభ స్పీకర్ అన్నయ్యపాత్రుడు అన్నారు. సునీతకు ఇది మూడో అంతరిక్ష యాత్రని, ఇప్పటివరకూ ఆమె 608 రోజులు అంతరిక్షంలో గడిపిన ఘనత సాధించారని చెప్పుకొచ్చారు. శాస్త్రీయ పరిశోధనలపై సునీతకు ఉన్న ఆసక్తి, పట్టుదల.. క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయని ఆమె ధైర్య సాహసాలు ప్రశంసనీయమని కొనియాడారు.

## తిరుమలలో ఆకస్మిక తనిఖీలు

● 21వ తేదీ భోజన ఖర్చులు భరించనున్న సీఎం
● దేవాన్ష్ పుట్టిన రోజు నేపథ్యం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మంగళవారం నాడు 65,487 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 23,909 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 4.75 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్లో 22 కంపార్ట్మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 18 నుంచి 20 గంటల సమయం పట్టింది. కంపార్ట్మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం తిరుమలకు రానున్నారు. భార్య భువనేశ్వరి, కుమారుడు, మంత్రి నారా లోకేష్, కోడలు నారా బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్తో కలిసి తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారి దర్శించుకోనున్నారు. సాయంత్రం తిరుమలకు చేరుకుంటుంది చంద్రబాబు కుటుంబం. పద్మావతి అతిథి గృహంలో బస చేస్తుంది. ఆ మరుసటి రోజు అంటే 21వ తేదీన తెల్లవారు జామున చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు శ్రీవారి సేవలో పాల్గొననున్నారు. 21వ తేదీన దేవాన్ష్ పుట్టినరోజు కావడం వల్ల ఆ ఒక్కరోజు తిరుమల శ్రీవారి భక్తుల భోజనానికి అయ్యే మొత్తం ఖర్చును చంద్రబాబు భరించనున్నారు.

దీనికి అవసరమైన ఒకరోజు మొత్తం ఖర్చు 44 లక్షల రూపాయలను టీటీడీ శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్కు విరాళంగా అందించనున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు కుటుంబ సభ్యులు తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించనుంది.

# వైఎస్ అంటే ఎందుకంత కక్ష

● వైఎస్సార్ తెలుగు వారి సొత్తు అని గుర్తుచేశారు
● జగన్ పెట్టిన పేరును తీసేస్తారా ● బాబుపై నిప్పులు చెరిగిన షర్మిల

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో కూటమి ప్రభుత్వం తాజాగా వైఎస్సార్ పేరుపై ఫోకస్ పెట్టింది. వైఎస్సార్ పేరుతో గతంలో ఉన్న స్థానిక సంస్థలు, జిల్లాల పేర్లలో మార్పులు చేసింది. దీనిపై పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల ఫైర్ అయ్యారు. అదే సమయంలో గత వైసీపీ ప్రభుత్వంలో తన అన్న వైఎస్ జగన్ చేసిన ఓ మార్పును కూడా కూటమి సర్కార్ సవరించడంపై షర్మిల విమర్శలు ఎక్కుపెట్టారు. చంద్రబాబు తీరు చూస్తుంటే అత్త మీద కోపం దుత్త మీద చూపినట్లుందని షర్మిల తెలిపారు.



అనాడు జగన్ చేసిన తప్పే నేడు చంద్రబాబు చేస్తున్నారని షర్మిల ఫైర్ అయ్యారు. అధికారంలో ఉండగా స్వర్గీయ ఎన్టీఆర్ పేరు మార్చి వైసీపీ ప్రభుత్వం అభిమానుల మనోభావాలు దెబ్బతినేలా చేస్తే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మహానేత వైఎస్సార్ పేరు చెరిపి ప్రతీకారం తీర్చుకుంటుందన్నారు. కోట్లాది మంది తెలుగు ప్రజల హృదయాలను ఇది గాయపరిచిందన్నారు. వైఎస్సార్ జిల్లాను తిరిగి వైఎస్సార్ కడప జిల్లా పేరుతో సవరించడంలో అభ్యంతరం లేకపోయినా.. కృష్ణా జిల్లా తాడిగడప మున్సిపాలిటీకి వైఎస్సార్ పేరును తీసేయడాన్ని (గతంలో ఈ పేరు జగన్ సర్కార్ పెట్టింది) ఖండిస్తున్నట్లు షర్మిల తెలిపారు.

వైఎస్సార్ అంటే ఎందుకింత కక్ష అని చంద్రబాబు ప్రభుత్వాన్ని షర్మిల ప్రశ్నించారు. వైఎస్సార్ జిల్లాలో తిరిగి కడప పేరు చేర్చినప్పుడు ...విజయవాడ కేంద్రంగా ఉన్న ఎన్టీఆర్ జిల్లాకు ఎన్టీఆర్ విజయవాడ అనో లేక..పాత కృష్ణ జిల్లాకు ఎన్టీఆర్ కృష్ణా జిల్లాగా పేరు ఎందుకు మార్చలేదు అని ప్రశ్నించారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అని, దేశంలోనే సంక్షేమ పథకాలకు ఆద్యుడని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప నేతని తెలిపారు.

ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, జలయజ్ఞం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు లాంటి ప్రజాకర్షక పథకాలకు రూపశిల్పి మహానేత వైఎస్సార్ అన్నారు. తెలుగు వారు తమ గుండెల్లో గుడి కట్టుకొని, ఇంట్లో దేవుడి ఫోటోల పక్కన వైఎస్సార్ ఫోటో పెట్టుకొని...పూజిస్తున్న గొప్ప నేతకు రాజకీయాలు ఆపాదించడం సరైంది కాదన్నారు. ఇది ఆయనకు ఇచ్చే గౌరవం అంతకన్నా కాదన్నారు. వైఎస్సార్ అనే పేరు ప్రజల ఆస్తి అని, ఆయన ఏ ఒక్కరి సొత్తు కాదని తెలిపారు. వైఎస్సార్ తెలుగు వారి సొత్తు అని గుర్తుచేశారు.

# నేడు కారుణ్య నియామక పత్రాల అందజేత

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పంచాయతీ రాజ్ శాఖలో జిల్లా ప్రజా పరిషత్తులు, మండల ప్రజా పరిషత్తులు, మరియు పంచాయతీ రాజ్ శాఖలోని పాఠశాలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు సర్వీసులో ఉండగా అకాల మరణం చెందారు. కానీ వారి మీద ఆధారపడిన వారసులకు గత పది సంవత్సరాలుగా కారుణ్య నియామకాలు చేపట్ట లేదు.తగిన సమయములో కారుణ్య నియామకాలు జరగనందున, సంపాదించే కుటుంబ పెద్ద మరణించినందున ఆ కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక, మానసిక ఇబ్బందులకు గురైయ్యాయి.

ఇతర శాఖలలో వెంటనే కారుణ్య నియామకాలు జరిగినా.. పంచాయతీ రాజ్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా లేవనే కారణంతో కారుణ్య నియామకాలను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. తమకు వెంటనే కారుణ్య నియామకాలు కల్పించాలని ఆయా కుటుంబాలు ప్రభుత్వానికి ఎన్నో సార్లు విజ్ఞప్తి చేసిన గత ప్రభుత్వం పెడ చెవిన పెట్టింది. అయితే వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వారి నియామకం పట్ల సానుకూలంగా వ్యవహరించిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సీతక్క ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో నిరీక్షణకు తెర.పంచాయతీ రాజ్ విభాగంలో 582 సూపర్ న్యూమరరీ జూనియర్ అసిస్టెంట్ పోస్టులు మంజూరు చేసేలా ప్రభుత్వాన్ని ఒప్పించారు.దీంతో ఎప్పుడూ లేని విధముగా 582 సూపర్ న్యూమరరీ జూనియర్ అసిస్టెంట్ పోస్టులను ప్రభుత్వం మంజూరు చేయడంతో కారుణ్య నియామకాలకు మార్గం సుగుమం అయింది.582 కారుణ్య నియామకాలతో పాటు, మిషన్ భగీరథ శాఖలో 55 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు, 27 మంది జూనియర్ టెక్నికల్ ఆఫీసర్లు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖలో 38 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు 55 మంది జూనియర్ టెక్నికల్ ఆఫీసర్లకు నియామక పత్రాలను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క లు అందజేయనున్నారు. కారుణ్య నియామకాలకు అనుమతులిచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క లకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు.

## వచ్చే 100 రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్
## జూన్ 30 నాటికి 500 రకాల సేవలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. పరిపాలనలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టింది. వాట్సప్ గవర్నెన్స్ను ప్రవేశపెట్టింది. దీన్ని విజయవంతంగా అమలు చేస్తోంది.

వివిధ రకాల సేవలు, సర్టిఫికెట్ల కోసం సంబంధిత కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన శ్రమ ఇక తప్పినట్టయింది. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పాలనాపరమైన సంస్కరణలకు చంద్రబాబు- పవన్ కల్యాణ్ సర్కార్ తెర తీసింది. ఈ క్రమంలో జనవరి 18వ తేదీన వాట్సప్ గవర్నెన్స్ను ప్రారంభించింది.

దీన్ని మరింత విస్తరించాలని చంద్రబాబు నిర్ణయించారు. ప్రస్తుతం వాట్సప్ ద్వారా 161 రకాల సేవలు అందుబాటులో ఉంటోన్నాయి. వీటిని 500లకు పెంచాలంటూ ఆయన అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. అన్ని మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ మేరకు వారికి సూచనలు ఇచ్చారు. కొత్త రేషన్ కార్డులను కూడా వాట్సప్ ద్వారానే జారీ చేస్తామంటూ గతంలో ఐటీ శాఖ మంత్ర నారా లోకేష్ వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ మేరకు అధికారులకు సూచనలు సైతం అప్పట్లోనే జారీ చేశారాయన.

క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ రేషన్ కార్డులు ఇస్తామంటూ ప్రకటించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను 45 రోజుల్లోనే ఈ కసరత్తు పూర్తి చేస్తామనీ అన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీపై అటు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సైతం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో స్పష్టతనిచ్చారు. క్యూఆర్ కోడ్తో కూడిన రేషన్ కార్డులను త్వరలోనే ఇవ్వబోతోన్నామని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇకేవైసీ నిబంధనలను పూర్తి చేస్తామని చెప్పారు.

దీనిపై తాజాగా మంత్రి నారా లోకేష్ డెడ్ లైన్ పెట్టారు. ఈ ఏడాది జూన్ 30 నాటికి 500 రకాల సేవలను ఖచ్చితంగా అమలు చేస్తామని అసెంబ్లీలో వెల్లడించారు. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్లాట్ఫామ్ ద్వారా ఆయా ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని స్పష్టం చేశారు. వచ్చే 100 రోజుల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, వాయిస్-అనేబుల్డ్ సేవలను ప్రారంభిస్తామని నారా లోకేష్ అన్నారు. తదుపరి అసెంబ్లీ సమావేశాల నాటికి దీనికి అవసరమైన సవరణలను చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలన్నింటినీ కూడా మరింత సులభంగా ప్రజలకు అందే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ప్రైవేట్ తరహాలోనే పాలన కూడా అందుబాటులో ఉండాలని నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. సినిమా టికెట్లను బుక్ చేసుకోవడం లేదా ఆన్ లైన్ ఫుడ్ ఆర్డర్- డెలివరీ తరహాలో ఎందుకు సులభతరం కాకూడదని ప్రజలు కోరుకుంటోన్నారని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అదే తరహాలో ప్రభుత్వ సేవలను ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని అన్నారు.

## మమ్మల్ని అవమానిస్తున్నారు: బొత్స



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శాసనమండలిని, మండలి సభ్యులను చిన్నచూపు చూస్తున్నారంటూ మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న (మంగళవారం) స్పోర్ట్స్ మీట్, ఫొటోసెషన్ సందర్భంగా చైర్మన్ సహా సభ్యులను అవమానించారన్నారు. స్పోర్ట్స్ మీట్ వేదిక, ద్వారాల వద్ద మండలి చైర్మన్ ఫొటోలు లేవని.. మండలి ఛైర్మన్ను వ్యక్తిగతంగా కించపరుస్తూ, అవమానిస్తున్నారని బొత్స అన్నారు. ఈ వ్యవహారంపై ఎంక్వైరీ చేసి బాధ్యులైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫొటో సెషన్కు వెళ్తే తనకు కుర్చీ కేటాయించలేదన్నారు విపక్ష నేత. తనతో పాటు మండలి ఛైర్మన్ను కూడా చిన్నచూపు చూశారన్నారు. ఫోటో సెషన్ వద్ద ప్రొటోకాల్ చూస్తోన్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం వల్ల శాసనమండలికి, సభ్యులకు అగౌరవం వచ్చేలా ఉందన్నారు. మండలిని, ఛైర్మన్ను అవమానిస్తున్నారన్న బొత్స వ్యాఖ్యలపై సభా వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానం ఇచ్చారు. భారత రాజ్యాంగం ప్రకారం అత్యున్నతస్థానంలో ఉన్న ఛైర్మన్ పట్ల ప్రభుత్వానికి చిన్నచూపు లేదని స్పష్టం చేశారు. మండలి ఛైర్మన్పై సీఎం చంద్రబాబుకు మంత్రులు, సభ్యులకు తేలిక భావన ఎప్పుడూ లేదన్నారు. మండలి ఛైర్మన్ రాకపోతే సీఎం, ఉప ముఖ్యమంత్రి మండుటెండలో 10 నిముషాల సేపు నిలబడ్డారని చెప్పుకొచ్చారు.

# నేరాల శాతం తగ్గింది.. గణాంకాలే నిదర్శనం

● వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టించి సమాజాన్ని బాగుచేస్తామంటే ఎలా? ● జగన్ ప్రభుత్వంలో ఒక్క రోజులోనే నిందితులను పట్టుకోగలిగారా? ● దిశ యాప్ అమలుతో వైసీపీ పాలనలో పడ్డ శిక్షలెన్ని? ● సీసీటీవీల ద్వారా అనకాపల్లి హిజ్రా కేసును 18 గంటల్లో ఛేదించాం ● డ్రోన్ వినియోగించి గన్నవరం బాలిక కేసును మూడ్రోజుల్లోనే పట్టుకోగలిగాం ● 9 రోజుల్లోనే సుమారు కోటిన్నర మంది శక్తి యాప్ డౌన్ లోడ్ ● రాత్రుల్లోనూ మహిళల రక్షణ కోసమే 'నైట్ షెల్టర్లు' ● మహిళల భద్రత కోసం రూ.17కోట్లతో 'ప్రత్యేక రక్షణ విభాగం' ● ఈ- చలాన్తో కొమ్మిరెడ్డి అవినాష్ రూ.100 కోట్ల దోపిడీ ● తల్లిదండ్రుల కడుపుకోత తగ్గించడానికే 'హెల్మెట్ తప్పనిసరి' ● సగటున ఏడాదికి 3వేల పైన మరణాలు హెల్మెట్ లేకపోవడం వల్లనే ● దివంగత ఎమ్మెల్సీ షాబ్జీకి ఇన్సూరెన్స్ రాకపోయిన ఘటనపై హోంమంత్రి ఆవేదన ● శాసనమండలిలో హోంమంత్రి వంగలపూడి అనిత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గతంలో కన్నా 7.2 శాతం నేరాలు తగ్గితే..క్రైమ్ తగ్గినట్లు కాదా? అని శాసనమండలి సాక్షిగా వైసీపీ ఎంఎల్సీలను హోంమంత్రి వంగలపూడి అనిత సూటిగా ప్రశ్నించారు. 2023 జూన్ నుంచి 2024 జనవరి వరకూ మహిళలపై జరిగిన నేరాలు 18,114 కాగా 2024 జూన్ నుంచి 2025 జనవరి వరకూ మహిళలపై జరిగిన నేరాలు 16,809 అని గణాంకాలతో సహా వెల్లడించారు. మహిళల భద్రత మీద కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. ఐజీ స్థాయి మహిళా పోలీస్ ఆధ్వర్యంలో రూ.17 కోట్లతో ప్రత్యేక రక్షణ విభాగం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అనకాపల్లిలో నిన్న ట్రాన్స్జెండర్పై హత్యను సీసీ టీవీ దృశ్యాల ద్వారా 18 గంటల్లోనే ఛేదించినట్లు హోంమంత్రి వెల్లడించారు. గన్నవరంలో బాలికపై సామూహిక అత్యాచారం ఘటన ముందు అదృశ్య కేసుగా నమోదైందన్నారు. ఈ కేసును డ్రోన్ వినియోగించి కృష్ణా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో మూడు రోజుల్లో పట్టుకోగలిగామన్నారు. గత ప్రభుత్వంలో 24 గంటల్లోపే నిందితులను గుర్తించిన దాఖలాలు ఉన్నాయా అంటూ సూటిగా ప్రశ్నించారు. గత మూడు నెలల కాలంలోనే విజయనగరంలోనే మూడు ఫోక్సో కేసుల్లో 20-25 సంవత్సరాలు శిక్ష పడేలా చేశామన్నారు.

ఆడబిడ్డలపై ప్రతి గంటకు 3 అఘాయిత్యాలు అని రాసిన సాక్షి పత్రికపై హోంమంత్రి అనిత తీవ్రంగా స్పందించారు. గత వైఎస్ఆర్సీపీ పాలనలో గంటకు ఐదు అఘాయిత్యాలు జరిగితే ఎందుకు రాయలేదు? చెప్పాలన్నారు.

దిశ యాప్ కన్నా మెరుగైన సేవలతో శక్తి యాప్ ను ఆవిష్కరించినట్లు స్పష్టం చేశారు. దిశ యాప్ ద్వారా 21 రోజుల్లో శిక్ష అనేది ట్రాష్ అన్నారు. గత ప్రభుత్వం సీసీ టీవీలు పెట్టలేదు,ఫోరెన్సిక్ ల్యాబ్ని పూర్తి చేయలేదు, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం పక్కనపెట్టి వేగంగా శిక్షించగలదు? చెప్పాలన్నారు. దిశ యాప్ను పురుషులతో కూడా టార్గెట్ పెట్టి డౌన్ లోడ్ చేయించిన విషయాన్ని ప్రస్తావించారు. శక్తి యాప్ను నిన్న ఒక్కరోజే 5,279 మంది డౌన్లోడ్ చేసుకున్నారని తెలిపారు. మహిళా దినోత్సవం నాడు సీఎం చేతుల మీదుగా ఆవిష్కరించిన ఈ యాప్ను కేవలం తొమ్మిది రోజుల్లోనే 1,49,93,069 మంది డౌన్ లోడ్ చేసుకున్నారన్నారు. స్కూళ్లు, కాలేజీల వద్ద శక్తి టీంలను ఏర్పాటు చేసి ఈవ్టీజింగ్ లేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా గ్రామీణస్థాయిలో కూడా నైట్ షెల్టర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యాప్ ఉపయోగించి నైట్ షెల్టర్ కోరితే పోలీసుల సంరక్షణలో ఆడబిడ్డలకు రాత్రివేళల్లో రక్షణ కల్పిస్తామన్నారు. 26 జిల్లాలలో 26 నైట్ షెల్టర్లు ఉన్నాయ్, మరిన్ని పెంచుతామని హోంమంత్రి స్పష్టం చేశారు.

కొమ్మిరెడ్డి అవినాష్ అనే వ్యక్తి ఈ చలాన్ పేరుతో రూ.100 కోట్ల దోపిడీకి పాల్పడినట్లు హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. డేటా ఎవాల్వ్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ యాప్ తో చలాన్లు వసూలు చేసినట్లు స్పష్టం చేశారు.రూ.50 కోట్లు వ్యక్తిగతంగా వాడుకున్నందుకు కేస్ ఫైల్ చేశామని, దానిపై ఇంకా దర్యాప్తు జరుగుతోందన్నారు. ప్రస్తుతానికి రూ.10 కోట్లు రికవరీ కాగా ఇంకా కట్టాల్సినది ఉందన్నారు. ప్రస్తుతం చలాన్లు నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ (ఎన్ఐసీ) కేంద్ర ప్రభుత్వానికి చెందిన అధికారిక చలాన్ సంస్థ ద్వారా జరుగుతున్నాయన్నారు. చలాన్లో 35 శాతం పోలీస్ శాఖకు ఇవ్వడం జరుగుతుందన్నారు. భయం, బాధ్యతను అలవరచడానికే హెల్మెట్ తప్పనిసరిని కఠినంగా అమలు చేస్తున్నామన్నారు. నిబంధనలకు అతిక్రమించేవారిని నియంత్రించడమే తమ ఉద్దేశ్యమన్నారు. ద్విచక్రవాహనంలో ప్రయాణం చేసే రెండో వ్యక్తికి కూడా హెల్మెట్ తప్పనిసరన్నారు.

హెల్మెట్ ధరించకపోవడం వల్లే ఎంతో మంది తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుతోందని హోంమంత్రి వంగలపూడి అనిత శాసనమండలిలో వెల్లడించారు. 'హెల్మెట్' విషయంలో సుప్రీం కోర్టు మార్గదర్శకాలను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రాణమా? వెయ్యి రూపాయాలా? అన్న సున్నితత్వాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.

పౌరుల్లో మార్పు రాకపోవడం వలనే రూ.100 జరిమానాను రూ.వెయ్యికి పెంచినట్లు తెలిపారు. మనమెంత జాగ్రత్తగా ఉన్నా ఎదుటివారి అజాగ్రత్తవల్ల కూడా ప్రమాదాలు జరిగే రోజులను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. హెల్మెట్ విషయంలో కఠినంగా వ్యవహరించకపోతే ఇంకా చాలా ప్రాణాలు పోగొట్టుకుంటామని ఆవేదనగా చెప్పారు. కేంద్రం, సుప్రీం మార్గదర్శకాలను అమలు చేయక తప్పదన్నారు. జాతీయ ,రాష్ట్ర రహదారి భద్రతామండళ్లు సంయుక్తంగా దీనిపై పర్యవేక్షణ చేస్తుందన్నారు. ఏడాదికి రెండు సార్లు ముఖ్యమంత్రి, రవాణా శాఖ, రోడ్లు భవనాల శాఖ మంత్రి, డీజీపీలు సమీక్షిస్తారన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రతి నెలా సమీక్షలు నిర్వహించి పర్యవేక్షిస్తారన్నారు.జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో ఎస్పీతో కలిసి ప్రతి 15



రోజులకోసారి సమీక్షిస్తారన్నారు. రోడ్లు,భవనాలు, రవాణా, విద్యా శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 961 బ్లాక్ స్పాట్లను గుర్తించి, 1,117 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పకడ్బంధీగా అమలు చేస్తున్నామన్నారు.

2021-2024 కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాలను సభ ద్వారా ప్రజలకు హోంమంత్రి అనిత తెలియజేశారు. సగటున ఏడాదికి 7వేల పైన ఘోర రోడ్డు ప్రమాదాలు జరగుతున్నాయన్నారు. 2024లో 6,902 ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. సాధారణ ప్రమదాల సంఖ్య ఏడాదికి 10వేల పైనే జరిగినట్లు పేర్కొన్నారు. హెల్మెట్ లేకపోవడం వల్లే 2021లో 2,577 మంది మృతి చెందారన్నారు. 2022లో 3042 మంది, 2023లో 3,108 మంది, 2024లో 3,400 మంది చనిపోయినట్లు వెల్లడించారు. హెల్మెట్ తప్పనిసరి అనేది రాష్ట్రవ్యాప్తంగా ఇంకా అమలు చేయడం లేదన్నారు. రద్దీ ఎక్కువ ఉండి ప్రమాదాలు జరిగే పట్టణ ప్రాంతాల్లో పైలట్ కింద మొదలుపెట్టామన్నారు. అవగాహన సదస్సులు నిర్వహించాక రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. హెల్మెట్ లేకపోవడం వల్ల మరణించిన వారి కన్నా గాయపడిన వాళ్ల మరణాల 2,3 రెట్లు ఎక్కువ నమోదవుతున్నాయన్నారు. రూ.లక్ష పెట్టి బండి కొంటున్నారు కానీ..హెల్మెట్ మాత్రం కొనడం లేదన్నారు. హెల్మెట్ల జరిమానా విషయంలో పోలీసులకు ప్రభుత్వం లక్ష్యాలేమీ నిర్దేశించలేదని స్పష్టం చేశారు. ఒక స్కూటీ మీద నలుగురు ఆడపిల్లలు విజయవాడలో ప్రయాణం చేస్తున్న ఫోటోను ఈ సందర్భంగా హోంమంత్రి చూపించారు. ప్రమాదం జరిగితే ఆ తల్లిదండ్రుల పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. స్వర్గీయ ఎమ్మెల్సీ షాబ్జీగారికి జరిగిన రోడ్డు ప్రమాదం ఘటనను ఈ సందర్భంగా హోంమంత్రి ప్రస్తావించారు. ఆయన చనిపోయినా ఇన్సూరెన్స్ రాకపోవడానికి కారణం మైనర్ బాలుడు యాక్సిడెంట్ చేయడమే కారణమని స్పష్టం చేశారు.

## వ్యసనముక్తి కేంద్రాలను బలోపేతం చేస్తున్న రాష్ట్ర ఎక్సైజ్ విభాగం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ఎక్సైజ్ విభాగం మద్యం, మత్తు పదార్థాలు, గంజాయి వంటి వ్యసనాలకు గురైన వ్యక్తులను సమర్థవంతంగా పునరావాసం చేయడానికి పలు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా, వ్యసనముక్తి కేంద్రాలను అభివృద్ధి చేసి, అవసరమైన సహాయాన్ని అందించేందుకు కార్యాచరణ రూపొందించింది. ఈ చర్యలలో భాగంగా, ప్రొహిబిషన్, ఎక్సైజ్ డైరెక్టర్ నిశాంత్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి, మంగళగిరి ఎయిమ్స్లోని వ్యసనముక్తి కేంద్రాలను సందర్శించారు. ఈ పర్యటన, వ్యసన సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొనడానికి, బాధితులకు సహాయం అందించడానికి రాష్ట్ర ఎక్సైజ్ విభాగం తీసుకుంటున్న కట్టుదిట్టమైన చర్యలకు నిదర్శనంగా మారింది. ఈ సందర్శన సందర్భంగా, అధికారులు వ్యసన బాధితులతో మాట్లాడి, వారి అనుభవాలను విన్నారు. వ్యసనానికి కారణమైన మూలాలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించారు. మెరుగైన చికిత్స కోసం వైద్య సిబ్బందితో చర్చించి, కౌన్సెలింగ్, ఆధునిక వైద్య పరికరాలు, అవసరమైన ఔషధాల లభ్యత వంటి అంశాలపై దృష్టి పెట్టారు.రాష్ట్ర ఎక్సైజ్ విభాగం 25 వ్యసనముక్తి కేంద్రాల బలోపేతానికి కట్టుబడి ఉంది. ఈ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, అత్యాధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేయడం, రోగుల ప్రగతిని ట్రాక్ చేసే ఐటీ వ్యవస్థను అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టబడుతున్నాయి. అలాగే వెబ్ అప్లికేషన్ను మెరుగుపరచి, నిర్వహణను మరింత సమర్థవంతంగా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలకు నిధులు సమకూర్చేందుకు, రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎక్సైజ్ విధానంలో మద్యం దిగుమతి ఖర్చుపై 2 శాతం విధించింది. ఈ చర్య, ప్రజా ఆరోగ్య సంరక్షణకు నిధులను సమకూర్చడం మాత్రమే కాకుండా, వ్యసన సమస్యను తగ్గించేందుకు కూడా ఉపయోగపడనుంది. ఈ చర్యల ద్వారా, రాష్ట్ర ఎక్సైజ్ విభాగం వ్యసన నివారణ, ప్రజా ఆరోగ్య సంరక్షణలో కొత్త మార్గదర్శకంగా నిలుస్తోంది.

నాగపూర్‌లో మతపరమైన ఘర్షణల వల్ల ఈ మార్చ్ 17 నుండి హింసాత్మక వాతావరణం ఏర్పడిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు ఇలాంటి సంఘటనలు జరగని ఈ ప్రాంతంలో ఇప్పుడు ఇలాంటి ఘటన జరగడం కొంత విస్మయానికి గురి చేస్తుంది. ఈ అల్లర్ల వెనుక కుట్ర ఉందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు, అలాగే ఇందుకు కారణమైన వారిని ఉపేక్షించమని కూడా అన్నారు. అసలు జరిగిన విషయంలోకి వెళ్తే తాజాగా విడుదలైన చావా చిత్ర ప్రభావం వల్లే ఔరంగజేబ్ వివాదం వెలుగులోకి వచ్చింది. ఆ సినిమాలో శివాజీ కొడుకు శంభాజీ ను ఔరంగజేబ్ చిత్రహింసలు పెట్టి హతమార్చటం ప్రేక్షకులను కదిలించింది. అదే సమయంలో ఔరంగజేబ్ మీద వచ్చిన వ్యతిరేకత వల్ల నాగపూర్ లో ఉన్న ఆయన సమాధిని తొలగించాలన్న డిమాండ్ ఒక వివాదాస్పద అంశంగా మారింది. దీనితో ఈ డిమాండ్ ను ప్రకటిస్తూ ఔరంగజేబు సమాధి దగ్గర వీ హెచ్ పి భజరంగ్ దళ్ పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేసింది. తర్వాత మత గ్రంథాన్ని తగులపెట్టారన్న వదంతి వ్యాపించడంతో ఇది నాగపూర్ అల్లర్లకు కారణమైంది. ఇది ప్రధానంగా హిందువులకు ముస్లింలకు మధ్య ఘర్షణ విషయంగా మారింది.

ఇక నాగపూర్ గత చరిత్రను గమనిస్తే ఈ నగరానికి అత్యంత ప్రశాంతమైన నగరంగా పేరు ఉంది. 1993 నుంచి ఇప్పటివరకు ఎటువంటి హింసాత్మక ఘటనలు ఇక్కడ జరగలేదు. అలాంటి నగరంలో నేడు హింసకు కారణం చావా చిత్రం చూసిన ప్రజలకు ఔరంగజేబు గురించి కొత్త విషయాలు తెలియడం వల్ల, ఈ నిరసనలు జరిగాయి. అందువల్లే ఈ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

## ఔరంగజేబ్ వివాదంతో అట్టుడుకుతున్న నాగపూర్

వందలాది అల్లరిమూకలు కాసేపటికే చేరుకొని,రాళ్లు.. కర్రలు.. రాడ్లు.. కత్తులు.. .ఈటెలు.. హాకీ కర్రలతో వచ్చి.. రోడ్డు మీద వెళుతున్న వారిని వెంటాడి మరీ దాడులకు తెగబడ్డారు. పలు వాహనాలకు నిప్పు పెట్టారు. ఇదే సమయంలో రోడ్ల మీద హింసకు పాల్పడిన వారు నడిపే వాహనాలకు నంబర్ ప్లేట్లను తొలగించి మరీతిరగటం చూస్తే.. అంతా పథకం ప్రకారమే జరిగిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా పలు వాహనాలు దగ్ధం కావటమే కాదు, కొందరికి తీవ్రమైన గాయాలు అయ్యాయి కూడా.

ఈ మొత్తం వ్యవహారంపై ముఖ్యమంత్రి స్పందించారు. అల్లర్లకు సంబంధం ఉన్న యాభై మందిని పోలీసులు అరెస్టు చేసినట్లుగా వెల్లడించారు. కొన్ని అరాచకశక్తులు హింసను రెచ్చగొట్టాయని.. మొత్తం 11 పోలీస్ స్టేషన్ల పరిధిలో కర్ఫ్యూ కొనసాగుతున్నట్లుగా వెల్లడిం చారు. అల్లర్లలో ముగ్గురు డీసీపీలకు కూడా గాయాలు అయ్యాయి. నాగపూర్ హింసపై మహాయుతి సర్కారును విపక్షాలు నిలదీస్తున్నాయి. ముఖ్యమంత్రి ఫడ్నీవీస్ కారణంగా మహారాష్ట్రను మణిపూర్ మాదిరి మార్చేశారంటూ శివసేన ఉద్ధవ్ వర్గం నేత ఆదిత్యా ఠాక్రే వ్యాఖ్యానిస్తున్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోనే హింస చెలరేగటం చూస్తే, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుందన్న వ్యాఖ్య వినిపిస్తోంది. నాగపూర్ తో పాటు ఇతర ప్రాంతాల్లోనూ హైటెన్షన్ వాతావరణం ఉందని చెబుతున్నారు. నాగపూర్ హింసను చూసిన ప్రత్యక్ష సాక్ష్యులు మాత్రం అంత పెద్ద గొడవ అంత అకస్మాత్తుగా ఎలా జరిగింది? అన్న ప్రధాన ప్రశ్న తెర మీదకు వస్తోంది. ఈ మొత్తం పరిణామంపై కాంగ్రెస్ నేత విజయ్ వాడెట్టివార్ మాట్లాడుతూ, మంత్రులు చేసే బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు కూడా ఈ హింసకు కారణమని,వారిని తక్షణమే మంత్రి పదవుల నుంచి తొలగించాలని డిమాం డ్ చేస్తున్నారు. మొత్తంగా చూస్తే, హింసాయుత వాతావరణాన్ని కఠినంగా అణిచివేయటంతో పాటు,ఈ తరహా హింస వెనుకున్న వారి లెక్కల్ని గట్టిగా తేల్చాల్సిన అవసరం ఉందన్న వాదన వినిపిస్తోంది.ఈ సంఘ టనకు వివిధ రాజకీయ నాయకులు స్పందించిన తీరును గమనిస్తే, నాగపూర్ హింస ప్రభుత్వ వైఫల్యమా లేక పోలీసు వైఫల్యమా అని కాంగ్రెస్ నాయకుడు నానా పటోలే ప్రశ్నించారు. తన సమాధిని తానే తవ్వుకోవడం లో జాతి యావత్తూ బిజీగా ఉన్నదని ఆర్జెడి ఎంపీ మనోజ్ కుమార్ ఝా వ్యాఖ్యానించారు. ఔరంగాబాద్ను కీర్తించడానికి ప్రయత్నిస్తే సహించబోమని విహెచ్పి హెచ్చరించింది. విహెచ్పి, బజరంగ్దళ్ నేతృత్వంలో జరిగిన ప్రదర్శనలో ఓ మత గ్రంథాన్ని 'ఛాదర్'తో సహా తగలబెట్టారంటూ వచ్చిన వార్తలను తోసిపుచ్చారు. నాగపూర్ హింసపై శాసనమండలిలో మంగళవారం అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర వాగ్యుద్ధం జరిగింది. ఛావా చిత్రం ప్రజల మనోభావాలను గాయపరచిందని కేంద్ర మంత్రి రాందాస్ అథావలే అన్నారు. మొత్తానికి ఈ ఘటనతో నాగపూర్ రాజకీయ వాతావరణం కూడా వేడెక్కింది. ఇప్పటివరకు మత రాజకీయాలకు చోటు లేని నాగపూర్ లో ఈ ఘటనతో దానికి కూడా తెర లేచింది.

ఇక పోతే చావా సినిమా చరిత్రను సరిగ్గా చూపించిందని కొందరు వాదిస్తూ ఉంటే, ఇంకొందరు అది చరిత్రను పూర్తిగా వక్రీకరించే సినిమా అని కొం దరు వాదిస్తున్నారు. ఇప్పటివరకు అల్లర్లు చెలరేగని నాగపూర్ లో స్వయం గా ముఖ్యమంత్రి ప్రాంతంలో ఇలాంటి ఘటన 300 సంవత్సరాల చరిత్రలో జరగనిది ఇప్పుడే జరగడం కూడా వివాదానికి దారి తీసింది. ఇటువంటి చర్యలను అరికట్టడానికి ప్రజల్లో మత సామరస్యాన్ని పెంపొం దిం చేందుకు విద్యా కార్యక్రమాలు నిర్వహించాలి. పోలీసులు సమాజంతో సమీపంగా పనిచేసి, సమస్యలను ముందస్తుగా గుర్తించి, పరిష్కరించాలి. సంఘర్షణలు తలెత్తినప్పుడు, నిష్పక్షపాతంగా మధ్యవర్తిత్వం చేసి, సమస్యలను శాంతి యుతంగా పరిష్కరించాలి.ఏదేమైనా చరిత్ర పట్ల పౌరుల్లో భిన్న వర్గాల వారు భిన్నంగా స్పందించడం సహజమే. ఈ భిన్నత్వం మధ్య ఒక సామరస్య వాతావరణం నెలకొల్పడం కోసం ప్రభుత్వాలు పని చేస్తూ, ఇటువంటి చరిత్రకు సంబంధించిన విషయాలు తలెత్తినప్పుడు సరైన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటూనే వారికి అవగాహన కూడా కల్పించాలి.

# బెట్టింగ్ యాప్స్‌తో తస్మాత్ జాగ్రత్త!




- ఈ బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న ఇన్ ఫ్లుయన్సర్స్
- ఆన్లైన్ బెట్టింగ్ యాప్లు ప్రజల్లో సులభంగా ప్రాచుర్యం
- తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్
- ఈ వ్యసనం కారణంగా పలు విషాదకర సంఘటనలు
- సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు తప్పవన్న పోలీసులు
- తప్పయిపోయిందని క్షమించమంటూ ప్రాధాయ పడుతున్నఇన్ ఫ్లుయన్సర్స్

తేజస్వి
హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఎంతోమంది ఇన్ ఫ్లుయన్సర్స్ ఈ బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేయడంతో ఎంతోమంది యువత వాటిని నమ్మి పెట్టుబడులు పెట్టి, నష్టపోతూ ఉన్నారు. అలాగే వీటి కోసం అప్పులు చేసి మరి పెట్టుబడులు పెట్టి,అవి తీర్చలేక ప్రాణాలు కూడా పోగొట్టుకుంటున్నారు. ఇకపోతే సురేఖావాణి కూతురు సుప్రీతి, శ్యామల మొదలుకుని ఎంతోమంది మీద ఈ విషయంలో కేసులు నమోదు అయ్యాయి.

తెలుగు రాష్ట్రాల్లో ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ అనేది ఇటీవల గణనీయంగా పెరుగుతూ, సమాజానికి తీవ్రమైన సమస్యగా మారింది. ఇంటర్నెట్ సౌకర్యం మరియు స్మార్ట్ఫోన్ల విస్తృత వినియోగం కారణంగా, ఆన్లైన్ బెట్టింగ్ యాప్లు ప్రజల్లో సులభంగా ప్రాచుర్యంలోకి వచ్చాయి. ఇవి ముఖ్యంగా యువతను ఆకర్షించి, ఆర్థిక, సామాజిక సమస్యలకు దారి తీస్తున్నాయి. ఆన్లైన్ బెట్టింగ్ యాప్లు క్రికెట్ వంటి క్రీడలకు సంబంధించిన బెట్టింగ్లను సులభతరం చేశాయి. ఈ యాప్లు ఉపయోగించి, వినియోగదారులు తమ మొబైల్ ఫోన్ల ద్వారా ఎక్కడ నుంచైనా, ఎప్పుడైనా బెట్టింగ్లో పాల్గొనగలరు. ఇది బెట్టింగ్ను మరింత సులభతరం చేసి, నియంత్రించడంలో సవాళ్లను సృష్టించింది.

ఇక తాజా ఉదంతాలు గమనిస్తేబీ ఈ మధ్యే విశాఖపట్నంలో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠా బట్టబయలైంది. సుమారు రూ.368 కోట్లు నష్టపోయిన బాధితులు ఉన్నారు. ఈ కేసులో 11 మందిని అరెస్ట్ చేసి, 36 బ్యాంక్ అకౌంట్లను ఫ్రీజ్ చేశారు. 14 ఆన్లైన్ బెట్టింగ్ యాప్ల ద్వారా ఐపీఎల్ మ్యాచ్ల సమయంలో సూరిబాబు అనే వ్యక్తి 20 నుండి 30 మంది వ్యక్తుల నుండి అమౌంట్ కలెక్ట్ చేసేవాడు.

ఈ ఆన్లైన్ బెట్టింగ్ యాప్‌లు యువతను ఆకర్షించి, వారిని ఆర్థికంగా నష్టపరిచే పరిస్థితిని సృష్టిస్తోంది. బెట్టింగ్లో పాల్గొని, డబ్బును కోల్పోయిన వారు అప్పుల ఊబిలో పడుతున్నారు. ఇది కుటుంబాల మధ్య విభేదాలను, సామాజిక సమస్యలను పెంచుతుంది. అయితే ఇటీవల తెలుగు రాష్ట్రాలలో ఈ బెట్టింగ్ యాప్స్ తీవ్రమైన సమస్యగా మారాయి. ఈ యాప్ల వలన ఎంతో మంది యువత ఆర్థిక, మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ వ్యసనం కారణంగా కొన్ని విషాదకర సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి.

హైదరాబాద్లో రాజశేఖర్ అనే యువకుడు ఆన్లైన్ బెట్టింగ్లకు బానిసై తన ప్రాణాలను కోల్పోయాడు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన రాజశేఖర్, శంషాబాద్ ఎయిర్పోర్టులో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఆన్లైన్ బెట్టింగ్లకు అలవాటు పడిన ఆయన, ఇంట్లోని బంగారాన్ని అమ్మి, ఆ డబ్బును బెట్టింగ్లలో పెట్టి నష్టపోయాడు. తల్లి శశికళ బంగారం కనిపిం చకపోవడంతో రాజశేఖర్ను నిలదీసింది. దీంతో మనస్తాపానికి గురైన రాజశేఖర్, తన సోదరుడికి మెసేజ్ పంపించి, ఆత్మహత్య చేసుకున్నాడు.

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో మిట్టపెల్లి ప్రశాంత్ అనే 18 ఏళ్ల విద్యార్థి ఆన్లైన్ బెట్టింగ్లకు అలవాటు పడి, పెద్ద మొత్తంలో అప్పులు చేశాడు. స్నేహితులు, పరిచయస్తుల నుంచి సుమారు రూ.2 లక్షల వరకు అప్పులు చేసి, వాటిని బెట్టింగ్లలో పెట్టి నష్టపోయాడు. అప్పులు ఇచ్చిన వారు డబ్బులు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేయడం, తండ్రికి విషయం తెలుస్తుందనే భయంతో ప్రశాంత్ మానసికంగా బాధపడి, ఆత్మహత్య చేసుకున్నాడు. రాజేంద్రనగర్ కు చెందిన ఆనంద్, సిద్దిపేట కు చెందిన నవీన్ లాంటి వారు కూడా ఇలా ప్రాణాలు పోగొట్టుకున్నవారే. 1867 గాంబ్లింగ్ చట్టం'ప్రకారం బెట్టింగ్ నిషేధం,ఎన్నో కఠినమైన నిబంధనలు ఉన్నా ఆన్ లైన్ బెట్టింగ్ వేదికల గురించి ఎంతోమంది ప్రచారం చేస్తూనే ఉన్నారు. వీటి ప్రచారం కోసం సామాజిక మాధ్యమాల్లో మంచి ఫాలోయింగ్ ఉన్న వారిని ఎంచుకుంటున్నారు. మహాదేవ్, పరిమ్యాచ్, ఫెయిర్ ప్లే లాంటి 174 యాప్‌లు మన దేశంలో నిషేధం. అయినా వీటి ప్రకటనలు సామాజిక మాధ్యమాల్లో కనిపిస్తూనే ఉంటున్నాయి. ఇటువంటివి మొదట్లో లాభం వచ్చినట్టు చూపించడం, తర్వాత ఎక్కువ మొత్తంలో లాగేసుకుంటారు. దీని కోసం ఎంతోమంది అప్పులు చేస్తున్నారు. వీటి కోసం ఎంతోమంది యాప్స్‌లో అప్పులు కూడా తీసుకుంటున్నారు. తర్వాత ఆ అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కొద్ది రోజుల కిందట కేంద్ర ప్రభుత్వం బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేసే సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు తప్పవంటూ ఆదేశాలిచ్చింది. గత నెలలో ఏపీలోని విశాఖపట్టణానికి చెందిన లోకల్ బాయ్ నాని అనే పేరున్న యూట్యూబర్ పై బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేస్తున్నందుకు కేసు నమోదైంది. తాజాగా తెలంగాణకు చెందిన యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్ పైనా కేసు పెట్టారు.ఈ సంఘటనలు ఆన్లైన్ బెట్టింగ్ల ప్రమాదాలను స్పష్టంగా చూపిస్తున్నాయి. ఆర్థిక నష్టాలు మాత్రమే కాకుండా, కుటుంబాలపై మానసిక ఒత్తిడిని కూడా కలిగిస్తున్నాయి. కాబట్టి, యువత ఈ వ్యసనాలకు దూరంగా ఉండాలి. ప్రభుత్వం, కుటుంబాలు, సమాజం కలిసి ఈ సమస్యను ఎదుర్కోవాలి.ఎక్కువమంది నమ్మే సెలబ్రిటీలు నైతిక బాధ్యత పాటించి ఇటువంటి విషయాల్లో ప్రజలను తప్పుదోవ పట్టించకూడదు.వ్యాపార ప్రయోజనాల కోసం కొందరు ఇన్ ఫ్లూయన్సర్లు,సెలబ్రిటీల స్వార్థమే యువతలో ఎక్కువ శాతం వీటిల్లో నష్టపోవడానికి కారణం. నిషేధితమైన ఈ బెట్టింగ్ యాప్స్ ఇంతకాలం ఇంతమందిని ఆకర్షించడానికి కారణం వాటికి కలిసొచ్చిన సెలబ్రిటీ ఫ్యాక్టర్. ఇంత ప్రమాదం జరిగిపోయాక, తప్పు చేసామని సోషల్ మీడియా ముందు ఒప్పుకున్నా ఏం లాభం? ఇప్పుడు పోలీస్ వ్యవస్థ కూడా దీని మీద కఠినంగా వ్యవహరించడం అభినందనీయం. ఇదే జోరు కొనసాగితే వీటికి చెక్ త్వరలోనే పడొచ్చు.

# పేర్ల మార్పు దేనికి సంకేతం




- అదనపు ప్రయోజనాలు చేకూరుతాయా? అన్నది అనుమానమే
- అమరజీవి పొట్టి శ్రీరాములు వైశ్యుల ప్రతినిధి గా చూడటం సరికాదు
- జాతిపిత పేరు తీసి రోశయ్య గారి పేరు పెట్టడం సముచితం కాదు
- ప్రకృతి వైద్యశాల ప్రారంభించి యాభై ఏళ్ళు గడుస్తున్నా ఎక్కడి గొంగళి అక్కడే
- పౌర సమాజమే ధ్యేయం గా పనిచేస్తున్న ప్రభుత్వం లో పేర్లమార్పు సమంజసమా

డా. యం. అఖిల మిత్ర, ప్రకృతి వైద్యులు
9989988912

నిన్న తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు శాసనసభలో మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు అలాగే 55 సంవత్సరాల కిందట బల్కంపేట లో ఉన్న గాంధీ ప్రకృతి వైద్యశాలకు మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య పేరు పెట్టడానికి శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు. వైశ్యులకు ప్రాధాన్యం తగ్గకుండా కొత్తగా చర్లపల్లిలో నిర్మించిన రైల్వే టెర్మినల్ కు కేంద్ర సహకారంతో అమరజీవి పొట్టి శ్రీరాములు టెర్మినల్ గా నామకరణం చేయాలని ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వానికి పంపుతున్నట్టు ప్రకటించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వైశ్యుల ప్రతినిధి కాదు ఆయనను కులం గాటికి కట్టకూడదు, అయన విశ్వమానవుడు. ప్రకృతి వైద్యం అంటే గాంధీ అని గాంధీ అంటే ప్రకృతి వైద్యం అనే భావన అందరి మదిలో ఉంది. నాణేనికి బొమ్మ బొరుసు ఉన్నట్లు గాంధీ ప్రకృతి వైద్యం రెండు విడదీయరానిది. ఒక సంస్థ ప్రపంచ వ్యాపితంగా వర్ధిల్లాలి అనుకుంటే దానికి ప్రేరణ ఇచ్చిన వ్యక్తి పేరు పెడితే బాగుంటుంది. గాంధీ పేరు విశ్వవ్యాపితం, జాతిపిత పేరు తీసి రోశయ్య గారి పేరు పెట్టడం సముచితం కాదు. యాభై ఐదు సంవత్సరాల కిందట ఏర్పాటు చేసిన గాంధీ నేచర్ క్యూర్ హాస్పిటల్, కళాశాల ఏమాత్రం పురోగతి లేకుండా ఉంది. అప్పుడు మొదలుపెట్టిన బివైఎన్ఎస్ కోర్సు తప్ప కొత్తగా డిప్లొమా, పీజీ కోర్సులు లేవు. భారతదేశంలో పురాతన వైద్య కళాశాల పాలకుల నిర్లక్ష్యంతో ఎదుగూ బొదుగూ లేకుండా పోయింది. ఎప్పుడు పేషంట్స్ తాకిడితో రద్దీగా ఉంటుంది, అరకొర డాక్టర్లు స్కిల్ ఉన్న ట్రీట్మెంట్ అటెండర్లు, పర్యవేక్షకులు లేకుండా కేవలం ఔట్ సోర్సింగ్ స్టాఫ్ తో కాలం గడుపుతున్నారు. తొంభై శాతం డాక్టర్లు, సహాయ సిబ్బంది పదవీ విరమణ చేయడంతో భారంగా నెట్టుకొస్తున్నారు. ప్రభుత్వ గాంధీ నేచర్ క్యూర్ కళాశాలలో పోస్ట్రాడ్యుయేట్ కోర్సులను చేర్చడానికి, పరిశోధన సంస్థను ఏర్పాటు చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా స్థాయిలో నేచురోపతి ఆసుపత్రుల స్థాపన కోసం ప్రభుత్వం చొరవ చూపాలి. సహజ పద్ధతుల ద్వారా వారి శ్రేయస్సుపై నియంత్రణను తిరిగి పొందేందుకు వ్యక్తులను శక్తివంతం చేయడంపై దృష్టి సారించిన ప్రకృతి వైద్యం, సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ విధంగా గణనీయమైన దృష్టిని ఆకర్షించింది. వ్యక్తిగతీకరించిన సంరక్షణ పై దాని ప్రాధాన్యత అలాగే ఆరోగ్య సమస్యల మూల కారణాలు పరిష్కరించడం సంప్రదాయ వైద్యానికి ప్రత్యామ్నాయాలను కోరుకునే వారికి ప్రకృతి వైద్యం వరప్రదాయిని. ప్రకృతి వైద్యం ఆసక్తి పెరుగుతున్నప్పటికీ, తెలంగాణ రాష్ట్రంలో అందుబాటులో ఉన్న అలాగే విశ్వసనీయమైన ప్రకృతి వైద్య ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల కొరత గుర్తించదగిన గా ఉంది. హైదరాబాద్లోని గవర్నమెంట్ గాంధీ నేచర్ క్యూర్ కాలేజీ భారతదేశంలోనే పురాతన సంస్థగా నిలుస్తోంది. ప్రకృతి వైద్యశాల ప్రారంభించి యాభై ఏళ్ళు గడుస్తున్నా ఇంకా పోస్ట్ గ్రాడుయేట్ కోర్సులు, రీసర్చ్ సెంటర్ గా అభివృద్ధి చెందలేదు. సత్వరమే పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సు , పరిశోధన విభాగం ఏర్పాటు చేసి దానికి కాంగ్రెస్ వాది మాజీ ముఖ్యమంత్రి రోశయ్య గారి పేరు పెడితే సమంజసంగా ఉంటుంది. గతంలో కళాశాలను అప్ గ్రేడ్ చేసి ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర రాజ నరసింహ ప్రకటించారు. అందుకు అనుగుణంగా సత్వరమే యోగ ప్రాణాయామ కన్వెన్షన్ సెంటర్, బయోడైవర్సిటీ పార్క్, జీవన శైలి కేంద్రం ఏర్పాటు చేసి అందులో రోశయ్య గారి విగ్రహం ఏర్పాటు చేస్తే సబబుగా ఉంటుంది. జాతిపిత పేరు తొలగిస్తే మనల్ని మనం దిగజార్చుకున్నట్లు అవుతుంది. అలాగే ఎన్నో ఏళ్లుగా వస్తున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు అలాగే ఉంచి కొత్తగా నిర్మిస్తున్న టెర్మినల్ కు సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెడితే సమంజసంగా ఉంటుంది. మెరుగైన పౌర సమాజమే ధ్యేయం గా పనిచేస్తున్న, విజ్ఞత గల ప్రభుత్వం మంచి సంప్రదాయాలకు తెరతీస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు. సత్వరమే సంస్థల విశ్వవిద్యాలయాల పేర్ల మార్పు ఉపసంహరించుకొని పీజీ, పరిశోధన కేంద్రానికి ఏర్పాటు చేసి ఈ విద్యా సంవత్సరంలో రోశయ్య గారి పేరు విగ్రహం ఏర్పాటు చేయాలి.

## శారదాపీఠం భూములు సరే !

### మిగిలిన దొంగబాబాల భూముల ఆక్రమణ సంగతేమిటి ??

శారదా పీఠం స్వరూపానంద ఆక్రమణ భూములను స్వాధీనం చేసుకోవటంలో ప్రభుత్వం చాలా స్పీడుగాముందుకుపోతుంది.గతప్రభుత్వం అక్రమంగా నిభంధనలకు విరుద్ధంగా, కోట్లాదిరూపాయలవిలువగలిగిన భూములను అతి తక్కువరేటుకు ఇచ్చిన జివోలను రద్దుచెయ్యటము , ఆశ్రమముచుట్టు స్వరూపనంద ఆక్రమించిన భూముల గుట్టురట్టు చేయటము అభినందనీయమే ! అయితే రాష్ట్రంలో ఇంకా చాలమంది దొంగబాబాలు ప్రభుత్వభూములు ఆక్రమించి ఆశ్రమాలపేరుతో మోసంచేస్తున్నారు .వాటిసంగతియేమిటి ?తిరపతి జిల్లా బిఎన్ కండ్రిక మండలంలో కల్కి అనే దొంగబాబా అంజూర్ ఫారెస్టు లోని సర్వేనంబరు 295 లో 21 ఎకరాలు ఆక్రమించి విదేశీయులతో భజనలు చేయిస్తున్నాడు. పక్కనె ఎర్రచందనం అడవిఉంది. దానికిరక్షణలేదు.నెల్లూరుజిల్లా గుడ్లూరుమండలంలో రామదూత అనే దొంగస్వామి చెరువు పోరంబోకు , అటవీభూమి ఆక్రమించి ఆశ్రమంపేరుతో మోసంచేస్తూన్నాడు .ప్రిన్సిపల్ సెక్రటరి స్వాధీనంచేసుకొవాలని అదేశం ఇచ్చినా అదికారులు పట్టించుకొలేదు.తిరపతి జిల్లా నాయుడుపేటదగ్గర వాసమ్మ అని ఒకబాబా అటవీభూమి , రెవిన్యూ భూములు ఆక్రమించి రకకలుగా మోసంచేస్తూన్నాడు .ఈబాబాను పదేళ్లక్రితం హెూమోసెక్స్ కేసులో అరెస్టు చేసినా , ఇంకా బాబాగా కొనసాగుతున్నాడు. అన్నదానాలపేరుతో సానుభూతి పొందుతున్నాడు. అమెరికానుండి డాలర్లు వస్తున్నాయి. విచారించాలి.కడప జిల్లాలో కాశీ నాయన అశ్రమం అటవీభూమిలొ ఉంది .అది మొన్న పడగొట్టడం జరిగింది .అభినందనీయం. అయితే అక్కడేమరలా నిర్మిస్తామని దేవదాయశాఖామంత్రి అనం వారు చెప్పడం అటవి నిబందనలకు విరుద్దం. ఇలాంటివి సొంతస్థలాలో నిర్మించుకోవాలి. నెల్లూరి జిల్లా గుడ్లూరుమండలం రావూరు లో బండ్లమ్మ అనే ఒకామె రాజమాత పేరుతొ ప్రభుత్వభూమి , స్మశానం భూమి ఆక్రమించి అశ్రమంపేరుతో మోసంచేస్తుంది. ఈఆశ్రమం వద్ద గతంలో చాలా అనుమానాస్పద మరణాలు జరిగాయి. విచారించాలి.ఇంకా రాష్ట్రంలో ఇలాంటివి చాలాఉన్నాయి.విచారించి వాటిగుట్టురట్టు చేసి , ఆక్రమణ భూములను స్వాధీనంచేసుకోవాలి.

నార్నెవెంకటసుబ్బయ్య 9290617819

# కొన్ని రాష్ట్రాలకు కొరుకుడు పడని పునర్విభజన

ఒక దేశానికి సంబంధించిన పాలనా పరమ్కెన, అంతర్గతమ్కెన నిర్ణయాల్కెనప్పటికీ, అది ప్రపంచంలోని కొన్ని దేశాలపైనా, స్వదేశంపైన, స్వదేశంలోని రాష్ట్రాలపైనా పడే ప్రభావాన్ని పాలకులు గుర్తించాలి. స్వాతంత్ర్యం తర్వాత దేశంలో పునర్విభజన జరిగిన సమయంలో గుత్తాధిపత్యాన్ని చలాయిస్తున్న కొన్ని సంస్థానాలు విలీనం కావడం, అన్నీ ఒకే గొడుగు కిందకు రావడం జరిగినా కాశ్మీర్ ప్రస్తావనకు వచ్చినపుడు మాత్రం ఏవో రాజకీయాలు చోటు చేసుకున్నాయనే విమర్శలు కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఎదురొన్నారు.

ఇక అమెరికాలో ట్రంప్ అధికారంలోకి వచ్చిన క్రితం సారికానీ ఈ సారి కానీ వలసదారులంటూ తమ దేశంలో ఉన్న వారు అక్రమంగా ఉద్యోగం పేరుతో నివసిస్తున్నారంటూ కఠినమ్కెన నిర్ణయాలు తీసుకుని లక్షలాది మంది అక్కడ నివసిస్తున్న వారిని దేశం నుండి వారి స్వదేశాలకు గెంటేశారు. ఇక రిటన్ సుంకాలంటూ, ప్రత్యేక ప్రతి సుంకాలంటూ, ఆంక్షలంటూ తమకు అనుకూలంగా లేని దేశాలపై ఏదో వివక్ష కారణంగా నిలకడలేని విదేశాంగ విధానంతో అగ్రరాజ్యం అలుసై పోతున్నది. చాలా దేశాలు కూడా మతపరమ్కెన విధానలను తలకెత్తుకుని తమ దేశంలోని పాలనను పట్టించుకోరు.

ఇక మన దేశంలో ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ నియోజకవర్గాలు 543 పెరిగిన జనాభా ప్రతిపదికన డీలిమిటేషన్ జరుగుతుందను కుంటున్న సమయంలో ఈ పునర్విభజన పేరు వింటే జనాభా ప్రాతిపదికలో తక్కువగా ఉన్న రాష్ట్రాలు భయపడుతున్నాయి. రాష్ట్రాల్లో కొలువుంటున్న పార్టీలు తమ అధికార ప్రాభవం కోసం అసెంబ్లీ నియోజకవర్గాలు పెరగాలని కోరుకుంటున్నాయి.

ఒక రకంగా జిల్లాలను విభజిస్తూ పెంచుతున్న కారణం కూడా అదే కావచ్చు. కానీ జనన మరణ లెక్కలు చాలాచోట్ల పారదర్శకంగా లేవని ఎన్నికల సమయంలో తమకు అనుకూలంగా లేని ఓటర్ కార్డులనే తొలగిస్తున్నారని కొన్ని పార్టీలు మొత్తుకుంటాయి. ఓటర్ లిస్టో చేరని పేర్లు, చేరిన వంథాతంలో చాలాచోట్ల డెభ్కె శాతమే పోలవుతున్న ఓట్లు, వేసిన ఓట్లన్నీ అవకతవకలు జరిగి ఇ.వి.ఎంలు మింగేశాయనే వివాదాలు,

సుమారు 98 కోట్లగా ఉన్న ఓటర్లలో 70 కోట్ల లోపే ఓటేస్తున్న పరిస్థితిని చక్కదిద్దకుండా గెలుపుకు అనేక మార్గాలు వెతుకుతున్న పార్టీలు, సహేతుకమ్కెన సమాధానాలు చెప్పలేని ఎన్నికల కమీషన్లు, ఇన్ని విఫల వ్యవస్థల మధ్య పునర్విభజన వల్ల జరిగేది మేలో కీడో తెలియదు. మొత్తం 543 పార్లమెంట్ స్థానాలను అలాగే వుంచి జనాభా లెక్కప్రకారం చేస్తే కొన్ని రాష్ట్రాల్లో ఉన్న సీట్లు కోల్పోయి మరి కొన్ని రాష్ట్రాలో పెరుగుతాయి. అలా కాకుండా పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఉన్న అసెంబ్లీలను జనాభా లెక్కన పెంచితే కొన్ని రాష్ట్రాల్లో ఉన్న సీట్లుకోల్పోక రాష్ట్రాలో నియోజకవర్గాల మార్పులతోపాటు కొన్ని రాష్ట్రాలో బాగా ఎక్కువ సీట్లు పెరుగాతాయి.

ఇది కేంద్రంలో ఉన్న పాలక పార్టీ రాజకీయ ఎజెండాగా కొంతమంది ప్రతిపక్షాల నాయకులకు అనుమానం. కేంద్ర హెూం మంత్రి అమిత్షాగారు దీనిపై కొంత వివరణ ఇచ్చినా ఏ పద్ధతి ప్రకారం ఈ ప్రకియ జరుగుతుందో ఖచ్చితమ్కెన వివరణ లేదు. దీని ప్రభావమే రాష్ట్రాల శాసన మండలిపైన, రాజ్య సభపైన కూడా ఉంటుంది.

ఒకప్పుడు భాషా ప్రాతిపదికన ఏర్పడ్డ రాష్ట్రాలు అధికారాలు మారడం, ప్రాతీయ పార్టీలు కేంద్రంలోను, జాతీయ పార్టీలు రాష్ట్రాల్లోను భాగస్వామ్యంగా కొనసాగడం మొదలయ్యాక హద్దులు చెరిగి 'కేంద్రం మిథ్య' అన్న వారంతా 'సయోధ్య, సహకారం మా మధ్య' అన్ని అధికారం అనుభవిస్తూ వారి ఉనికికి ప్రమాదం వచ్చినపడు మాత్రం అన్ని రాష్ట్రాలు, ఈ సమస్యలకు సబంధం లేని ప్రజలు ఉద్యమించాలని కోరుకుంటారు. 1971 జనాభా లెక్కల ప్రకారం 2026 వరకు రాజ్యాంగ సవరణ లిమిట్ ఉన్నా తర్వాత జరిగిన జనాభా జనన మరణ లెక్కలు యాక్యురస్గా వస్తే ఇది సాధ్యపడుతుంది. కానీ కేంద్ర ప్రతిపాదన ఒక్కటే సరిపోదు రాష్ట్రాల స్థానిక పరిస్థితులును బట్టి, జనాభా తక్కువగా ఉన్నా ఆ రాష్ట్ర భౌగోళిక స్వరూపాన్ని బట్టి అసెంబ్లీ నియోజకవర్గాలను బట్టి పార్లమెంటు సీట్లు పొందేందుకు రాజ్యాంగం ప్రకారం చిన్న రాష్ట్రాలకు హక్కు ఉన్నది. రాజ్యాంగ సవరణ జరుగుతున్న సందర్భాల్లో ఇప్పటివరకు దక్షిణాది రాష్ట్రాలకు కీలక పాత్ర వుంది. డీలిమిటేషన్ తర్వాత అది కోల్పోతే ఉత్తరాది రాష్ట్రాల గుత్తాధిపత్యంతో నష్టపోయే ప్రమాదం కూడా ఉంది. దేశమంతా ఒకే విధానం కొనసాగాలనేది కొన్ని పార్టీల వాదన. ఏది ఏమ్కెనా చాలా రాష్ట్రాలు వ్యతిరికేస్తున్న సందర్భంలో ఈ విషయంపై చట్ట సభల్లో కూలంకషమ్కెన చర్చిజరిగి ఒక ఏకాభిప్రాయానికి వచ్చాక నిర్ణయాలు తీసుకుంటే మంచిదనేది జనాభిప్రాయం

. -జోస్యుల వేణుగోపాల్,
9440436806

# బిజినెస్

## టాటా ప్లే ఫ్యాన్ కోడ్ స్పోర్ట్స్ ఫ్యాన్ కోడ్

ఫ్యాన్‌కోడ్ ఆధారితమైన ఫ్యాన్‌కోడ్ స్పోర్ట్స్ ప్లాట్ ఫామ్ సర్వీస్, టీవీ వీక్షకులకు అన్ని F1 యాక్షన్‌ను అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా జరిగే కారబావో కప్, కోపా డెల్ రే, వీటవ క్రికెట్ యాక్షన్ వంటి మార్క్యూ ప్రాపర్టీలు ఈ సర్వీస్‌లో ప్రసారం చేస్తారు. ఫ్యాన్‌కోడ్ ప్రీమియం స్పోర్టింగ్ కంటెంట్ను టాటా ప్లేలోని అన్ని ప్లాట్ ఫామ్ లపై పొందవచ్చు: ప్లాట్‌ఫామ్ సర్వీస్లు టీవీ ద్వారా టాటా ప్లే ఫ్యాన్‌కోడ్ స్పోర్ట్స్ మరియు టాటా ప్లే మొబైల్ యాప్లో అందుబాటులో ఉంటుంది. టాటా ప్లే తన డైరెక్ట్-టు-హోమ్, స్ట్రీమింగ్ సబ్ స్క్రైబర్ లకు యాక్షన్-ప్యాక్ట్ స్పోర్ట్స్ కవరేజీని అందించేందుకు ఫ్యాన్‌కోడ్తో భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడంతో భారతీయ క్రీడాభిమానులు అద్భుతమైన అనుభవాన్ని పొందనున్నారు. ఈ భాగస్వామ్యంతో, ఫార్ములా 1తో సహ క్రికెట్, ఫుట్బాల్, కబడ్డీ, గోల్ఫ్, మోటార్‌స్పోర్ట్స్ తదితర క్రీడల్లో డ్రామా, ఉత్సాహాన్ని భారత అభిమానులు (ఫ్రంట్-రో లో) వీక్షించే అనుభవాన్ని పొందుతారని ఆశించవచ్చు. టాటా ప్లే, ఫ్యాన్ కోడ్ భాగస్వామ్యం వీక్షకులకు విస్తృత శ్రేణి క్రీడా వినోద కంటెంట్ను అందుబాటులోకి తీసుకువస్తుంది. కొత్తగా అందు బాటులోకి వస్తున్న స్పోర్ట్ ఫామ్ సర్వీస్, టాటా ప్లే ఫ్యాన్ కోడ్ స్పోర్ట్స్, 88 పైగా ప్రధాన క్రీడలను, వంటి ప్రధాన టోర్నమెంట్లు నెలవారీగా 100+ గంటలకు పైగా లైవ్ స్పోర్ట్స్‌ను ప్రసారం చేసేందుకు సిద్ధంగా ఉంది.




ఏప్రిల్ 2025 నుండి

## హ్యుందాయ్ మోటార్ ఇండియా ధరల పెంపు



గురుగ్రామ్, మార్చి 19, 2025: హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ధరలను 3% వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది, ఇది ఏప్రిల్ 2025 నుండి అమలులోకి వస్తుంది. పెరుగుతున్న ఇన్‌పుట్ ధర, పెరిగిన వస్తువుల ధరలు మరియు అధిక కార్యాచరణ ఖర్చులు, ఇతర కారణాల వల్ల కంపెనీ ధరలను పెంచినట్లు ప్రకటించింది. వేరియంట్లు మరియు మోడల్‌ల ఆధారంగా ధరల పెరుగుదల పరిమాణం మారుతూ ఉంటుంది.

హెచ్ఎంఐఎల్‌లోని హోల్ టైమ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ,"హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్లో, మా కస్టమర్లపై తక్కువ ప్రభావాన్ని చూపేలా మేము కృషి చేస్తున్నాము, అయితే, ఈ ఖర్చులో కొంత భాగాన్ని సర్దుబాటు చేయడం మాకు చాలా అవసరం మా విలువైన కస్టమర్‌లపై భవిష్యత్తులో ఎలాంటి ప్రభావాన్ని చూపకుండా చూస్తామన్నారు.

## హ్యాట్రిక్ లాభాల్లో సూచీలు.. 22,900 ఎగువన నిఫ్టీ

### సెన్సెక్స్ 147, నిఫ్టీ 73 పాయింట్లు చొప్పున లాభం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడోరోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా.. కనిష్ఠం వద్ద దేశీయంగా కొనుగోళ్ల మద్దతు సూచీలను నడిపించింది. ముఖ్యంగా ఫైనాన్షియల్ స్టాక్స్, అధిక వెయిటేజీ ఉన్న స్టాక్స్‌లో కొనుగోళ్లు కలిసొచ్చాయి. ఐటీ, ఎఫ్ఎంసీజీ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇవి మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లూ లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ స్మాల్ క్యాప్, నిఫ్టీ మిడ్క్యాప్ సూచీలూ 2 శాతం మేర రాణించాయి. సెన్సెక్స్ 75,473.17పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,301.26) లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 75,568.38 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 147.79 పాయింట్ల లాభంతో 75,449.05 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 73.30 పాయింట్లు లాభపడి 22,907.05 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.44గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, జొమాటో, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్,ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు రాణించాయి. టెక్ మహీంద్రా, టీసీఎస్, ఐటీసీ, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 70 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు 3037 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.


## మహిళా పారిశ్రామికవేత్తల కోసం మహీంద్రా హన్నార్ ప్రాజెక్ట్



ముంబై : భారతదేశపు నెం.1 వాణిజ్య ఈవీ తయారీదారు మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ లిమిటెడ్, మొబిలిటీ రంగంలో మహిళలకు సాధికారత కల్పించడంలో భాగంగా మహీంద్రా మహిళా పారిశ్రామికవేత్తలు హన్నార్ చొరవను జూలై 2024 లో ప్రారంభించింది. ఈ చొరవలో భాగంగా, శిక్షణ పొందిన మహిళా లబ్ధిదారులకు వారి మూడు మరియు నాలుగు-చక్రాల లైసెన్సును పొందడంలో మద్దతునిచ్చింది. 3 వీలర్, 4 వీలర్ డ్రైవింగ్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ మరియు ఈవీ రిపేర్ & మెయింటెనెన్స్ వంటి మూడు కోర్సులలో 245 మంది మహిళలు నైపుణ్యం సాధించారు. ఈ మార్గదర్శక కార్యక్రమం 52 మంది మహిళలకు మూడు మరియు నాలుగు చక్రాల వాహనాలను నడపడానికి శిక్షణనిచ్చింది, వారికి స్థిరమైన జీవనోపాధిని నిర్మించడానికి మరియు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడానికి నైపుణ్యాలు మరియు వనరులను సమకూర్చింది. లైసెన్సింగ్ ప్రక్రియను సులభతరం చేసింది మరియు ఆర్థిక సంస్థల సహకారంతో, ఈ మహిళలకు సహాయం చేయడానికి రుణ అవకాశాలను పొడిగించింది.

మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ ఎండి సిఈఓ సుమన్ మిశ్రా మాట్లాడుతూ, మహీంద్రా మహిళా వ్యాపారవేత్తలు హన్నార్ చొరవ అనేది చలనశీలత మరియు జీవనోపాధికి సమానమైన ప్రాప్యతను సృష్టించేందుకు మా నిబద్ధత. స్కిల్ డెవలప్మెంట్ మరియు ఎంటర్ప్రెన్యూర్షిప్ ద్వారా మహిళలకు సాధికారత కల్పించడం ద్వారా, మేము మరింత సమగ్రమైన మరియు స్థిరమైన భవిష్యత్తును ప్రోత్సహిస్తున్నామనిపేర్కొన్నారు.

## అమేజాన్ ఫ్యాషన్‌లో నెక్స్ట్ జెన్ స్టోర్, టి




బెంగళూరు మార్చి 2025: అమేజాన్ ఫ్యాషన్ తమ నెక్స్ట్ జెన్ స్టోర్, టి దేశంలో అభివృద్ధి చెందుతున్న ఫ్యాషన్ వినియోగాన్ని ప్రదర్శించే మొదటి ప్రత్యేకమైన డిజిటల్ ఫ్యాషన్‌గా 2023లో ప్రారంభించింది నెక్స్ట్ జెన్ స్టోర్, టి తమ వ్యూహాత్మకమైన అంతర్జాతీయ పోకడలను స్థానిక శైలులలతో కలపడం ద్వారా యువత కేంద్రీయమైన ఫ్యాషన్ కోసం విజయవంతంగా మార్కెట్ అంతరాన్ని తగ్గించింది. 2 మిలియన్‌కు పైగా ఉత్పత్తులతో 340+ దేశీయ మరియు అంతర్జాతీయ బ్రాండ్స్ యొక్క విస్తృతమైన పోర్ట్ ఫోలియోను ప్రదర్శిస్తూ, వ్యక్తం చేయడం మరియు అందుబాటులో ఉండటాన్ని కోరుకునే డిజిటల్లీ-నేటివ్ ఫ్యాషన్ వినియోగదారుల కోసం ఆన్‌లైన్ స్టోర్ తనను నిర్వచనాత్మకమైన గమ్యస్థానంగా స్థాపించింది. "మా నెక్స్ట్ జెన్ స్టోర్ గణనీయమైన వృద్ధి భారతదేశపు ఫ్యాషన్ వ్యవస్థలో ప్రాథమికమైన మార్పును సూచిస్తోంది," అని సిద్ధార్థ భగత్, అమేజాన్ ఫ్యాషన్ అండ్ బ్యూటీ ఇండియా యొక్క డైరెక్టర్ అన్నారు. "కొత్త ఫ్యాషన్ మార్పు తలెత్తడం మనం చూస్తున్నాం, దీనిలో భారతదేశంలోని విలక్షణమైన భూప్రాంతం అంతటి నుండి జెన్ జెడ్ వినియోగదారులు స్టైల్ ద్వారా స్వీయ-వ్యక్తీకరణను అనుసరిస్తున్నారు. ఛండీఘర్, జైపూర్, సూరత్ వంటి టియర్-టు పట్టణాలలో T నెక్స్ట్ జెన్ స్టోర్, విజయం సాధించడం ప్రధానంగా డిజిటల్ ప్లాట్‌ఫాంలు ఫ్యాషన్ యాక్సెసబిలిటీని ఏ విధంగా పునర్నిర్మిస్తున్నాయి, ట్రెండ్-ఫార్వర్డ్ ఎంపికలు మెట్రోపాలిటన్ సరిహద్దులను దాటి చేరుకోవడానికి ఎలా అనుమతినిస్తున్నాయో తెలియచేస్తుంది." అని అన్నారు.

## హైదరాబాద్‌లో నొబెరో ఆఫ్‌లైన్ బ్రాండ్ అవుట్‌లెట్



బ్రాండ్ నొబెరో హైదరాబాద్ శరత్ సిటీ మాల్‌లో తమ మొట్టమొదటి ఎక్స్క్లూజివ్ బ్రాండ్ అవుట్‌లెట్‌ను ప్రారంభించింది. నొబెరో ప్రారంభించిన మొట్ట మొదటి ఎక్స్‌క్లూజివ్ బ్రాండ్ అవుట్‌లెట్, బ్రాండ్ ఉత్తమ కలెక్షన్ను ప్రదర్శించేందుకు కేంద్రంగా మారనుంది. అదే సమయంలో, ఈ కేంద్రం వ్యూహాత్మకంగా తయారు చేసే ఉత్తేజకరమైన కొత్త ఉత్పత్తులు, కేటగిరీ లాంచ్ లకు సరైన వేదికను అందిస్తుంది. మొదటి స్టోర్ ను ప్రారంభించిన నొబెరో 2026 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశవ్యాప్తంగా 25 స్టోర్‌లను ప్రారంభించాలన్న లక్ష్యంతో తన ప్రతిష్టాత్మక ఆఫ్ లైన్ ప్రయాణాన్ని ప్రారంభిస్తోంది. బ్రాండ్స్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు ప్రశాంత్ ఆలూరు మాట్లాగడుతూ. అన్ని బ్రాండ్‌లు డి2సి, ఎక్స్క్లూజివ్ బ్రాండ్ అవుట్‌లెట్‌లు, ప్రముఖ ఇ-కామర్స్ మార్కెట్ ప్లేస్ లలో ఉన్నతమైన షాపింగ్ అనుభవాన్ని అదించాలన్న ఆఫ్‌లైన్ క్లబ్‌లో సరికొత్తగా చేరుతోంది! గత కొన్ని త్రైమాసికాల్లో వేగవంతమైన వృద్ధితో అన్ని బ్రాండ్లకు ఓమ్ని-ఛానల్ ఉనికిని అందించేలా 30 స్టోర్లను మేము ప్రారంభించాము. అదే విధంగా 2026 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 125oo స్టోర్లకు ఈ సంఖ్యను పెంచుకునేందుకు మేము దూకుడుతో విస్తరణ వేగాన్ని కొనసాగిస్తాము" అని వివరించారు.

## తిరుపతిలో స్టోర్‌ను ప్రారంభించిన రివర్



తిరుపతి : బెంగళూరుకు చెందిన ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీ సంస్థ రివర్, తిరుపతిలో తమ స్టోర్ను ప్రారంభించింది. రివర్ స్టోర్ కస్టమర్లకు ఇండీ, యాక్సెసరీలు మరియు మర్చండైజ్‌తో సహా అన్ని రివర్ ఉత్పత్తుల శ్రేణిని ప్రత్యక్షంగా చూసే అవకాశం అందిస్తుంది. దాదాపు 829 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న రివర్ స్టోర్ రేణిగుంట రోడ్డులో సాస్త ఆటోమోటివ్ భాగస్వామ్యంతో ప్రారంభించబడింది. తిరుపతిలోని ఈ స్టోర్ ఉత్సాహపూరిత మైన వాతావరణాన్ని కలిగి ఉంది. నదీ ప్రవాహాన్ని గుర్తుకు తెచ్చే 'ఫ్లో లైన్లు'తో బ్రాండ్ యొక్క సౌందర్యాన్ని ప్రదర్శించడానికి వైవిధ్యంగా రూపొందించబడింది. స్టోర్ యొక్క సౌందర్యం లో ప్రధాన ఆకర్షణగా ఇండీ నిలుస్తుంది. మన రోజువారీ జీవితంలో ఇండీ ఎలా మిళితం అవుతుందో వర్ణిస్తూ అత్యంత జాగ్రత్తగా రూపొందించిన ప్రాంగణం ఇది. ఈ కథనం నది యొక్క తత్వానికి అనుగుణంగా ఉంటుంది, ప్రజలను వారు ఎక్కడ నుండి వచ్చారో మరియు వారు ఉండాలనుకుంటున్నారో అక్కడికి తీసుకువెళుతుంది. గత ఏడాది డిసెంబర్‌లో విశాఖపట్నంలో స్టోర్ను ప్రారంభించడంతో రివర్ ఆంధ్రప్రదేశ్ లోకి ప్రవేశించింది. ఈ కంపెనీ ప్రస్తుతం బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, హుబ్లీ, విశాఖపట్నం, కొచ్చి, కోయంబత్తూరు మరియు మైసూరులో 13 అవుట్ లెట్‌లను నిర్వహిస్తోంది. రాబోయే కొద్ది వారాల్లో రివర్ తమ కార్యకలాపాలను త్రివేండ్రం, వెల్లూరు, తిరుపూర్, బెల్గాం మరియు పూణేలకు విస్తరించనుంది. మార్చి 2025 చివరి నాటికి, భారతదేశం అంతటా 25 స్టోర్లను తెరవాలని రివర్ ప్రణాళిక సిద్ధం చేసింది. ఇండీ ధర రూ1,42,999 (ఎక్స్-షోరూమ్, తిరుపతి). కస్టమర్‌లు టెస్ట్‌రైడ్‌ల కోసం స్టోర్ని సందర్శించవచ్చు, మర్చండైజ్‌ను బ్రౌజ్ చేయవచ్చు లేదా ఇండీని బుక్ చేసుకోవచ్చు. వారు www.rideriver.comలో టెస్ట్ రైడ్లను బుక్ చేసుకోవచ్చు లేదా ఆన్లైన్లో కొనుగోళ్లు చేయవచ్చు.

## ఏక్యూఐ మానిటరింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్

STONE CRAFT GROUP

హైదరాబాద్ : బయోఫిలిక్, పర్యావరణ అనుకూల రియల్ ఎస్టేట్‌లో మార్గదర్శక సంస్థ అయిన స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్, ఉడ్స్ శంషాబాద్ వద్ద తమ విప్లవాత్మకమైన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ మానిటరింగ్ స్టేషన్‌ను ప్రారంభించింది. ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణ పట్ల కంపెనీ యొక్క స్థిరమైన నిబద్ధతను, పర్యావరణ స్పృహతో కూడిన ప్రాంగణాలను సృష్టించాలనే దాని లక్ష్యాన్ని నొక్కి చెబుతుంది. ఈ కార్యక్రమంలో స్లోవేనియా రిపబ్లిక్ రాయబారి మాటేజా వోడెబ్ ఘోష్, స్లోవేనియా రిపబ్లిక్ ఆర్థిక సలహాదారు శ్రీమతి టీ పిరిహ్, జీహెచ్ఎంసి అర్బన్ బయోడైవర్సిటీ వింగ్ అదనపు కమిషనర్ శ్రీమతి వివిఎల్ సుభద్రాదేవి (ఐఎఫ్ఎస్) మరియు భారత ప్రభుత్వ మాజీ అదనపు కార్యదర్శి అశోక్ పవాడియా సహ సుప్రసిద్ధ నిపుణులు మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్, సమాజ ప్రయోజనం కోసం గాలి నాణ్యతను పర్యవేక్షించడంలో స్టోన్‌క్రాఫ్ట్ గ్రూప్ యొక్క అంకితభావాన్ని వెల్లడించటమే కాకుండా పర్యావరణ స్థిరత్వం గురించి అవగాహన పెంచడానికి ఉత్ప్రేరకంగా కూడా నిలుస్తుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా రిబ్బన్ కటింగ్‌తో పాటుగా ప్రారంభోత్సవ ప్రతీకగా చెట్లను నాటడం, ప్రాజెక్ట్ యొక్క విస్తృత ప్రభావాలను చర్చించడానికి అనుసంధానిత మీడియా సమావేశం వంటి అర్థవంతమైన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో స్లోవేనియా రిపబ్లిక్ రాయబారి మతేజా వోడెబ్ ఘోష్ పర్యావరణ అనుకూల కార్యక్రమాల యొక్క ప్రపంచ ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, "ప్రభుత్వాలు, ఎన్జిఓలు, కార్పొరేట్లు లేదా వ్యాపారాలు, ఎవరైనా సరే, గాలి నాణ్యతను మెరుగుపరచడం, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడం కోసం సమిష్టిగా పనిచేయడం చాలా అవసరం కీర్తి చిలుకూరి నేతృత్వంలోని స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ వంటి రియల్ ఎస్టేట్ డెవలపర్‌లు టౌన్ ప్లానర్లు, ఆర్కిటెక్ట్‌లపై కీలక బాధ్యత ఉంది. పర్యావరణ పరంగా స్థిరమైన మరియు శుభ్రమైన గాలి, ప్రభావ వంతమైన లైటింగ్ వచ్చేలా వెంటిలేషన్ ఉన్న ప్రదేశాలను నిర్మించడంలో వారి పాత్ర చాలా కీలకం. పర్యావరణ అనుకూల భవనాలు స్వచ్ఛమైన నీటి వనరులను ఉపయోగించాలి. వాటర్ హార్వెస్టింగ్ మరియు రీసైక్లింగ్ ప్రయత్నాలను చేయాలి, పునరుత్పాదక శక్తిని ఉపయోగించు కోవాలి. ప్రపంచవ్యాప్తంగా, మనం ఇటువంటి వినూత్న ప్రాజెక్టులను ఇప్పుడు చూస్తున్నాము. మానిటరింగ్ స్టేషన్ వంటి ప్రభావవంతమైన ప్రాజెక్టులతో స్టోన్ క్రాఫ్ట్‌గ్రూప్ వంటి కంపెనీలు పర్యావరణ పరిరక్షణ సమర్థిస్తున్నట్లు చూడటం స్ఫూర్తిదాయకం. పర్యావరణసవాళ్లను ఎదుర్కోవడానికి అంతర్జాతీయ సహకారం చాలా ముఖ్యమైనది మరియు ఈ కార్యక్రమం ఇతరులు అనుసరించడానికి ఒకవెలుగు రేఖలా పనిచేస్తుందని ఆశిస్తున్నాను. ఈ ప్రయత్నాలను మనం వేడుక జరుపుకోవాలి" అని అన్నారు.

## ముంబైలో ముగిసిన 12వ జాగ్రన్ ఫిల్మ్ ఫెస్టివల్



ముంబై: 12వ ఎడిషన్ జాగ్రన్ ఫిల్మ్ ఫెస్టివల్ అద్భుతంగా ముగిసింది, ముంబై ఉత్సాహం, ప్రేరణ మరియు అనేక సినిమాహాళ్లతో సందడి చేసింది. ఆలోచింపజేసే ఉదయం సెషన్ల నుండి ఉత్తేజకరమైన అవార్డుల రాత్రి వరకు, చివరి రోజు ఒక అద్భుతం లాంటిది. అవార్డుల వేడుకతో పండుగ ప్రారంభమైనప్పుడు, అది కేవలం సినిమాలను జరుపుకోవడం గురించి మాత్రమే కాదు, ప్రజలను, కథలను మరియు సినిమా యొక్క అద్భుతమైన శక్తిని జరుపుకోవడం గురించి కూడా అని నొక్కివక్కాణిస్తోంది.

చివరి రోజు అట్టహాసంగా ప్రారంభమైంది! మొదటి సెషన్ ప్రారంభమైన క్షణం నుండి, హాజరైన వారికి శక్తివంతమైన స్పీకర్లు మరియు చర్చలు విందు ఇచ్చాయి. పంకజ్ కపూర్ ప్రత్యేక సెషన్లో పాల్గొని, తన అద్భుతమైన కెరీర్ నుండి అంతర్దృష్టులను పంచుకుంటూ, భారతీయ సినిమా పరిణామంపై ప్రతిబింబిస్తూ సెషన్ ప్రారంభమైంది. సీమా పహ్వా, దేవ్ ఫౌజ్ దార్ మరియు జయంత్ దేశ్ ముఖ్ వంటి గౌరవనీయ వ్యక్తులు థియేటర్ మరియు సినిమా మధ్య డైనమిక్ సంబంధాన్ని చర్చించారు, చలనచిత్ర నిర్మాణంపై నాటక పద్ధతుల ప్రభావాన్ని హైలైట్ చేశారు మరియు ఆస్కార్ అవార్డు గ్రహీత సౌండ్ డిజైనర్ రెసుల్ పూకుట్టి సౌండ్ డిజైన్ యొక్క చిక్కులు మరియు కథ చెప్పడంలో దాని కీలకపాత్రపై చర్చకు వారిని ప్రేరేపించిన దాని గురించి తన అభిప్రాయాలను పంచుకోవడంతో ఇది ముగిసింది.

ఇంకా జాగ్రన్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డు రాత్రిలో, ఈ వేడుక సినిమాకు చేసిన అత్యుత్తమ కృషిని జరుపుకుంది, భారతీయ మరియు అంతర్జాతీయ చిత్రనిర్మాతలను సత్కరించింది. రెట్రోస్పెక్టివ్ ఇండియా విభాగంలో, ప్రముఖ నటుడు పంకజ్ కపూర్ గుర్తింపు పొందగా, రెట్రోస్పెక్టివ్ ఇంటర్నేషనల్ విభాగంలో క్రిస్టాఫ్ జానుస్సీ గుర్తింపు పొందారు.

అవార్డు గ్రహీతలలో, రిమా దాస్ ప్రముఖంగా నిలిచారు, విలేజ్ రాక్ స్టార్ 2 చిత్రానికి ఉత్తమ స్క్రీన్ ప్లే మరియు ఉత్తమ ఎడిటింగ్ను గెలుచుకున్నారు, ఇది ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ (ఇండియన్) అవార్డును కూడా గెలుచుకుంది. ఉత్తమ సినిమాటోగ్రఫీ అవార్డును ది స్పార్క్ - చింగార్ కోసం రాయేష్ ఎస్. జాలా మరియు అర్జున్ నేగి సంయుక్తంగా గెలుచుకున్నారు, అదే చిత్రానికి ఉత్తమ నేపథ్య సంగీతం రాయ్ మెనెజెస్ గెలుచుకున్నారు. లాపతా లేడీస్ చిత్రానికి ఉత్తమ సంగీత దర్శకుడిగా రామ్ సంపత్ సత్కరించబడ్డారు.

షార్ట్ ఫిల్మ్ విభాగాలలో, ఉత్తమ షార్ట్ ఫిల్మ్ (ఇండియా) అవార్డును పీయూష్ ఠాకూర్ దర్శకత్వం వహించి నిర్మించిన ది ఫస్ట్ ఫిల్మ్ గెలుచుకోగా, ఉత్తమ షార్ట్ ఫిల్మ్ (అంతర్జాతీయ) అవార్డును ది నామినీస్ దర్శకుడు బిరుతే కపుస్టిన్స్కైటే అందుకున్నారు. ఉత్తమ ఓ.టి.టి. చిత్రంగా, మిసెస్ చిత్రానికి దర్శకురాలు అరతి కదవ్, ఉత్తమ డాక్యుమెంటరీగా 6ఎ ఆకాష్ గంగా అవార్డులు అందుకున్నారు. ఉత్తమ తొలి దర్శకుడు (2024) అవార్డును జిప్సీ చిత్రానికి శశి చంద్ర కాంత్ ఖండారే గెలుచుకోగా, విలేజ్ రాక్స్టార్ 2 చిత్రానికి ఉత్తమ దర్శకురాలిగా రిమా దాస్ ఎంపికయ్యారు.

గౌరవ్ అస్రి దర్శకత్వం వహించిన నమస్తే సర్ చిత్రానికి అత్యంత ప్రశంసనీయ చిత్రం (ప్రేక్షకుల ఎంపిక) అవార్డు లభించింది. అంతర్జాతీయ ఫీచర్ విభాగంలో, ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ (అంతర్జాతీయ) క్వాడ్రిలేటరల్‌కు లభించింది. నటనా నైపుణ్యాన్ని గుర్తించి, సన్యా మల్హోత్రా ఉత్తమ నటి (ఓ.టి.టి. -మహిళా) అవార్డును హర్మాన్ బవేజా అందుకున్న మిసెస్ చిత్రానికి గాను, స్పర్ష్ శ్రీవాస్తవ్ ఉత్తమ నటుడు (పురుషుడు) అవార్డును మరియు లాపతా లేడీస్ లో నటనకు నితాన్షి గోయెల్ ఉత్తమ నటి (మహిళ) అవార్డును గెలుచుకున్నారు.

ఈ కార్యక్రమంలో సినిమా రంగానికి చేసిన కృషికి వ్యక్తులను సత్కరించారు. సినిమాటిక్ ఆర్ట్‌కు ప్రత్యేక సహకారం అందించినందుకు శ్రీచాబు తుకురామ్ నాగ్రే గుర్తింపు పొందగా, వినీత్ కుమార్ సింగ్ అచీవర్స్ అవార్డును అందుకున్నారు. ప్రతిష్టాత్మక ట్రూ ఐకాన్ ఆఫ్ ఇండియన్ సినిమా బిరుదును శ్రీ సమీర్ అంజన్‌కు ప్రదానం చేశారు.

## పౌడర్ కాన్సంట్రేట్‌ను ప్రారంభించిన రస్న




హైదరాబాద్, భారతదేశంలోని కుటుంబాల్లో తరతరాలుగా ప్రియమైన పానీయం రస్న, ఇప్పుడు వినూత్నమైన కొత్త ఉత్పత్తి 'రస్న రిచ్'ను ప్రవేశ పెట్టింది. ఇది కేవలం రుచిలోనే కాదు, గాఢత మరియు రుచిలోనూ అత్యుత్తమమైన పౌడర్ కాంసంట్రేట్. ప్రతి 10 సాచెట్‌తో 3 గ్లాసుల పానీయం తయారు చేయవచ్చు,ప్రతి గ్లాస్ కేవలం 3 మాత్రమే ఖర్చవుతుంది. కొత్త ఉత్పత్తిలో ప్రధాన రుచిగా పండ్ల రాజు మామిడి ఎంపిక చేయబడింది. మామిడి రుచి రస్నలో అత్యంత ప్రజాదరణ పొందిన రుచి కావడంతో, ఇది 'రస్న రిచ్' ప్రారంభానికి సహజ మైన ఎంపిక ఇది. మామిడి సువాసనకు ప్రత్యేకత మరియు విలాసతనం ఉన్నప్పటికీ, కొత్త రస్నా రిచ్ మామిడి రుచి ఇప్పుడు సంవత్సరం పొడవునా అందుబాటులో ఉంటుంది. కొత్త రస్నా రిచ్ మామిడితో పాటు ఆరెంజ్, నిమ్మ, అనాస, జామ మరియు మిక్స్ ఫ్రూట్ వంటి విభిన్న రుచుల్లో కూడా లభిస్తుంది. 10 నుండి 20 మధ్య ధర ఉన్న ఇతర మామిడి పానీయాలతో పోలిస్తే, రస్నా రిచ్ అతి తక్కువ ధరలో ప్రీమియం రుచిని అందిస్తుంది. రస్నా రిచ్‌లో 21 విటమిన్లు మరియు ఖనిజాలు కలవడంతో ఇది ఆరోగ్యకరమైన పానీయం గణనలో నిలుస్తుంది. దీని సులభమైన సాచెట్ ప్యాకేజింగ్ స్కూల్స్,పిక్నిక్స్ మరియు ప్రయాణాల్లో ఉపయోగించేందుకు అనువుగా ఉంటుంది. ఈ సందర్భంగా రస్నా ఇంటర్నేషనల్ గ్రూప్ చైర్మన్ పీరుజు ఖంబట్టా మాట్లాడుతూ,"మా కొత్త ఉత్పత్తి భారత వినియోగదారుల ఆశయాలను ప్రతిబింబిస్తుంది. ఇది అంతర్జాతీయ ప్రమాణాలతో తక్కువ ధరలో అందించబడే ఆత్మనిర్భర్ ఉత్పత్తి. రస్నా ఎప్పుడూ భారతీయ సంప్రదాయాలను, పోషకాహారాన్ని మరియు రుచిని కలిపిన ఉత్పత్తులను అందించడానికి కట్టుబడి ఉంది. ఈ ప్రారంభంతో,రస్నా భారత కుటుంబాల్లో తన స్థానాన్ని మరింత బలోపేతం చేస్తూ 20,000 కోట్ల విలువైన ఫ్రూట్ డ్రింక్స్ మార్కెట్లో ముందడుగు వేస్తోంది" అన్నారు.

కొత్త 'రస్నా రిచ్' ఉత్పత్తి గురించి అవగాహన పెంచేందుకు కంపెనీ హృదయాన్ని హత్తుకునే కొత్త ప్రకటనప్రచారాన్ని ప్రారంభించింది. ప్రముఖ ప్రకటన ఏజెన్సీ 'ది వోంబ్' రూపొందించిన ఈ ప్రచారం, వినియోగదారుల చిన్ననాటి మధుర జ్ఞాపకాల్ని మళ్ళీ గుర్తుకు తెచ్చేలా రూపొందించబడింది. ప్రకటనలో ఇద్దరు బాలురు కలిసి రస్నా తయారు చేసుకుంటూ, వారి చెల్లె పెరిగి వారి సరసన పానీయం తాగే సమయాన్ని ఎదురు చూస్తూ చూపించబడింది. ఈ ప్రకటన కళ్యాణ్ నుంచి కలకత్తా, బఠిండా నుంచి బెంగుళూరు వరకు ప్రజల్లో భావోద్వేగాలను ఉత్తేజపరిచేలా రూపొందించబడింది. కొత్త 10 ప్యాక్ను 'షేరింగ్ ప్యాక్'గా పిలుస్తూ, ఇది కుటుంబం మరియు స్నేహితులతో పంచుకునే సమయం కోసం రూపొందించబడినదని ప్రచారం ద్వారా తెలిపింది.

## కొత్త స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఫెసిలిటీని ప్రారంభించిన అట్లాస్ కాప్కో గ్రూప్




పూణే : అట్లాస్ కాప్కో గ్రూప్ పూణేలోని తాలెగావ్లో కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించింది. కొత్త అత్యాధునిక ప్లాంట్కం ప్రెస్డ్ నేచురల్ గ్యాస్), బయోగ్యాస్, హైడ్రోజన్ కంప్రెషర్‌లు, ఎయిర్ డ్రైయర్‌లు, ఎన్ 2 మరియు ఓ2 జనరేటర్‌లు మరియు మెడికల్ ఫిల్టర్‌లు మరియు యాక్సెసరీలతో సహా గాలి మరియు గ్యాస్ కంప్రెసర్‌లు మరియు సిస్టమ్‌లను తయారు చేస్తుంది.లాంచ్, 2023లో కమ్యూనికేట్ చేయబడింది, స్థానిక మార్కెట్‌కు అనుగుణంగా అధిక-నాణ్యత ఉత్పత్తులను డెలివరీ చేస్తూ వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో గ్రూప్ నిబద్ధతను బలోపేతం చేస్తుంది. తయారీ సౌకర్యం పరిశ్రమ 4.0 సూత్రాలపై నిర్మించబడింది, స్మార్ట్ తయారీ సాంకేతికతలు మరియు సుస్థిరతను ఏకీకృతం చేస్తుంది. ప్లాంట్ కార్యకలాపాలకు అవసరమైన దాదాపు 80 శాతం శక్తి 1.3 మెగావాట్ల పైకప్పు సోలార్ సిస్టమ్ మరియు గ్రిడ్ సరఫరా నుండి తీసుకోబడుతుంది. ఈ సదుపాయంలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ మరియు అధునాతన శీతలీకరణ వ్యవస్థలు కూడా ఉన్నాయి. అట్లాస్ కాప్కో గ్రూప్ ద్వారా పరిశోధన మరియు అభివృద్ధికి మద్దతుపై బలమైన దృష్టితో, ఈ సౌకర్యం ప్రస్తుత మరియు భవిష్యత్తు ఉత్పత్తి మరియు ఉత్పత్తి అభివృద్ధి అవసరాలను తీర్చడానికి బహుళ పరీక్ష సామర్థ్యాలను కలిగి ఉంది.

కంప్రెసర్ టెక్నికల్ బిజినెస్ ఏరియా ప్రెసిడెంట్, ఫిలిప్ ఎర్నెన్స్, కొత్త సదుపాయంపై మాట్లాడుతూ, "ఈ కొత్త సదుపాయం స్థానిక డిమాండ్ను తీర్చడానికి అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉంది, ఇది తక్కువ లీడ్ టైమ్లను మరియు ఎక్కువ సామర్థ్యాన్ని నిర్ధారిస్తుంది." అని అన్నారు.

## కొత్త బస్సు తయారీ ప్లాంట్‌ను ప్రారంభించిన అశోక్ లేలాండ్




19 మార్చి 2025, నేషనల్: హిందూజా గ్రూప్ యొక్క భారతీయ ప్రతిష్టాత్మక సంస్థ మరియు ప్రముఖ వాణిజ్య వాహన తయారీదారు అశోక్ లేలాండ్, ఈరోజు ఆంధ్రప్రదేశ్లోని విజయవాడ సమీపంలో తమ కొత్త బస్సు తయారీ కేంద్రంను ప్రారంభించింది. ఈ ప్లాంట్ను ఈరోజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార సాంకేతిక పరిజ్ఞానం, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్లు మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు.

ఈ వేడుకలో భాగంగా, అశోక్ లేలాండ్ మరియు హిందూజా గ్రూప్‌లు స్విచ్ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సు యొక్క తాళం చెవులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అందజేశారు, దీనిని మంత్రి శ్రీ నారా లోకేష్ అందుకున్నారు, ఇది రాష్ట్రంలో పర్యావరణ అనుకూల ప్రజా రవాణాను ప్రోత్సహించడానికి వారి ఉమ్మడి నిబద్ధతకు ప్రతీక. ఈ వేడుకలో రవాణా, క్రీడలు, యువజన వ్యవహారాల మంత్రి శ్రీ ఎం. రామ్ ప్రసాద్ రెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీ టి. జి. భరత్, కృష్ణా జిల్లా ఎంపీ శ్రీ వి. బాలశౌరి, గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వై. వెంకట రాయ్, శ్రీ షోమ్ అశోక్ హిందూజా, అధ్యక్షుడు, ఆల్టర్నేటివ్ ఎనర్జీ అండ్ సస్టైనబిలిటీ, హిందూజా గ్రూప్ తో పాటుగా డీలర్లు, కస్టమర్లు, సరఫరాదారులు మరియు ఇతర ప్రముఖులు హాజరయ్యారు

మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ "ఇది ఆంధ్రప్రదేశ్కు ఒక ప్రతిష్టాత్మకమైన సందర్భం. మన అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థకు అశోక్ లేలాండ్ను స్వాగతిస్తున్నందుకు సంతోషిస్తున్నాము. అభివృద్ధి చెందుతున్న తయారీ కేంద్రంగా రాష్ట్ర ఖ్యాతిని ఈ ప్లాంట్ పునరుద్ఘాటిస్తుంది ఉపాధిని అందించడంలో, నైపుణ్య అభివృద్ధిని చేయడంలో మరియు రాష్ట్ర యొక్క మొత్తం ఆర్థిక వ్యవస్థను వృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించనుంది" అని అన్నారు అశోక్ లేలాండ్ చైర్మన్ ధీరజ్ జి. హిందూజా మాట్లాడుతూ, "రాష్ట్రానికి ప్రగతిశీల పారిశ్రామిక విధానాన్ని రూపొందించిన గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ముందుచూపుతో ప్రేరణ పొంది, ఆంధ్రప్రదేశ్లో కార్యకలాపాలను ప్రారంభిస్తుండటం పట్ల మేము సంతోషిస్తున్నాము. అశోక్ లేలాండ్ మరియు ఇతర హిందూజా గ్రూప్ సంస్థల ద్వారా ఈ రాష్ట్రంతో మా సంబంధం అనేక దశాబ్దాలుగా కొనసాగుతోంది. కొత్త ప్లాంట్ ప్రారంభం ఈ మహోన్నత రాష్ట్రంలో అశోక్ లేలాండ్కు మరో అధ్యాయానికి నాంది పలికింది, ఇక్కడ మా గ్రూప్ ఆర్థిక వృద్ధిని నడిపించడానికి, ఉపాధి అవకాశాలను సృష్టించడానికి , ఈ ప్రాంతంలో సంపదను సృష్టించడానికి అవసరమైన రీతిలో మరిన్ని అవకాశాలను అన్వేషించడానికి కట్టుబడి ఉంది" అని అన్నారు. అశోక్ లేలాండ్ ఎండి & సీఈఓ షేను అగర్వాల్ మాట్లాడుతూ, "కొత్త ప్లాంట్ ప్రారంభంతో, అశోక్ లేలాండ్ భారతదేశంలో #1 బస్సు బ్రాండ్గా మరియు ప్రపంచవ్యాప్తంగా టాప్ 5లో తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటుంది. భారతదేశంలో పూర్తిగా నిర్మించిన బస్సులకు పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి ఈ సౌకర్యం మాకు సహాయపడుతుంది. కొత్త ప్లాంట్లో ఉత్పత్తి ఇప్పుడే ప్రారంభమైంది. మా పెద్ద ఆర్డర్ బుక్ కారణంగా, ప్లాంట్ మొదటి రోజు నుండి 100% సామర్థ్యంతో పనిచేయడం ప్రారంభిస్తుంది. కొత్త ప్లాంట్లో అత్యాధునిక పరికరాలు అధిక స్థాయి ఆటోమేషన్తో అమర్చబడి ఉన్నాయి, ఇది అత్యున్నత నాణ్యత ప్రమాణాల ఉత్పత్తులను తయారు చేయడానికి మా నిబద్ధతను సూచిస్తుంది" అని అన్నారు.

## డైమ్లర్ ట్రక్ 17% బ్యాటరీ-ఎలక్ట్రిక్ ట్రక్స్ సేల్స్ పెంపుదల




పారిశ్రామిక వ్యాపారం యొక్క స్వేచ్ఛాయుతమైన నగదు ప్రవాహం 12% పెరిగి 3,152 మిలియన్‌కి చేరింది బ్యాటరీ-ఎలక్ట్రిక్ ట్రక్స్ సేల్స్ 17% పెరిగాయియూరప్ & ఆసియాలలో డిమాండ్ ఎక్కువగా లేనప్పటికీ గ్రూప్ శక్తివంతమైన పనితీరును ప్రదర్శించింది. నేషనల్ డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికిల్స్ మాతృ సంస్థ డైమ్లర్ ట్రక్, 2024 కోసం ఆర్థిక గ్రూప్ ఫలితాలను విడుదల చేసింది, ఇది కీలకమైన మార్కెట్లలో డిమాండ్ బలహీనంగా ఉన్నప్పటికీ శక్తివంతమైన పనితీరుకు మరొక సంవత్సరంగా రూపొందింది. గత సంవత్సరాలతో పోల్చినప్పుడు తమ బ్యాటరీ-ఎలక్ట్రిక్ వాడైమ్లర్ ట్రక్ 2024లో ప్రపంచవ్యాప్తంగా 460,409 వాణిజ్య వాహనాల సేల్స్ ను నమోదు చేసింది, 2023లో తమ సేల్స్ నుండి 12% తగ్గుదల ఇది మరియు 526,053 యూనిట్లుగా నిలిచింది. అయితే, తమ బ్యాటరీ-ఎలక్ట్రిక్ వాహనాల సేల్స్ గణనీయంగా 17% అనగా 4,035 యూనిట్స్ సేల్స్ తో పెరిగాయి. హనాల విక్రయాలలో గ్రూప్ గణనీయమైన పెరుగుదలను నమోదు చేసింది.

# రైళ్లపై రాళ్ల దాడులు...

## రెండేళ్లలో 7,971 కేసులు, 4,549 మంది అరెస్టు

ఇంటర్నెట్ డెస్క్: వందేభారత్ సహా ఇతర రైళ్లపై రాళ్ల దాడులకు సంబంధించి 2023 నుంచి ఫిబ్రవరి 2025 వరకు మొత్తం 7,971 కేసులు నమోదైనట్లు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. వీటికి సంబంధించి 4,549 మందిని అరెస్టు చేశామని చెప్పారు. రాళ్ల దాడుల ఘటనల వెనక ఉన్న కారణాలను తెలుసుకోవడం కోసం నిజనిర్ధరణ కమిటీ నుంచి నివేదిక కోరిందా? అని భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి ఈ సమాధానం ఇచ్చారు.

"2023, 24, ఫిబ్రవరి 2025 వరకు వందేభారత్ సహా వివిధ రైళ్లపై 7,971 రాళ్ల దాడుల ఘటనలు చోటుచేసుకున్నాయి. నిబంధనల ప్రకారం ప్రతికేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నాం. ఈ ఘటనలకు పాల్పడిన వారిలో ఇప్పటివరకు 4,549 మందిని అరెస్టు చేశాం" అని రైల్వే మంత్రి వెల్లడించారు. ఈ దాడుల వల్ల దెబ్బతిన్న రైళ్ల మరమ్మతుల కోసం రూ.5.79 కోట్లు ఖర్చు చేశామన్నారు.

ఈ తరహా ఘటనలు నియంత్రించేందుకు జీఆర్పీ, జిల్లా పోలీసులు, స్థానిక అధికారులతో కలిసి ఆర్పీఎఫ్ పని చేస్తోందని రైల్వే మంత్రి పేర్కొన్నారు. రాళ్ల దాడుల వల్ల కలిగే పర్యవసానాలను తెలియజేస్తూ ట్రాకులకు సమీపంలోని నివాస ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. సంఘ వ్యతిరేక శక్తులపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేశామన్నారు. అన్ని రాష్ట్రాల్లో రాష్ట్రస్థాయి భద్రతా కమిటీలు కూడా ఏర్పాటు చేశామన్నారు.



# పాడి రైతుకు సర్కారు అండ

● రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల కేటాయింపు ● నమ్రూప్‌లో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్ ఫీల్డ్ అమ్మోనియా-యూరియా కాంప్లెక్స్ ఏర్పాటు ● డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 పెట్టుబడుకు ఆమోదం ● ఇప్పటికే యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయి ● కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్


Cabinet approves implementation of revised Rashtriya Gokul Mission with enhanced allocation for the years 2024-25 and 2025-26

న్యూఢిల్లీ: పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం (మార్చి 19) జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. అలాగే.. అస్సాంలోని నమ్రూప్లో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్ ఫీల్డ్ అమ్మోనియా-యూరియా కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర వ్యాలీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ ఏటా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఎరువుల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి ఈశాన్య ప్రాంతంలోని రైతులకు సకాలంలో ఎరువులు అందేందుకు ఇది ఉపయోగపడుతోం దన్నారు. ఐఎన్‌పిఏ పోర్ట్ (పగోట్)ను మహారాష్ట్రలోని చౌక్‌తో అనుసంధా నించడానికి రూ.4,500 కోట్ల పెట్టుబడితో 6 లేన్ల యాక్సెస్-కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హై-స్పీడ్ నేషనల్ హైవే నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని పేర్కొన్నారు. ఈ హైవే జెఎన్‌పిఏ పోర్ట్, నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం, ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వే, ఎన్‌హెచ్ -66 (ముంబై-గోవా హైవే) మధ్య కనెక్టివిటీని అందిస్తుంది.

అలాగే.. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిం చడానికి ప్రోత్సాహక పథకాన్ని మంత్రివర్గం పొడిగించింది. రూ. 1,500 కోట్ల అంచనా వ్యయంతో ఈ పథకం డిజిటల్ చెల్లింపులను మరింత బలోపేతం చేయనుంది. అలాగే యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయని కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు జరుగుతు న్నాయని వివరించారు. తద్వారా లావాదేవీల్లో చార్జీలను భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు.

రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు చార్జి లేకుండా చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకారం, నేటి కాలంలో దుకాణదారులకు యుపిఐ అత్యంత సులభమైన, సురక్షితమైన, వేగవంతమైన చెల్లింపు విధానం. మీరు దీని ద్వారా చెల్లింపు చేసినప్పుడు, డబ్బు నేరుగా మీ బ్యాంకు ఖాతాలోకి వస్తుంది. మీరు ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా యుపిఐ సేవ ప్రయోజనాన్ని పొందుతారు. ప్రస్తుతం డిజిటల్ లావాదేవీల రికార్డు సృష్టిస్తోంది. ఇది రుణం పొందడం సులభతరం చేస్తుంది. అదే సమయంలో, కస్టమర్లు సులభంగా చెల్లింపు చేసే సౌకర్యాన్ని పొందుతారు. అదనపు ఛార్జీ విధించడం జరగదు.

2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.20,000 కోట్ల విలువైన లావాదేవీలను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. చెల్లింపు వ్యవస్థను కొనసాగించే వారికి సహాయం చేయడం. చిన్న పట్టణాలు,


FILE PHOTO

గ్రామాలకు UPIని విస్తరిస్తోంది. వ్యవస్థను పనిచేయడం కొనసాగించడం, బ్రేక్డౌన్‌లను తగ్గించడం. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. గతంలో, రూ పే డెబిట్ కార్డ్, బిహెచ్ఐఎం యుపిఐ లావాదేవీలపై వ్యాపారి డిస్కౌంట్ రేటును సున్నాకి తగ్గించారు. ఇప్పుడు, ఈ కొత్త ప్రోత్సాహక పథకంతో, దుకాణదారులు యుపిఐ చెల్లింపులను అంగీకరించేలా ప్రోత్సహించడం జరుగుతుందని మంత్రి వివరించారు.

అలాగే ఈశాన్య రాష్ట్రమైన అసోంలోని నామ్ రూప్ వద్ద రూ.10, 601 కోట్లతో అమ్మోనియా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే బ్రహ్మపుత్రా వ్యాలీ ఫెర్టిలైజర్ ప్లాంట్‌లో అమ్మోనియా - యూరియా ఉత్పత్తి చేపడతామన్నారు.

ఈశాన్య ప్రాంతంలో రైతులకు సకాలంలో ఎరువుల లభ్యత కోసం ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టినట్లు వివరించారు. ఈ ప్రాజెక్ట్ 48 నెలల్లో పూర్తి కానుందని స్పష్టం చేశారు.

# సీబీఐ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోకి రాదు..

● రాజ్యసభలో టీఎంసీ ఎంపీ సాకేత్ గోఖలే చర్చ ● సీబీఐ గురించి పలు ప్రశ్నలు లేవనెత్తిన ఎంపీ ● సమాధానం చెప్పిన హోంశాఖ మంత్రి ● సీబీఐ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోకి రాదని స్పష్టం



రాజ్యసభలో చర్చ సందర్భంగా టీఎంసీ ఎంపీ సాకేత్ గోఖలే కేంద్ర దర్యాప్తు సంస్థల గురించి ప్రశ్నలు లేవనెత్తారు. హోం మంత్రిత్వ శాఖను ఇరుకున పెట్టడానికి ప్రయత్నించారు. దీనిపై హోంమంత్రి అమిత్ షా స్పందించిన సర్ది చెప్పడానికి ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో అమిత్ షా కీలక విషయాన్ని వెల్లడించారు. సీబీఐ, ఈడీ హోం మంత్రిత్వ శాఖ పరిధిలోకి రావని ఆయన అన్నారు. కాబట్టి, ప్రశ్నలు లేవనెత్తే ముందు, వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవాలని హోంమంత్రి సూచించారు.

తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే మాట్లాడుతూ.. సరిహద్దు భద్రత గురించి ప్రశ్నించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నుంచి పశ్చిమ బెంగాల్‌కు రూ.386 కోట్లు రావాల్సి ఉందన్నారు. అనంతరం సీబీఐపై ప్రశ్నలు లేవనెత్తారు. సీబీఐ హోం మంత్రిత్వ శాఖ కొమ్ము కాస్తోందన్నారు. ఎన్నికల హింసకు సంబంధించిన కేసుల గురించి ప్రస్తావించారు. దీనిపై స్పందించిన హోంమంత్రి అమిత్ షా.. "సీబీఐ హోం మంత్రిత్వ శాఖతో లేదు . సీబీఐ హోం మంత్రిత్వ శాఖ పరిధికి రాదు. మీ చర్చ హోం శాఖ గురించి మాత్రమే.. దీని గురించి మాత్రమే మాట్లాడాలి. వారు కోరుకుంటే చర్చా పరిధిని విస్తరించి పూర్తి సమాచారం అందిస్తాం. నేను ఎవరి దయతోనూ సభకు రాలేదు. నేను ఏడుసార్లు ఎన్నికల్లో గెలిచాను. వారు తప్పుడు ప్రచారాలు చేయడం మానేయాలి." అని అమిత్ షా మండిపడ్డారు. గోఖలే ప్రస్తావిస్తున్న సీబీఐ కేసులు ఎన్నికల హింసకు సంబంధించి సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు నమోదైన కేసులు అని అమిత్ షా అన్నారు. ఎన్నికల హింస ఎలా జరిగిందో అందరికీ తెలుసన్నారు. బీజేపీ నేతలను ఎంపిక చేసి హత్య చేశారని వెల్లడించారు.

# సునీతా రీటర్న్ సక్సెస్

## భారత స్వస్థలంలో సంబరాలు,పటాకుల శబ్దంతో మార్మోగిన ఊరు



న్యూఢిల్లీ: అంతరిక్షంలో తొమ్మిది నెలల సుదీర్ఘ ప్రయాణం తర్వాత, భారత సంతతికి చెందిన నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ భూమికి విజయవంతంగా చేరు కున్నారు. ఫ్లోరిడా తీరానికి సమీపంలో స్పేస్ ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ సురక్షితంగా భూమిపై దిగడంతో, సునీతా విజయ ప్రయాణాన్ని గుజరాత్ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుజరాత్ లోని ఆమె స్వగ్రామం ఝులసాన్ వాసులు ఆనందంతో సంతోషం వ్యక్తం చేస్తూ పటాకులు కాల్చారు. మిఠాయిలు పంచుకుని, సంబరాలు చేసుకున్నారు.

సునీతా విలియమ్స్, ఆమె సహచర వ్యోమగామి బారీ విల్మోర్‌లతో కలిసి Crew-9 మిషన్ను విజయవంతంగా పూర్తి చేశారు. వీరు తొమ్మిది నెలల పాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించారు. ఫ్లోరిడాలోని తల్లాహస్సీ సమీపంలో స్పేస్‌ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. స్ప్లాష్డౌన్ పూర్తయిన వెంటనే NASA బృందం వీరిని రక్షించి, వైద్య పరీక్షలు నిర్వహించింది. సునీతా విలియమ్స్ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు ధృవీకరించారు. స్పేస్ ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ విజయవంతంగా భూమిపై ల్యాండ్ కావడాన్ని నాసా గర్వంగా ప్రకటించింది.

**ప్రత్యేకంగా అభినందన సభ**

సునీతా విలియమ్స్ భూమికి తిరిగి వచ్చిన వార్త తెలుసుకున్న వెంటనే గుజరాత్‌లోని ఝులసాన్ గ్రామం ఉత్సాహంతో మార్మోగిపోయింది. గుడుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిఠాయిలు పంచుతూ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. పిల్లలు, యువకులు ఊరేగింపులు నిర్వహించారు. సునీతా విజయాన్ని పురస్కరించుకుని గుజరాత్ ప్రభుత్వం ప్రత్యేకంగా అభినందన సభను ఏర్పాటు చేసింది.

# ఓటర్ ఐడీ-ఆధార్ అనుసంధానం - ఆర్టికల్ 326కు లోబడే: ఈసీ

## త్వరలోనే ఈసీ, యూఐడీఏఐ నిపుణుల సంప్రదింపులు




ఆధార్ కార్డులతో ఓటరు గుర్తింపు కార్డులను అనుసంధానించే అంశంపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) మంగళవారం కీలక ప్రకటన చేసింది. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ఆధార్తో ఓటరు ఐడీలను అనుసంధానిస్తామని వెల్లడించింది.

దీనికి సంబంధించిన సాంకేతిక అంశాలపై త్వరలోనే యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఈసీలకు చెందిన నిపుణులు సంప్రదింపులు జరుపుతారని ఎన్నికల సంఘం తెలిపింది. ఈ అంశంపై చర్చించేందుకు ఈసీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో కేంద్ర హోంశాఖ, న్యాయశాఖ, ఐటీ శాఖల కార్యదర్శులు, యూఐడీఏఐ సీఈఓ పాల్గొన్నారు.

"రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం ఓటు హక్కు భారత పౌరులకు మాత్రమే ఉంది. ఒక వ్యక్తి ఉనికిని నిర్ధరించడానికి ఆధార్ ప్రాతిపదికగా నిలుస్తుంది. అందుకే మేం ఓటరు ఐడీని ఆధార్ తో లింక్ చేస్తున్నాం. 1950 ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 23(4), 23(5), 23(6) సెక్షన్ల ప్రకారం, 2023లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారమే మేం ఈ ప్రక్రియను చేపడుతున్నాం" అని ఈసీ ఓ ప్రకటనలో తెలిపింది.

**అది స్వచ్ఛందమే!**

ప్రజలు స్వచ్ఛందంగా తమ ఓటరు ఐడీతో ఆధార్ కార్డును లింక్ చేసుకోవచ్చు. ఆధార్-ఓటర్ ఐడీల అనుసంధానాన్ని పూర్తి చేయడానికి నిర్దిష్ట గడువేదీ లేదని ఇప్పటికే పార్లమెంటుకు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యం మాత్రమే తమకు ఉందని పేర్కొంది. ఓటరు ఐడీతో ఆధార్ను లింక్ చేసుకోని వారి పేర్లను ఓటరు జాబితాల నుంచి తొలగించే ప్రసక్తే లేదని కేంద్రం స్పష్టం చేసింది. ప్రజా ప్రాతినిధ్య చట్టం -1950లోని సెక్షన్ 23ని 2021 ఎన్నికల చట్టాల సవరణ చట్టం ద్వారా సవరించారు. దీని ప్రకారం, "ఒక భారత పౌరుడి ఓటరు గుర్తింపును నిర్ధరించేందుకు, ఆధార్ కార్డును స్వచ్ఛందంగా చూపించమని అతడిని అడిగే అధికారం ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులకు ఉంటుంది".

# మోదీనే గత జన్మలో ఛత్రపతి శివాజీ



నాగపూర్: నాగపూర్లో సోమవారం రాత్రి హింసాత్మక ఘటనలు జరిగాయి. రెండు వర్గాలకు చెందిన అల్లరిమూకలు వాహనాలు, ఇళ్లు, షాపులు ధ్వంసం చేశారు. అయితే ఈ ఉద్రిక్తతలకు 'ఛావా' సినిమా ఒక కారణమని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలనే డిమాండ్‌తో మొదలైన ఆందోళన కొంత హింసాత్మకంగా మారింది. ఆ తర్వాత కర్ఫ్యూ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిస్థితులపై ఆయన ఇవాళ అసెంబ్లీలో కీలక విషయాలు వివరించారు.

ఇక్కడ నేను కేవలం ఒక సినిమాను మాత్రమే దోషారోపణ చేయాలనుకోవడం లేదు. కానీ, ఇలా మాట్లాడక తప్పదు. శంభాజీ మహారాజ్ చరిత్రను 'ఛావా' చిత్రం ప్రజల ముందు ఉంచింది. అదే సమయంలో పలువురి మనోభావాలు రగిలిపోయాయి. అందుకే ఔరంగజేబు మీద వ్యతిరేకత ఒక్కసారిగా తెర మీదకు వచ్చింది.

అయితే.. ఇదంతా పక్కా ప్రణాళిక బద్ధంగా జరిగిన కుట్ర అని అనుమానాలు వ్యక్తం చేశారు. ఔరంగజేబు సమాధిని తొలగించాలనే డిమాండ్తో సోమవారం సాయంత్రం వీహెచ్పీ, బజరంగ్ దళ్ ధర్నా చేపట్టాయి. కర్రలతో ఔరంగజేబు నకిలీ సమాధిని ఏర్పాటు చేసి దాన్ని తగలబెట్టారు. కాసేపటికే మతపరమైన గ్రంథాలను తగలబెట్టారని ప్రచారం రేగింది. ఇది కొంత తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. కాబట్టి ఇందులో కుట్ర కోణం కూడా దాగి ఉండొచ్చు అని ఆయన అన్నారు.

అయితే చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకున్నా సహించేది లేదని.. కులం, మతం ఏదైనా సరే ప్రజలు తమ భావోద్వేగాలను నియంత్రించుకోవాలని సూచించారు. అదే సమయంలో ఉద్రిక్తతలకు కారణమయ్యేవారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలంతా సమన్వయంతో పాటుగా శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని అసెంబ్లీ వేదికగా విజ్ఞప్తి చేశారు.

ఇదిలా ఉంటే.. గత రాత్రి నాగ్పూర్లో భారీ ఎత్తున విధ్వంస కాండ జరిగింది. రాళ్లు రువ్వుకుంటూ.. పలు వాహనాలకు నిప్పు పెట్టిన ఆందోళనకారులు.. పోలీసుపైకి రాళ్లు రువ్వారు. ఈ దాడుల్లో.. కేవలం పోలీసులకే 33 మందికి గాయాలయ్యాయని సమాచారం. అయితే సాధారణ పౌరులు ఎంత మంది గాయపడ్డారనేదిపై అక్కడి మీడియా ఛానెల్స్ తలా ఓ ఫిగర్ చెబుతుండడం గమనార్హం.

దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కించిన చిత్రంలో లీడ్ రోల్ శంభాజీగా విక్కీ కౌశల్, శంభాజీ భార్య యేసుబాయిగా రష్మిక, ఔరంగజేబుగా అక్షయ్ ఖన్నా తమ నటనతో ఆకట్టుకున్నారు. అయితే సినిమా రిలీజ్ సమయంలో సీఎం దేవేంద్ర ఫడణవీస్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రశంసించారు. మరాఠా యోధుడు శంభాజీ పోరాటాన్ని, త్యాగాన్ని ఇప్పటి తరానికి తెలియజేసిన ఈ చిత్రం నిజంగా అద్భుతమైనదని కొనియాడారు.

మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ మహారాజ్, మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు అంశంపై వివాదాలు సాగుతున్న సమయంలో.. బీజేపీ ఎంపీ ప్రదీప్ పురోహిత్ వ్యాఖ్యలు అగ్నిలో ఆజ్యం పోశాయి. లోక్ సభలో ఎంపీ ప్రదీప్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి మోదీ గత జన్మలో ఛత్రపతి శివాజీ మహారాజ్ అని ఒక సాధువు తనకు చెప్పారని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్, ప్రతిపక్ష నేతల నుండి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నాయి.

కాంగ్రెస్ ఎంపీ వర్ష గైక్వాడ్, ఈ వ్యాఖ్యలను విమర్శిస్తూ ఇన్ స్టాగ్రామ్ లో ఓ పోస్ట్ చేశారు. శివాజీ మహారాజ్ ను అవమానించడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా.. స్పీకర్ దిలీప్ సైకియా ప్రదీప్ పురోహిత్ ప్రకటనపై విచారణ చేయాలని సభా కార్యకలాపాల నుండి బహిష్కరించే ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించారు

# పెను మార్పుల దిశగా కాంగ్రెస్.. ఇక డీసీసీలకు ఫుల్ పవర్స్

● పెను మార్పుల దిశగా కాంగ్రెస్ పార్టీ ● డీసీసీలకు మరిన్ని అధికారాలు ఇచ్చేందుకు రాహుల్ గాంధీ ఓకే ● సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు వికేంద్రీకరణ

వరస ఓటములతో కుదేలవుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. సంస్థాగత పునరుద్ధరణకు పార్టీలో రంగం సిద్ధమవుతుంది. ఇన్నాళ్లు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కేంద్రంగా ఉన్న పార్టీ నిర్మాణాన్ని మార్చాలని భావిస్తున్నారు. వికేంద్రీకరణకు గ్రాండ్ ఓల్డ్ పార్టీ ప్రాధాన్యత ఇస్తోంది. జిల్లా కాంగ్రెస్ కమిటీలకు ఎక్కువ అధికారాలు ఇవ్వాలని, వాటికి ప్రాధాన్యత, స్వయం ప్రతిపత్తి ఇవ్వడంతో పాటు బలోపేతం చేయాలని భావిస్తోంది. ఇప్పటికే ఈ సంస్థాగత మార్పులను పార్టీ సీనియర్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ సమర్థించారు. ఈ మార్పులకు మద్దతు ప్రకటించారు.

1971ల ఇందిరా గాంధీ శకం నుంచి ప్రేరణ పొంది, పార్టీ జిల్లా కాంగ్రెస్ కమిటీలను (డీసీసీ)లను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, ఇన్‌చార్జ్‌ల ఉన్నతస్థాయి సమావేశంలో, రాహుల్ గాంధీ తన దీర్ఘకాలిక సంస్కరణల ఎజెండాలో భాగంగా జిల్లా యూనిట్లకు సాధికారత కల్పించాలని సూచించారు.

స్థానిక పార్టీ యూనిట్లను బలోపేతం చేయడంపై రాష్ట్ర నాయకుల నుంచి రాహుల్ గాంధీ అభిప్రాయాలను కోరారని, టిక్కెట్ల పంపిణీ, సమస్యల ఎంపికతో సహా పార్టీ వ్యవహారాల్లో జిల్లా అధిపతులకు నిర్ణయాత్మక పాత్ర ఉండాలని ఆయన కోరుకుంటున్నారని జాతీయ మీడియా పేర్కొంది. పార్టీ అట్టడుగు స్థాయి బలాన్ని పునరుద్ధరించడానికి, కోల్పోయిన రాజకీయ



స్థానాన్ని తిరిగి పొందడానికి ఇది ఒక వ్యూహంగా భావిస్తున్నారు.

ఈ చర్యల్లో భాగంగా జిల్లా అధ్యక్షులకు పూర్తి అధికారం ఉండేలా కాంగ్రెస్ తన ప్లాన్‌ని సిద్ధం చేస్తోంది. దీనిని అమలు చేయడానికి పార్టీ చీఫ్ ఖర్గే, రాహుల్ గాంధీలు మార్చి 27-28 , ఏప్రిల్ 3 తేదీలలో ఇందిరా భవన్‌లో మూడు బ్యాచ్‌లలో దాదాపు 750 జిల్లాల అధిపతులతో నేరుగా చర్చించనున్నారు. అభిప్రాయాలు సేకరించిన తర్వాత, ఏప్రిల్ 8న అహ్మదాబాద్‌లో జరిగి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తుది బ్లూప్రింట్‌ను విడుదల చేయనున్నారు. ఆ తర్వాత ఏప్రిల్ 9న చర్చించిన తర్వాత అధికారం ఆమోదం తెలుపనున్నారు. 2025-26లో కీలకమైన రాష్ట్ర ఎన్నికలు జరుగనున్న తరుణంలో, ఈ నిర్మాణాత్మక సవరణలు సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేస్తుందని పార్టీ అధినాయకత్వం భావిస్తోంది.

# హైపర్‌లూప్ అభివృద్ధి చెందుతోన్న టెక్నాలజీ: కేంద్ర మంత్రి



రవాణా రంగానికి సంబంధించి హైపర్‌లూప్ అనేది ఇప్పుడే అభివృద్ధి చెందుతోన్న సాంకేతికత అని రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం ఇది ప్రారంభ దశలో ఉందని, సాంకేతిక, భద్రతాపర ప్రమాణాలను అంతర్జాతీయంగా రూపొందించాల్సి ఉందని చెప్పారు. "హైపర్‌లూప్ ఇతర రవాణా వ్యవస్థల కంటే వేగంగా మరింత శక్తి సామర్థ్యంతో, స్థిరంగా ఉంటుందని అంచనావేస్తున్నారు. హైపర్‌లూప్ టెక్నాలజీలో ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ పరిధిలోని రిసెర్చ్ డిజైన్స్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్..ఐఐటీ మద్రాస్‌తో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది" అని చెప్పారు. ఇందుకోసం రూ.20.89 కోట్ల నిధులను కేటాయించినట్లు తెలిపారు. హైపర్‌లూప్‌ను అయిదో రవాణా విధానంగా అభివర్ణిస్తారు. ఇది సుదూర ప్రయాణాలకు ఉద్దేశించిన హైస్పీడ్ రవాణా వ్యవస్థ. ఇందులో శూన్యంతో కూడిన గొట్టాలు ఉంటాయి. వీటిలో రైలు బోగీలను పోలిన పాడ్‌లు ప్రయాణిస్తాయి. ఈ విధానంలో మ్యాగ్నెటిక్ లెవిటేషన్ సాంకేతికతను ఉపయోగిస్తారు. ఫలితంగా పాడ్‌ల దిగువ భాగం.. పట్టాలను తాకకుండా దాదాపు అంగుళం మేర గాల్లో ఎగురుతుంటాయి. దీనికితోడు ఇవి ప్రయాణించే గొట్టాల్లో గాలి దాదాపుగా లేకపోవడం వల్ల రాపిడి, వాయు నిరోధకతకు తావుండదు. గంటకు వెయ్యి కి.మీ. వేగాన్ని ఈ పాడ్‌లు అందుకునే వీలుందని చెబుతున్నారు.

# శశిథరూర్ వ్యాఖ్యలతో బీజేపీలో ఆనందం.. కాంగ్రెస్‌లో మౌనం..

● ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో భారత వైఖరిపై శశిథరూర్ ప్రశంసలు ● కాంగ్రెస్ నేత వ్యాఖ్యలపై బీజేపీ సంతోషం.. ● ప్రధాని మోడీ దౌత్య విధానంపై థరూర్ వ్యాఖ్యలు ● సొంత పార్టీ కాంగ్రెస్‌లో మౌనం..



ప్రధాని నరేంద్రమోడీ దౌత్య విధానాన్ని ప్రశంసిస్తూ కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. ఇన్నాళ్లు మోడీ దౌత్య వైఖరినితప్పుబడుతూ మూర?ంగా(ఎగ్ ఆన్ ఫేస్) వ్యవహరించానంటూ కామెంట్స్ చేశారు. రష్యా-ఉక్రెయిన్ సంఘర్షణ నేపథ్యంలో భారత్ తటస్థ వైఖరిని కొనియాడారు. అయితే, ఇప్పుడు ఈ వ్యాఖ్యలపై బీజేపీ సంతోషం వ్యక్తం చేస్తుండగా, సొంత పార్టీ కాంగ్రెస్ మాత్రం మౌనంగా ఉంది. థరూర్ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు ప్రశంసలు కురిపిస్తున్నారు. "శశి థరూర్ అంగీకరించిన విధంగా,కాంగ్రెస్‌లోని ఇతర నాయకులు కూడా చేయాలి" అని బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ థరూర్ నుంచి నేర్చుకోవాలని బీజేపీ నేత సంబిత్ పాత్ర చెప్పారు."శశి థరూర్ దౌత్యాన్ని అర్థం చేసుకున్నాడు, ఆయన చాలా కాలంగా ఐక్యరాజ్యసమితిలో ఉన్నారు. రష్యా-ఉక్రెయిన్ వివాదంలో ప్రధాని మోడీ వైఖరిని ఆయన అభినందించారు. కాంగ్రెస్‌లోని ఇతర నాయకులు కూడా ప్రతిసారీ ప్రధాని మోడీకి, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడే బదులు శశి థరూర్ నుండి నేర్చుకోవాలి... మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ముందుకు వచ్చి శశి థరూర్ వైఖరినిఅభినందించాలి"అని అన్నారు. కేరళ బీజేపీ చీఫ్ కే సురేంద్రన్ మాట్లాడుతూ శశిథరూర్ నిజాయితీని మెచ్చు కుంటున్నానని చెప్పారు. ఇటీవల కాంగ్రెస్ వైఖరిపై బహిరంగంగానే థరూర్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కేరళలోని కమ్యూనిస్ట్ ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. స్టార్టప్ రంగంలో కేరళ పురోగతిని పొగిడారు. తనను పార్టీ కోరుకోకపోతే,తనకు వేరే ఆప్షన్స్ కూడా ఉన్నాయని కాంగ్రెస్‌ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. నిన్న రెసినా డైలాగ్‌లో మాట్లాడుతూ..రష్యా-ఉక్రెయిన్ వివాదంపై తాను భారత వైఖరని గతంలో తప్పుగా అంచనా వేశానని, రెండు వారాల్లో రష్యా, ఉక్రెయిన్ అధ్యక్షులతో ప్రధాని భేటీ అయ్యారని, ఇలా రెండు దేశాలకు మిత్రదేశంగా భారత్ ఉందని చెప్పారు.

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
విజయవాడ
గురువారం
20 మార్చి 2025


# అంతరిక్షాన్ని జయించిన

# సునీతా విలియమ్స్!



## సురక్షితంగా భువికి చేరిక - ప్రపంచ సర్వత్రా హర్షం

## వెల్లువెత్తుతున్న అభినందనలు

**వ్యోమనౌక మొరాయించడంతో తొమ్మిది నెలలుగా అంతరిక్షంలోనే ఉండిపోయిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్లు భువిపై సురక్షితంగా అడుగుపెట్టారు.. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ నుంచి మంగళవారం తిరుగుప్రయాణం అయిన సునీతా విలియమ్స్, విల్మోర్ భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3:27కి ఫ్లోరిడా తీరంలో సేఫ్ గా ల్యాండ్ అయ్యారు.. డ్రాగన్ వ్యోమనౌక సముద్ర తీరంలో ల్యాండ్ అవ్వగానే.. సహాయ బృందాలు రంగంలోకి దిగి.. క్రూ డ్రాగన్ను వెలికితీస్తాయి. ఆ తర్వాత ఆస్ట్రోనాట్లను స్పేస్ఎక్స్ క్రూ డ్రాగన్ 'ఫ్రీడమ్' క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకొచ్చారు.. ఊహించని సవాళ్లు, చారిత్రాత్మక క్షణాలతో నిండిన ఈ మిషన్ సేఫ్ గా ముగియడంతో ఆనందం వెల్లివిరిసింది. 286 రోజుల తర్వాత సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ మరో ఇద్దరు ఆస్ట్రోనాట్లు సురక్షితంగా పుడమిని చేరినట్లు నాసా ప్రకటించింది..**

భారతీయ మూలాలున్న సునితా విలియమ్స్ తన సాహసోపేత అంతరిక్ష ప్రయాణాలతో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందారు. గతంలో రెండు అంతరిక్ష యాత్రలు చేసారు, మహిళల్లో అత్యధిక రోజులు అంతరిక్షంలో గడిపిన వ్యోమగామి సునీత.అలాగే మహిళలలో అత్యధిక స్పేస్వాక్ సమయం కలిగిన వ్యోమగామిగా కూడా సునీతా రికార్డు కూడా సృష్టించారు. తాజాగా మూడవసారి సునీతా వారం రోజుల మిషన్ కోసం వెళ్ళిన సునితా విలియమ్స్ సాంకేతిక వైఫల్యాల వల్ల ఇన్ని నెలలు అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. సునితా విలియమ్స్ ఎట్టకేలకు ఈ మిషన్ లో కూడా పాల్గొని విజయవంతంగా భూమికి చేరుకుంది.నాసా వ్యోమగాములైన సునితా,బుచ్ విల్మోర్ లు నిన్న అంటే మార్చ్ 19 తెల్లవారుజామున 3.28 గంటలకు ఫ్లోరిడా తీరంలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుండి స్పేస్ ఎక్స్ క్రూ డ్రాగన్ వ్యోమనౌక ద్వారా వచ్చారు.

సునీతా పాండ్యా కృష్ణన్ 19 సెప్టెంబర్ 1965 న ఓహియోలోని యూక్లిడ్ పట్టణంలో జన్మించారు. ఆమె తండ్రి దీపక్ పాండ్యా భారతీయ వంశస్థుడు, గుజరాత్ రాష్ట్రానికి చెందినవారు. ఆమె తల్లి బోనీ పాండ్యా స్లోవేనియన్ మూలాలున్న అమెరికన్. సునీతా చిన్నతనం నుండే సైన్స్ పట్ల ఆసక్తి కలిగి ఉండేవారు. సునీతా 1983 లో నీడ్హామ్ హై స్కూల్ నుండి పాసయ్యారు. తరువాత, 1987 లో యునైటెడ్ స్టేట్స్ నావల్ అకాడమీ నుండి ఫిజిక్స్లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీ పొందారు. 1995 లో ఫ్లోరిడా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఇంజనీరింగ్ మేనేజ్మెంట్లో మాస్టర్స్ డిగ్రీ పొందారు. తర్వాత అమెరికన్ నేవీలో చేరారు, పైలట్గా పనిచేశారు. నేవీ విభాగంలో హెలికాప్టర్ పైలట్గా ఉన్నప్పుడు అనేక విమాన ప్రయోగాలు సునీతా నిర్వహించారు. వైమానిక రంగంలో సునీత ప్రతిభను గుర్తించిన నాసా ఆమెను వ్యోమగామిగా ఎంపిక చేసింది. ఆమె 30 రకాల విమానాలను నడిపారు,3,000 గంటలకుపైగా ఫ్లైట్ అవర్స్ను సాధించారు.

సునీతా విలియమ్స్ను నాసా 1998లో వ్యోమగామిగా ఎంపిక చేసింది. ఆమె మొదటిసారిగా 2006 లో అంతరిక్షానికి ప్రయాణం చేసింది. నాసా లో శిక్షణ పొందడం చాలా కఠినమైన పని. వ్యోమగాములు శారీరకంగా మరియు మానసికంగా బలంగా ఉండాలి. అంతరిక్షంలో జీవించడం కోసం ప్రత్యేకమైన శిక్షణ పొందాలి. ఈ శిక్షణలో తేలికగా నిలవడం లేదు, ఎందుకంటే ఇది అనేక సంవత్సరాలు పట్టే ప్రక్రియ. దీనిలో సన్నని ట్యూబ్లలో ప్రయాణించడం, నీటిలో గంటల తరబడి గడపడం వంటి కఠిన పరీక్షలు ఉంటాయి. కాని ఇటువంటి వాటిని సునీతా తన శిక్షణ సమయంలో ఎదుర్కొని, తన పట్టుదలతో వాటిని అధిగమించి, అంతరిక్ష ప్రయాణానికి సిద్ధమయ్యారు. కాని ఆమె అంతరిక్ష ప్రయాణం ఇంతటితో ఆగిపోలేదు, రెండవసారి 2012లో కూడా ఆమె అంతరిక్షంలోకి వెళ్లారు. డిసెంబర్ 9, 2006 న సునీతా విలియమ్స్ తన మొదటి అంతరిక్ష ప్రయాణం ఎస్ టి ఎస్ -116 మిషన్ ద్వారా ప్రారంభించారు. ఈ మిషన్లో, ఆమె అంతర్జాతీయ అంతరిక్ష స్థావరంలో (ఐ ఎస్ ఎస్ ) ఫ్లైట్ ఇంజనీర్గా పనిచేశారు. ఆమె 195 రోజుల పాటు ఐ ఎస్ ఎస్ లో గడిపారు, ఇది మహిళా వ్యోమగాములలో అత్యధిక కాలం పాటు అంతరిక్షంలో గడిపిన రికార్డు. ఈ సమయంలో, ఆమె నాలుగు స్పేస్వాక్లు (ఈ వి ఏ ) నిర్వహించారు, మొత్తం 29 గంటల 17 నిమిషాలు.

జూలై 15, 2012 న సునీతా రెండవసారి అంతరిక్షంలోకి ప్రయాణించారు. ఈసారి, ఆమె సోయుజ్ టి ఎం ఏ -05ఎం ద్వారా ఐఎస్ ఎస్కు చేరుకున్నారు. ఈ మిషన్లో, ఆమె ఐ ఎస్ ఎస్ కమాండర్గా పనిచేశారు. ఈ సమయంలో, ఆమె మూడు స్పేస్వాక్లు నిర్వహించారు, మొత్తం 21 గంటల 23 నిమిషాలు. ఆమె మొత్తం 50 గంటల 40 నిమిషాల ఈ వి ఏ సమయం కలిగి, మహిళా వ్యోమగాములలో అత్యధిక స్పేస్వాక్ సమయం రికార్డు సృష్టించారు. 2007లో షటిల్ అట్లాంటిస్ ఎస్ టి ఎస్ -117 ద్వారా భూమికి చేరుకు న్నారు. 2012లో సోయుజ్ టి ఎం ఏ -05ఎం ద్వారా తిరిగి భూమికి వచ్చారు. భూమికి వచ్చిన తరు వాత శారీరక పునరావాస కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయితే ఈ అంతరిక్ష ప్రయాణాల్లో సునీత ఎన్నో సవాళ్ళు ఎదుర్కొన్నారు.





ఈ అంతరిక్ష ప్రయాణాల్లో సునీతా శారీరక,మానసిక,సాంకేతిక సవాళ్ళ వల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అంతరిక్షంలో శరీరానికి గురుత్వాకర్షణ లేకపోవడం వల్ల ఎముకలు, కండరాలు బలహీనపడతాయి. అంతరిక్ష వ్యాధి (స్పేస్ మోషన్ సిక్ నెస్ ) కార ణంగా మతిమరుపు, తలనొప్పి, వాంతులు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఐ ఎస్ ఎస్ లో ఉండే పరిమిత ఆహార భద్రత, తినే ఆహారం ఎంపిక విషయంలో ఉండే పరిమితుల వల్ల కూడా సమస్యలు తలెత్తుతాయి.

నెలల పాటు కేవలం కొంతమంది వ్యోమగాములతో ఉండటం వల్ల ఒంటరితనం, భూమి నుండి కుటుంబ సభ్యులను కలవలేకపో వడం, చిన్న చిన్న అవాంఛిత పొరపాట్లు కూడా అనేక సమస్యలను తెచ్చిపెట్టడం కూడా ఈ అంతరిక్ష ప్రయాణాల్లో తలెత్తే ప్రమాదాలు. ఇకపోతే సాంకేతిక వైఫల్యాల వల్ల కూడా సునీత ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సునీతా స్పేస్వాక్ సమయంలో సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి.

2012 మిషన్లో గాలిలో కార్బన్ డయాక్సైడ్ ఎక్కువ గా పేరుకుపోవడం,ఐ ఎస్ ఎస్ లోని కొన్ని యంత్రాలలో లోపాలు రావడంబీ ఇలాంటి అనేక అవరోధలాను సునీతా విలియమ్స్ అధిగమించి మహిళా వ్యోమగామిగా రికార్డులు సృష్టించారు.

సునీతా విలియమ్స్ పేరు వినగానే, మనకు ధైర్యం, పట్టుదల, మరియు కష్టపడి పని చేసే మనస్తత్వం గుర్తుకు వస్తాయి. ఆమె జీవిత ప్రయాణం కేవలం ఒక వ్యోమగామిగా మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళలకు, శాస్త్రవేత్తలకు, మరియు భవిష్యత్తు వ్యోమగాములకు ప్రేరణగా మారింది. ఆమె ముందు, అంతరిక్ష పరిశోధనలో పురుషుల ఆధిపత్యం ఎక్కువగా ఉండేది. అయితే, సునీతా లాంటి మహిళలు రాకతో, ఈ రంగంలో మహి ళలకు అవకాశాలు పెరిగాయి. ఐ ఎస్ ఎస్ కమాండర్గా పనిచేయడం ద్వారా, సునీతా మహిళలు కూడా అధికారి స్థాయిలో బాధ్యతలు నిర్వహించగలరని నిరూపించారు.

సునీతా విలియమ్స్ జీవిత ప్రయాణం ఒక అద్భుతమైన కథ. వ్యోమగామిగా మారాలనే కల కలిగిన ప్రతి యువతికి, ఆమె ఒక ఆదర్శం. ఇది కేవలం అంతరిక్ష ప్రయాణం గూర్చిన కథ కాదు.,మహిళా శక్తిని, పట్టుదలని, మరియు విజయం సాధించే మార్గాన్ని చూపే గాథ.సునీతా విలియమ్స్ లాంటి వారు భవిష్యత్ తరాలకు ఎప్పటికి మార్గదర్శకంగా నిలుస్తారు.

**తేజస్వి, హైదరాబాద్**

## వెల్కమ్ బ్యాక్ సునీత : మోడీ



భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ సురక్షితంగా పుడమికి చేరుకోవడంపై ప్రధాని మోదీ స్పందించారు. వెల్కమ్ బ్యాక్ సునీత అంటూ పోస్టు పెట్టారు. "మీ అపరిమిత ధైర్యం, స్ఫూర్తికి ఇన్నాళ్లూ పరీక్ష ఎదురైంది. అయినా మీ పట్టుదల ఏంటో అందరికీ చూపించారు. క్లిష్టమైన, అనిశ్చిత పరిస్థితుల్లో అచంచలమైన సంకల్పంతో ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు" అని కొనియాడారు. 'అంతరిక్ష అన్వేషణ అంటే మానవ శక్తి పరిమితులను దాటి ముందుకెళ్లడం, కలలు కనే ధైర్యం కలిగి ఉండటం. ఈ విషయంలో సునీత తన కెరీర్ అంతటా గొప్ప స్ఫూర్తిని ప్రదర్శించారు. ఆమె ఓ ఐకాన్.. మార్గదర్శకురాలు. సునీతతో పాటు మిగిలిన వ్యోమగాములను సురక్షితంగా భూమిపైకి తీసుకువచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేసిన వారిపట్ల గర్వపడుతున్నాం. అభిరుచి, సాంకేతికత కలగలిస్తే ఎలాంటి అద్భుతాలు జరుగుతాయో వారు చూపించారు" అని మోదీ అని ప్రశంసించారు. ఈ సందర్భంగా గతంలో ప్రధాని మోదీ యూఎస్ పర్యటనకు వెళ్లినప్పుడు సునీత కుటుంబంతో ముచ్చటించిన ఫొటోను పంచుకున్నారు.

## త్వరలో భారత్ కు సునీతా విలియమ్స్



భారత సంతతి నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ త్వరలో భారత్లో పర్యటిస్తారని ఆమె కుటుంబసభ్యులు జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. పర్యటన తేదీలు ఇంకా ఖరారు ఈఏడాదిలోనే ఆమె భారత్లో పర్యటిస్తారని తెలిపారు.అమెరికా పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ కూడా సునీతను భారత్ పర్యటనకు ఆహ్వానిస్తూ లేఖ రాశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సునీత భారత్కు వచ్చేందుకు తాను ఎంతో ఉత్సుకతతో ఉన్నట్టు చెప్పుకొచ్చారు. డొనాల్డ్ ట్రంప్తో సమావేశమైన సందర్భంగా ప్రధాని మోదీ ఆయనను సునీత ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేశారు. సునీతా విలియమ్స్ ఒహాయో రాష్ట్రంలో పుట్టిన పెరిగిన సంగతి తెలిసిందే. ఆమె తండ్రి దీపక్ పాండ్యా గుజరాత్కు చెందిన వారు. వారి స్వస్థలం మెహసానా జిల్లా.

## మార్చి 27న 'L2E: ఎంపురాన్'



మలయాళ సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమార్ దర్శకత్వంలో లూసిఫర్‌కు సీక్వెల్‌గా 'L2E: ఎంపురాన్'ను రూపొందించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని మార్చి 27న రిలీజ్ చేయబోతోన్నారు. మురళి గోపి అందించిన ఈ కథను లైకా ప్రొడక్షన్స్, ఆశీర్వాద్ సినిమాస్, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్లపై సుబాస్కరన్, ఆంటోనీ పెరుంబవూర్, గోకులం గోపాలన్ నిర్మించారు. మలయాళం, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో ఈ చిత్రాన్ని మార్చి 27న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. ఈ మూవీ అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్లేలా, ఆడియెన్స్‌కు ఓ సరికొత్త సినిమాటిక్ లార్జర్ దేన్ లైఫ్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించేలా ఈ చిత్రాన్ని IMAX® లో విడుదల చేస్తుండటం విశేషం. ఈ సందర్భంగా మోహన్‌లాల్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ L2E: ఎంపురాన్' చిత్రాన్ని ఐమ్యాక్స్‌లో విడుదల చేస్తుండటం చాలా సంతోషంగా ఉంది. అంతే కాకుండా మలయాళ సినీ ఇండస్ట్రీలో ఐమ్యాక్స్‌లో విడుదలవుతున్న తొలి సినిమా ఇదే కానుండటం ఇదే గర్వకారణం. ఇక్కడి నుంచి మలయాళ చిత్ర పరిశ్రమకు ఐమ్యాక్స్‌తో ఓ మంచి, సుధీర్ఘమైన అనుబంధానికి ఇది నాంది పలుకుతుంది. మార్చి 27న ఐమ్యాక్స్ స్క్రీన్స్‌పై మా సినిమాను వీక్షించండి" అన్నారు.

## యష్ లేటెస్ట్ యాక్షన్ మూవీ 'టాక్సిక్'

రాకింగ్ స్టార్ యష్.. లేటెస్ట్ సెన్సేషనల్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' గురించి అమెరికన్ నటుడు కైల్ పాల్ తన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. ఇందులో ఆయన ఓ కీలక పాత్రలో నటించారు. దీని గురించి కైల్ పాల్ స్పందిస్తూ "నేను ఇప్పటి వరకు చేసిన సినిమాల్లో 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' సెట్స్‌లో నాకు కలిగిన ఎక్స్‌పీరియెన్స్ బెస్ట్ అని చెబుతాను" అన్నారు భాష పరంగా తనకు తెలియకపోయినప్పటికీ సినిమా సెట్స్‌లోకి అడుగు పెట్టిన వివరాలను ఆయన వివరించారు. 'తెలియని భాషలో భావోద్వేగ సన్నివేశాల్లో నటించటం అనేది ఎంతో సవాలుతో కూడుకున్నది. కానీ ఆ వర్కింగ్ ఎక్స్‌పీరియెన్స్‌ను మరచిపోలేను' అని పాల్ వెల్లడించారు. "నేను ఇండియాలో టాక్సిక్ సినిమా షూటింగ్ సమయంలో ఓ గొప్ప అనుభవాన్ని పొందాను. ఆరోజు ఉదయం మూడు గంటలకు షూటింగ్ చేస్తున్నాం. అదొక భావోద్వేగ సన్నివేశం. అలాంటి సన్నివేశంలో నేను కన్నడలో మాట్లాడాలి. ఆ పదాలను తార్కికంగా ఆలోచిస్తూ భావోద్వేగంలో ఉండాలి.



కానీ నేను తార్కికంగా ఆలోచించలేకపోయాను. కాబట్టి భావోద్వేగాన్ని గొప్పగా సన్నివేశంలో పలికించలేకపోయాను" అని తెలిపారు పాల్. అయితే నటుడిగా పాల్‌కు ఆ క్షణం ఎంతగానో గుర్తుండిపోయింది. అందుకు కారణం డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ నుంచి ఆయనకు లభించిన మద్దతు. 'డైరెక్టర్ గీతు అద్భుతమైన వ్యక్తి.

## ప్రేక్షకులని నవ్వించడానికి చేసిన 'పెళ్లి కాని ప్రసాద్'



సప్తగిరి హోల్సమ్ ఎంటర్ టైనర్ 'పెళ్లి కాని ప్రసాద్'. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం హ్యూమర్, సోషల్ కామెంటరీ బ్లెండ్ తో పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్‌గా ఉండబోతోంది. థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్‌గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్‌రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ సినిమా మార్చి 21న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో సప్తగిరి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచు కున్నారు.

**పెళ్ళికాని ప్రసాద్ జర్నీ ఎలా స్టార్ట్ అయింది?**

సప్తగిరి ఎక్స్ ప్రెస్, సప్తగిరి ఎల్.ఎల్.బి, వజ్ర మకుట దర గోవిందా.. ఈ మూడు సినిమాలు కమర్షియల్ జోనర్ లో మెప్పించే చిత్రాలు చేశాను. ప్రజలు 100% ఆదరించారు. ఫన్ జోనర్‌లో కామెడీకి మంచి స్కోప్ ఉండే ఒక క్యారెక్టర్ చేయాలనుకున్నాను. అలాంటి సమ యంలో పెళ్లి కాని ప్రసాద్ కథ వచ్చింది. స్క్రిప్ట్ విన్నాను చాలా నచ్చింది. డైరెక్టర్ అభిలాష్ ఈ కథ చెప్పినప్పుడు చాలా నవ్వించాడు. అప్పుడే సినిమా డెఫినెట్‌గా వర్కౌట్ అవుతుందని నమ్మకం వచ్చింది. చిన్న చిన్న డౌట్స్ ఉంటే మారుతి వద్దకి తీసుకువెళ్లి వినిపించాము. ఆయన విని చాలా బాగుందని చెప్పి ఫస్ట్ కాపీతో రమ్మని చెప్పారు. ఫస్ట్ కాపీ తీసుకెళ్లి మారుతి ఇంట్లోనే హోమ్ థియేటర్ లో చూశాం. ఆయన సినిమా చూసి చాలా అప్రిషియేట్ చేశారు. సరైన దారిలో సినిమాని తీసుకెళ్లారని అభినం దించారు. అలా మీ ముందుకు వస్తున్నాం.

**టైటిల్ సెలక్షన్ ఎవరిది?**

డైరెక్టర్ ది. వెంకటేష్ కెరీర్ లో ఐకానిక్ క్యారెక్టర్ పెళ్లి కాని ప్రసాదు. ఈ కథకి ఈ టైటిల్ పర్ఫెక్ట్. ఆ టైటిల్ వెయిట్ ని కాపాడేలా ఉంటుంది సినిమా. ఎంటర్‌టైన్మెంట్ చాలా అద్భుతంగా వర్కౌట్ అయింది.

**ఎస్వీసీ రిలీజ్ గురించి ?**

అనిల్ అన్నకి థాంక్స్ చెప్తున్నాను. శిరీష్ .సి ఈ సినిమా చూసి మమ్మల్ని అభినందించారు. ఈ సినిమాని ఎస్విసిలో రిలీజ్ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నాం. నా కెరియర్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా యాక్టర్‌గా దిల్ రాజు బ్యానర్ లోనే మొదలైంది. వాళ్ళు కంటెంట్ నచ్చితేనే సినిమాని రిలీజ్ చేస్తారు. మా సినిమా రిలీజ్ చేయడం చాలా సంతోషంగా ఉంది. ప్రభాస్, వెంకటేష్, దిల్ రాజు, శిరీష్, మారుతి అన్న, అనిల్ రావిపూడి అన్న అందరూ చాలా హెల్ప్ చేశారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

**డైరెక్టర్ అభిలాష్ గురించి?**

అభిలాష్ చాలా క్లారిటీ వున్న డైరెక్టర్. తను స్క్రిప్ట్ చెప్పినప్పుడే 70% డైలాగ్ వెర్షన్‌తో చెప్పాడు. ఒక కమెడియన్‌ని నవ్వించడం అంత ఈజీ కాదు. కానీ అభిలాష్ ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. ఆ హ్యూమర్ స్క్రీన్ పైకి వచ్చింది ఖచ్చితంగా ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

**ట్రైలర్ చూపించిన శాసనాల గ్రంథం గురించి చెప్పండి?**

ఇది చాలా ఫన్ ఓరియెంటెడ్ కాన్సెప్ట్. శాసనాల గ్రంథంలో కట్నాల గురించి తాత ముత్తాతల నుంచి ఆ గ్రంథంలో పొందుపరిచి ఉంటారు. కట్నం తీసుకోవడంలోని రూల్స్ రెగ్యులేషన్స్ ఆ గ్రంథంలో ఉంటాయి.



"కాలమేగా కరిగింది" కి దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ ప్రశంసలు

## 'ఎవడే సుబ్రహ్మణ్యం' ఇప్పటికీ రెలెవెంట్ మూవీ

'ఎవడే సుబ్రహ్మణ్యం' ఒక లవ్ ఎటాచ్మెంట్ వున్న అరుదైన సినిమా. పదేళ్లకు ముందు ఎంత రెలెవెంట్ గా ఉండేదో ఇప్పటికీ సినిమా అంతే రెలవెంట్ గా ఉంటుందని భావిస్తున్నాను. సినిమాకి ఇప్పుడు ఇంకా ఇంపార్టెన్స్ పెరిగింది. రీరిలీజ్‌లో సినిమాని ఎంతమంది చూస్తారో అందులో టెన్ పెర్సెంట్ ఆడియన్స్ బెటర్‌గా ఫీల్ అయితే, ఒక చిన్న పాజిటివిటీ సినిమా వాళ్లకి ఇస్తే థట్స్ గ్రేట్'అన్నారు విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్. నేచురల్ స్టార్ నాని హీరోగా, విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ మూవీ 'ఎవడే సుబ్రహ్మణ్యం'. విజయ్ దేవరకొండ, మాళవిక నాయర్, రీతు వర్మ కీలక పాత్రల పోషించారు. స్వప్న సినిమా బ్యానర్ పై స్వప్న దత్, ప్రియాంక దత్ నిర్మించిన ఈ సినిమా పదేళ్ళు పూర్తి చేసుకుంది. ఎవడే సుబ్రహ్మణ్యం 10 ఇయర్స్ సెలబ్రేషన్స్‌లో భాగంగా మార్చి 21న సినిమాని గ్రాండ్‌గా రీరిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ సినిమా విశేషాల్ని పంచుకున్నారు. విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. చాలా పెద్ద సినిమాలు, బ్లాక్ బస్టర్లు రావచ్చు. కానీ కొన్ని సినిమాలు తోనే ఒక లవ్, అటాచ్మెంట్ ఉంటుంది. తెలుగు ఫిలిం హిస్టరీలో నాకు ఒక మూడు, నాలుగు సినిమాలు అలా ఉంటాయి. ఎవరైనా ఫ్యాన్స్ కనిపించినప్పుడు, సినిమా గురించి మాట్లాడినప్పుడు అలాంటి లవ్ అటాచ్మెంట్ ఉన్న సినిమా 'ఎవడే సుబ్రహ్మణ్యం' అనిపిస్తుంది. పదేళ్ల క్రితం ఈ సినిమా రిలీజ్ అయినప్పుడు అదొక చిన్న రిలీజ్ అనే చెప్పాలి. అందరం కొత్త వాళ్ళం. నా ఫస్ట్ ఫిల్మ్. స్వప్న, ప్రియాంక కూడా అప్పుడప్పుడే వచ్చారు. నాని ఇంత మ్యాసివ్ అవ్వలేదు. విజయ్ దేవరకొండ డెబ్యు. ఆ సమ్మర్ మంత్‌లో బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్స్ ఉన్నాయి. ఈ సినిమా హిట్ అయింది. బాగా ఆడింది. వర్డ్ ఆఫ్ మౌత్ బాగుంది కానీ ఇప్పుడు రిలీజ్ అయితే వచ్చినంత రీచ్ అప్పుడు వచ్చిందని అనుకోవడం లేదు. ఒక పదేళ్ళ తర్వాత ఈ జనరేషన్ వాళ్లు కూడా ఈ సినిమాను చూసి ఎంతో కొంత బెనిఫిట్ పొందుతారనే ఆలోచన ఎప్పటినుంచో ఉండేది. ఎందుకంటే అప్పటికి ఇప్పటికీ ప్రపంచమే మారలేదు. సుబ్బు ఇంకా పవర్ఫుల్ అయ్యాడనిపిస్తుంది. మనం ఇంకా అదే టార్గెట్స్ వైపు పరిగెడుతున్నాం. అవే గోల్స్ వెనుక పరిగెడుతున్నాం. పదేళ్లకు ముందు ఎంత రెలెవెంట్‌గా ఉండేదో ఇప్పటికీ సినిమా అంతే రెలవెంట్‌గా ఉంటుందని భావిస్తున్నాను. సినిమాని ఇప్పుడు మరింతమంది ఎక్స్పీరియన్స్ చేస్తారని భావిస్తున్నాను. ఇంద్ర రీరిలీజ్‌కి ఎంత సపోర్ట్ చేశారో ఈ సినిమాకి కూడా అలాంటి సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను. థాంక్యూ' అన్నారు.

## —మరో బిగ్ ఆఫర్‌తో కయాదు—



కోలీవుడ్ స్టార్ శింబు సోలోగా సినిమాలు చేస్తూనే స్టార్ హీరోల చిత్రాల్లోనూ కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. అయితే గత ఏడాది మాత్రం ఒక్క సినిమా కూడా రిలీజ్ చేయలేదు. ప్రస్తుతం కమల్ హాసన్ తో కలిసి థగ్ లైఫ్‌లో నటిస్తున్నాడు. అధికారికంగా చేతిలో ఉంది ఈ సినిమా ఒక్కటే. ఈనేపథ్యంలో తాజాగా శింబు 49వ చిత్రం ఖరారైంది. పార్కింగ్ ఫేం రామ్ కుమార్ బాలకృష్ణన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దావన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. ఇది ఒక డిఫరెంట్ స్టోరీతో తెరకెక్కుతోందని చిత్ర వర్గాలు అంటున్నాయి. ఇందులో హీరోయిన్‌గా డ్రాగన్ బ్యూటీ కయాదు లోహర్‌ని ఎంపిక చేసారు. దీంతో అమ్మడికిది బిగ్ ఛాన్స్‌గా మారింది. డ్రాగన్ విజయంతో కోలీవుడ్ సహా టాలీవుడ్ లో సంచలనమైన సంగతి తెలిసిందే. అందం.. అభినయం బోల్డ్ అప్పిరియన్స్ తో ఇప్పటికే యువత అటెన్సన్ డ్రా చేసింది. ఇంటర్నెట్ సంచలనంగా మారింది. సోషల్ మీడియాలో హాట్ ఫోటోలతో హీటెక్కిస్తుంది. దీంతో ఇప్పటికే రెండు తెలుగు సినిమాలకు కూడా సైన్ చేసినట్లు వార్తలొస్తున్నాయి. ఆ రెండు డ్రాగన్ తర్వాత వచ్చిన అవకాశాలే. తాజాగా శింబు సినిమాలో ఛాన్స్ రావడంతో? కయాదు కెరీర్ టర్నింగ్ ఛాన్స్ గా మారే అవకాశం లేకపోలేదు. శింబుతో హీరోయిన్‌గా చేసిన భామలు కాలక్రమంలో అగ్ర హీరోయిన్లుగా ఎదిగారు. ఈ నేపథ్యంలో కయాదు కూడా ఆ రేంజ్‌కి చేరుకో వాలని నెటి జనులు కోరుకుంటున్నారు. కయాదు లోహర్ తెలుగులో మూడు ఏళ్ల క్రితమే శ్రీవిష్ణు హీరోగా తెరకెక్కిన అల్లూరిలో నటించింది.

## "కాలమేగా కరిగింది" కి దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ ప్రశంసలు

వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "కాలమేగా కరిగింది". ఈ సినిమాను శింగర క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. శింగర మోహన్ దర్శకత్వం



వహిస్తున్నారు. పొయెటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన "కాలమేగా కరిగింది" సినిమా ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ మరే శివశంకర్ మాట్లాడుతూ - "కాలమేగా కరిగింది" సినిమాకు సపోర్ట్ చేసిన డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ కి, ఆనంద్ దేవరకొండ అన్నకు థ్యాంక్స్. ఆదిత్య మ్యూజిక్ మా పాటలు బాగా రీచ్ అయ్యేలా సపోర్ట్ చేసింది. అచ్చ తెలుగులో చేసిన స్వచ్ఛమైన ప్రేమ కథ ఇది. మీరంతా మా మూవీని ఈ నెల 21న థియేటర్స్ లో చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాం అన్నారు.

## మార్చ్ 21న 'ఓ అందాల రాక్షసి' పెద్ద విజయాన్ని సాధించాలి



దర్శకుడిగా, హీరోగా, సంగీత దర్శకుడిగా, కథకుడిగా షెరాజ్ మెహదీ ఇటు తెలుగు, అటు తమిళ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటూ వస్తున్నారు. షెరాజ్ మెహదీ ప్రస్తుతం తెలుగు ఆడియెన్స్ ముందుకు 'ఓ అందాల రాక్షసి' అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా మరోసారి రాబోతున్నారు. ఈ చిత్రంలో షెరాజ్ మెహదీ హీరోగా.. విహాన్షి హెగ్డే, కృతి వర్మలు హీరోయిన్లుగా నటించారు. స్కై ఈజ్ ది లిమిట్ బ్యానర్ మీద సురీందర్ కౌర్ నిర్మాతగా.. తేజిందర్ కౌర్ సహ నిర్మాతగా షేర్ సమర్పణలో 'ఓ అందాల రాక్షసి' చిత్రం రాబోతోంది. మార్చ్ 21న ఈ చిత్రం రిలీజ్ అవుతుంది. ఈ క్రమంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షెరాజ్ మెహదీ మాట్లాడుతూ .. 'చిన్న చిత్రాల్లో నటించి మాలాంటి వాళ్లకు సపోర్ట్ ఇచ్చిన తమ్మారెడ్డికి థాంక్స్. సినిమా ఇండస్ట్రీలో క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యం. నేను ఇప్పటివరకు ఆ క్రమశిక్షణతోనే సినిమాలు చేస్తూ వచ్చాను. ఇకపై కూడా అలానే చేస్తూ ఉంటాను. ఓ అందాల రాక్షసి సినిమా థియేటర్లోకి రానంతవరకే చిన్న సినిమా. ఒకసారి మా సినిమా థియేటర్ లోకి వచ్చాక దాని రేంజ్ ఏంటో ఆడియన్స్ కి తెలుస్తుంది. టీమ్ అంతా కలిసి ఒక ఫ్యామిలీలా ఈ సినిమాను పూర్తి చేశాం. ఈ ప్రయాణంలో నాకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి థాంక్స్. మా చిత్రం మార్చి 21న రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు.

## పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో "దీక్ష"

ఆంకె ఫిలిమ్స్ , సిగ్ధ క్రియేషన్స్ బ్యానర్‌లో డా. ప్రతాని రామకృష్ణ గౌడ్, స్వీయ దర్శకత్వంలో కిరణ్, ఆలేఖ్యరెడ్డి హీరో హీరోయిన్స్‌గా ఆక్స ఖాన్, తులసి, అనూష,ప్రధాన పాత్రలలో నటించిన చిత్రం"దీక్ష". లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. ఈ సందర్భంగా దర్శక నిర్మాత డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఒక వ్యక్తి దీక్ష, పట్టుదలతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అనే పాయింట్‌ను ఇతివృత్తంగా తీసుకుని లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాము. చాలా అందమైన లొకేషన్స్‌లో,



చిత్రీకరణ పూర్తి చేసుకుంది. పాటలు అద్భుతంగా వచ్చాయి. మా బ్యానర్‌కు మంచి పేరు తెచ్చే చిత్రం అవుతుంది. లవ్ యాక్షన్‌తో పాటు మైథలాజికల్ ను జోడించి నిర్మిస్తున్న ఈ చిత్రంలో హీరో కిరణ్ భీముడు పాత్రలో అద్భుతమైన నటన కనపరచాడు. మా చిత్రం ద్వారా హీరో కిరణ్‌కి మంచి పేరు, గుర్తింపు వస్తాయి. ఆక్స ఖాన్ స్పెషల్ సాంగ్‌లో, తనదైన శైలిలో డాన్స్ ఆదరగొట్టింది. మా చిత్రానికి పనిచేసిన సాంకేతిక నిపుణులు అందరూ ఎంతో దీక్షతో పని చేసారు.

## 'చౌర్య పాఠం' నుంచి టెర్రిఫయింగ్ వైబ్ సాంగ్

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్-కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'తో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ -2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా




పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి విచూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్‌తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. నాగ చైతన్య లాంచ్ చేసిన ప్రమోషనల్ సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ టెర్రిఫయింగ్ నెంబర్ ఆడ పిశాచం సాంగ్ ని రిలీజ్ చేశారు. దావ్‌జాండ్ ఈ సాంగ్ ఎనర్జిటిక్ వైబ్ అండ్ బీట్స్ తో క్యాచిగా కంపోజ్ చేశారు. ఆంథోనీ దాసన్ సాంగ్ ని పాడిన విధానం మరింత ఆకట్టుకుంది. భాస్కరభట్ల రవికుమార్ రాసిన లిరిక్స్ ఫన్ ఫుల్‌గా వున్నాయి. ఈ సాంగ్‌లో లీడ్ కాస్ట్ ప్రజెన్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్‌గా నిలిచింది.

## ఆర్ట్ డైరెక్టర్స్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్స్ అండ్ అసిస్టెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం కొలువుదీరింది. హైదరాబాద్ ఫిలిం ఛాంబర్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్స్ అండ్ అసిస్టెంట్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా రమణ వంక, ప్రధాన కార్యదర్శిగా కెఎం రాజీవ్ నాయర్, కోశాధికారిగా ఎం తిరుపతి, ఇతర పాలక సభ్యులు ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్మాత, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ.. "తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ట్ డైరెక్టర్స్ నిర్మాతల బాధ్యతల గురించి ఆలోచించాలని, కలిసి కట్టుగా ముందుకు వెళదాం" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైవీఎస్ చౌదరి, హరీష్‌శంకర్, మారుతి, రమణవంక తదితరులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044